APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక




కగార్ మిగిల్చుతున్న దుఃఖం..

2 లో..

**రిపోర్టర్లు కావలెను**

తెలంగాణ, ఏపీ వ్యాప్తంగా 'నీలగిరి వార్త' దినపత్రి కలో పనిచేయడానికి రిపోర్టర్లు కావలెను. వివరాలకు 96765 49223 నంబర్‌లో సంప్రదించగలరు.

-ఎడిటర్

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | శుక్రవారం | 19- 09- 2025 | సంపుటి : 16 | సంచిక : 24 | పేజీలు : 13 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి

### డబ్బులివ్వలేదని ఎల్అండ్‌టీని

# వెళ్లగొడుతున్న సీఎం రేవంత్ రెడ్డి



- ఆర్ఆర్ఆర్‌లో 2500 ఎకరాల స్కాం!
- కేటీఆర్ సంచలన ఆరోపణలు
- పార్టీ మారిన వారితో రాజీనామా చేయించి ఎన్నికలకెళ్లాలని సవాల్!
- బీసీ బిల్లుతో కాంగ్రెస్ బీసీలను మోసం చేస్తోంది
- సృజన్ రెడ్డికి 300 కోట్ల టెండర్లు, గుత్తా అమిత్ రెడ్డికి కాంట్రాక్టులు!
- సీఎం బంధువుల భూముల రేట్లు పెంచేందుకే! అలైన్ మెంట్ మార్చారు
- చిట్‌చాట్‌లో ముఖ్యమంత్రిపై తీవ్ర ఆరోపణలు చేసిన కేటీఆర్

(ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త)

సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌ఫైర్ అయ్యారు. చిట్‌చాట్‌లో ముఖ్యమంత్రిపై ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. సీఎం రేవంత్ నియంతలా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. సుందరయ్య విజ్ఞాన వేదికలో విద్యార్థులు రౌండ్‌టేబుల్ సమావేశం పెట్టుకోనివ్వలేదని ధ్వజమెత్తారు. రేవంత్ సర్కార్ నడపడం లేదు సర్కస్ నడుపు తున్నారని విమర్శించారు. మంత్రులది ఒక మాట, సీఎంది మరొకమాట అని మండిపడ్డారు.

**సృజన్ రెడ్డికి 300 కోట్ల టెండర్లు గుత్తా అమిత్ రెడ్డికి కాంట్రాక్టులు!**

సృజన్ రెడ్డికి సింగరేణిలో 300 కోట్ల టెండర్లు ఇచ్చారు, గుత్తా అమిత్ రెడ్డికి కాంట్రాక్ట్ లు ఇచ్చారని ఆరోపించారు. ఫీజురీయింబర్స్ మెంట్, ఆరోగ్యశ్రీకి డబ్బులు ఉండవన్నారు. ప్రజాస్వామ్యంలో ఎవరైనా కొత్త పార్టీ పెట్టుకోవచ్చని అన్నారు కేటీఆర్. కేసీఆర్ చేసిన పనిని చెప్పలేకపోయాం కాబట్టే ఓడిపోయామన్నారు. రేషన్ కార్డ్ ఉన్న ప్రతి ఒక్కరికి బతుకమ్మ చీరలు ఇచ్చామని గుర్తు చేశారు. కేటీఆర్ పైన కోపం సిరిసిల్లపైన చూపిస్తున్నారని మండిపడ్డారు. చేనేత పై జీ ఎస్ టీ వేసిన ఘనత మీదే అని ధ్వజమెత్తారు. ముంబై పోలీసులు వచ్చి డ్రగ్స్ పట్టుకునే వరకు తెలంగాణ

మిగతా 2వ పేజీలో..



### తెలంగాణ సంస్కృతికి

# ప్రతీక బతుకమ్మ

- 21న వేయి స్తంభాల గుడిలో తొలి బతుకమ్మ
- గిన్నిస్ బుక్‌లో చోటు దక్కేలా సంబరాలు
- మంత్రి జూపల్లి కృష్ణారావు వెల్లడి

హైదరాబాద్- నీలగిరివార్త :

బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి అని, ప్రకృతిని గౌరవించడం, ప్రకృతిని కాపాడటం మనందరి బాధ్యత అని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బతుకమ్మ పండుగలో పెద్ద ఎత్తున పాల్గొని ప్రపంచానికి చాటి చెప్పాలని తెలిపారు. ఈ నెల 21వ తేదీ

మిగతా 2వ పేజీలో..



## హైదరాబాద్ బ్రాండ్‌ను కాపాడుకోవాలి

- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్- నీలగిరివార్త :

నగరంలో నిధుల కొరత ఉన్నప్పటికీ.. లభ్యమవుతున్న నిధులను సమర్థవంతంగా వినియోగించి అబివృద్ధి చేయాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సూచించారు. జీహెచ్ఎంసీ పరిధిలో అమలవుతున్న కేంద్ర ప్రభుత్వ, కేంద్ర సహాయ పథకాలు, ప్రాజెక్టుల అమలు స్థితిపై గురువారం సమీక్షించారు. హైదరాబాద్ అంటే జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, హైటెక్‌సిటీ మాత్రమే కాదన్నారు.

### హైదరాబాద్‌లో

# కుంభవృష్టి

## రోడ్లు ట్రాఫిక్ జామ్‌తో స్తంభించిన నగరం

- గురువారం కురిసిన భారీ వర్షంతో రహదార్లు నదుల్లా మారిన దుస్థితి?
- ఆఫీసు టైంలో వర్షంకురవడంతో ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు?
- ఎక్కడ చూసినా వాహనాలు నీటిలో ఇరుక్కుపోయిన దృశ్యాలే!
- ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద వాహనాలు ఆగటంతో రోడ్లన్నీ హారన్ లహోరు!
- అధికారులు సత్వరం స్పందించి రాలేదన్న నగరవాసుల విమర్శలు?



చెన్నూరి అన్వేషి
(ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త)

భాగ్యనగరంలో కురిసిన భారీ వర్షం నగరాన్ని అతలాకుతలం చేసింది. గురువారం సాయంత్రం కురిసిన వర్షంతో రహదారులు నదుల్లా మారిపోయాయి. పలు కాలనీలు జలమయమయ్యాయి. వర్షపు ఉధృతికి ట్రాఫిక్ పూర్తిగా అస్తవ్యస్తమైంది. ప్రధానంగా ఆఫీసు టైంలో వర్షంకురవడంతో ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పలు ప్రాంతాల్లో వాహనదారులు గంటల తరబడి ట్రాఫిక్‌లో నిలిచి పోయారు. వర్షం మొదలవగానే రోడ్లు క్షణాల్లోనే నీటమునిగాయి. ఎక్కడ చూసినా వాహనాలు నీటిలో ఇరుక్కుపోయిన దృశ్యాలే! నగరంలోని రహదారులు చెరువుల్ని తలపిస్తున్నాయి. లోతట్టు ప్రాంతాల తో పాటు ప్రధాన రహదారులు కూడా వరదనీటితో నిండిపోయాయి. ఒక గంట లేదా రెండు గంటలు ఆగకుండా వర్షం పడిందంటే అది నగరవాసులకు

మిగతా 2వ పేజీలో..

### అనూహ్య మలుపు తిరిగిన

# ఏపీ లిక్కర్ స్కాం!



- ఆంధ్రప్రదేశ్ లో రూ.3,500 కోట్ల స్కాం డొంక కదిలే ఛాన్స్!
- దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో ఏకకాలంలో సోదాల నిర్వహణ?

(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)

ఏపీ మద్యం కుంభకోణం కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో ఆరోపణలు, విచారణను ఎదుర్కొంటోన్న నిందితులు ప్రస్తుతం రిమాండ్ లో ఉన్నారు. నేటితో వారి రిమాండ్ ముగియనుంది. ఈ పరిస్థితుల మధ్య ఈ లిక్కర్ స్కాంలో ఈడీ ఎంటర్ కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో ఏకకాలంలో సోదాలను నిర్వహిస్తోంది. ఏపీ, తెలంగాణ సహా వివిధ రాష్ట్రాల్లో 20 ప్రాంతాల్లో ఈ తనిఖీలు చోటు చేసుకున్నాయి. మొత్తం 3,500 కోట్ల రూపాయలకు సంబంధించిన లీడ్ దొరికిందని, అందువల్లే ఏకంగా ఈడీ రంగంలోకి దిగిందనే అభిప్రాయాలు వ్యక్తమౌతోన్నాయి.

### హైదరాబాద్‌ను హాలీవుడ్ స్థాయికి

# తీసుకెళ్తాం! సీఎం రేవంత్ రెడ్డి

- స్కిల్ యూనివర్సిటీలో సినిమా కార్మికులకు శిక్షణ ఇస్తాం!
- పరిశ్రమలో పని వాతావరణాన్ని చెడగొట్టుకోవొద్దు.
- సమ్మెలకు పోతే రెండు వైపులా నష్టం జరుగుతుంది
- సమస్యను సమస్యగానే చూస్తా,! వ్యక్తిగత పరిచయాలను చూసుకోను



(ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త)

సినిమా కార్మికులను విస్మరించొద్దని నిర్మాతలకు చెప్పానన్నారు. సినిమా కార్మికుల్లో నైపుణ్యాల పెంపునకు సహకరించాల్సిందిగా నిర్మాతలను కోరానన్నారు. స్కిల్ యూనివర్సిటీలో సినిమా కార్మికులకు శిక్షణ ఇస్తామన్నారు. సినిమా కార్మికులు తమ నైపుణ్యాలను పెంచుకోవాలని సీఎం రేవంత్ సూచించారు. అన్ని భాషల సినిమాల షూటింగ్ లు తెలంగాణలో జరిగేలా సహకరించాలని సీఎం రేవంత్ అన్నారు. చిన్న సినిమా నిర్మాతలకు

మిగతా 2వ పేజీలో..




## ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌తో ఓట్ల తొలగింపు

- ఇతర రాష్ట్రాల ఫోన్లు ఉపయోగింపు
- ఒక రాష్ట్రం తరవాత మరో రాష్ట్రం
- కాంగ్రెస్‌కు పడే ఓట్ల జాబితా గుర్తించి చర్య
- పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రాహుల్ వివరణ

న్యూఢిల్లీ- నీలగిరివార్త :

కేంద్ర ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మరోసారి తీవ్ర ఆరోపణలు చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీకి పట్టున్న ప్రాంతాల నుంచి ఓట్లను తొలగించారని విమర్శించారు. రాష్ట్రం వెలుపలి నుంచి నకిలీ లాగిన్లు, ఫోన్ నంబర్లను ఉపయోగించి ఓటర్ ఐడీలను తొలగించినట్లు వ్యాఖ్యానించారు. సాఫ్ట్‌వేర్‌ను వినియోగించి కేంద్రీకృత పద్ధతిలో ఈ చర్యలకు పాల్పడినట్లు ఆరోపించారు. ఈ మేరకు ఢిల్లీలో మీడియా సమావేశంలో ఆరోపణలు చేశారు.

## వామనరావు దంపతుల హత్య కేసు

### మంథని కోర్టులో సమాచారం తీసుకున్న సిబిఐ



**పెద్దపల్లి- నీలగిరివార్త :** రాష్ట్రంలో తీవ్ర సంచలనం సృష్టించిన అడ్వకేట్ వామన్ రావు దంపతుల హత్య కేసులో సిబిఐ విచారణ ప్రారంభమైంది. వామన్ రావు దంపతుల హత్య కేసుకు సంబంధించిన విచారణ నిమిత్తం గురువారం సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ అధికారులు మంథని కోర్టులో ప్రభుత్వ సమాచారాన్ని తీసుకున్నారు. అంతేకాకుండా వామన్ రావు స్వగ్రామమైన గుంజపడుగు వెళ్లి వివరాలను సేకరించారు. హైకోర్టు న్యాయవాదులు గట్టు వామన్‌రావు దంపతుల హత్య కేసులో ఏడుగురు నిందితులు బెయిల్‌పై ఉన్నారు. వామన్‌రావు దంపతుల హత్య కేసులో మాజీ ఎమ్మెల్యే హస్తం ఉందని తండ్రి కిషన్‌రావు ఆరోపణల నేపథ్యంలో సిబిఐ అధికారులు విచారణ ప్రారంభించారు.

# జూబ్లీహిల్స్ గురించి మాట్లాడు

- పార్లమెంటులో ఎన్ని సీట్లు వచ్చాయో లోకల్ బాడీలోనూ అంతే
- కెటిఆర్ విమర్శలపై భగ్గుమన్న మంత్రి పొంగులేటి

ఖమ్మం- నీలగిరివార్త :

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇష్టం వచ్చినట్టుగా కాంగ్రెస్ పార్టీపై మాట్లాడుతున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మండిపడ్డారు. ఎప్పటికో మూడున్నర సంవత్సరాల తర్వాత వచ్చే అసెంబ్లీ ఎన్నికల గురించి కాకుండా.. త్వరలో వచ్చే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల గురించి కేటీఆర్ ఆలోచించాలని ఎద్దేవా చేశారు. జూబ్లీహిల్స్ ఎన్నికలో బచ్చాగాడిని పెట్టి గెలిపిస్తా అంటూ కేటీఆర్‌కి పొంగులేటి సవాల్ విసిరారు. మూడున్నర సంవత్సరాల తర్వాత నువ్వు ఇండియాలో ఉంటావా? లేదా ఫారిన్‌లో ఉంటావా? అంటూ విమర్శలు చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో మీకు ఎన్ని సీట్లు- వచ్చాయో.. స్థానిక ఎన్నికల్లో కూడా అంతే సీట్లు- వస్తాయని పొంగులేటి వ్యాఖ్యానించారు. ఖమ్మం రూరల్ సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.





## సింగరేణిలో ఈపీ ఆపరేటర్లకు పదోన్నతులు

**నీలగిరివార్త - ఆదిలాబాద్ ప్రతినిధి :**

ఉపరితల ప్రాజెక్ట్ గనుల్లో పనిచేస్తు అర్హత పొందిన ఈ.పీ ఆపరేటర్లకు త్వరలో పదోన్నతులు లభించనున్నట్లు గురువారం హైదరాబాద్ సింగరేణి భవన్ నుండి ప్రకటన విడుదల చేశారు. సింగరేణి వ్యాప్తంగా సుమారు 150 మంది ఆపరేటర్లు పదోన్నతులు పొందుతారని తెలిపారు. ఎక్స్ కవేషన్ కేటగిరీ–డిలో రెండు సంవత్సరాలు పూర్తి చేసిన ఆపరేటర్లకు కేటగిరీ–సి ప్రమోషన్, కేటగిరీ సి.లో మూడు సంవత్సరాల సర్వీసు పూర్తి చేసుకున్న ఆపరేటర్లకు కేటగిరీ బి.లోకి పదోన్నతులు పొందుతారని తెలిపారు. సీ.ఎండీ ఎన్.బలరామ్ ఆదేశాలతో ఖాళీలతో సంబంధం లేకుండా పదోన్నతులు కల్పిస్తున్నట్లు ఉత్తర్వులు విడుదల చేశారు. ఇటీవల జరిగిన 38వ సీ.ఎండీ స్థాయి మరియు 50వ డైరెక్టర్ (పా) స్థాయి నిర్మాణాత్మక సమావేశంలో గుర్తింపు కార్మిక సంఘం ఇచ్చిన ప్రతిపాదనపై సుదీర్ఘంగా చర్చించి సానుకూల నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు. ఈ నిర్ణయం వల్ల సింగరేణిలో సుమారు 150 మంది ఈ.పీ ఆపరేటర్లకు పదోన్నతులు పొందుతారని పేర్కొన్నారు.



## కుంటుపడుతున్న కార్మిక ప్రాంతాలు - మిర్యాల రాజిరెడ్డి

**నీలగిరివార్త - ఆదిలాబాద్ ప్రతినిధి :**

సింగరేణి సంస్థ సాధించిన వాస్తవ లాభాలను వెంటనే ప్రకటించి 35 శాతం కార్మికులకు చెల్లించాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి డిమాండ్ చేశారు. బతుకమ్మ, దసరా పండుగలు మరో 11 రోజుల్లో ఉన్నాయి అని అన్నారు. వాస్తవ లాభాల వాటా ప్రకటించకుండా లాభాలను తగ్గించి చూపించే కుట్ర జరుగుతుందని ఆరోపించారు. 2023,24 సంవత్సరానికి సంబంధించిన లాభాల్లో సంస్థ అభివృద్ధి పేరిట పక్కన పెట్టిన 2289 కోట్లను ఏ రకంగా వినియోగించారో కార్మికులకు అందరికీ తెలుపలని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 20 నెలల కాలంలో సింగరేణి సంస్థకు 15 వేల కోట్ల బకాయిలు పేరుకుపోయినట్లు వెంటనే వీటిని వసూలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక ప్రాంతాల్లో ఖర్చు చేయాల్సిన డి.ఎం.ఎఫ్.టి. 143 కోట్ల నిధులను 33 జిల్లాల్లోని ప్రభుత్వ పాఠశాలల వసతుల కల్పనకు కేటాయించడం ప్రభుత్వం సింగరేణి నిధులను ఏ రకంగా దుర్వినియోగం చేస్తుందో కార్మికులు అర్థం చేసుకోవాలని అన్నారు. ఈ అంశాల పై శుక్రవారం సింగరేణి భవన్ కేంద్రంగా టీ.బి.జి.కే.ఎస్ అధ్వర్యంలో సి.ఎండి.కి మెమోరాండం ఇవ్వనున్నట్లు తెలిపారు.

## డబ్బులివ్వలేదని ఎల్అండ్టీని వెళ్లగొడుతున్న సీఎం రేవంత్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి..

పోలీసులు ఏం చేస్తున్నారు అని కేటీఆర్ ప్రశ్నించారు. ప్రతి పక్షంలో నోటికొచ్చినట్టు రేవంత్ మాట్లాడాడు. ఇప్పుడు అధికారంలోకి వచ్చాక తెలిసిందన్నారు. 10 నియోజక వర్గాల్లో పార్టీ మారిన ఎమ్మెల్యేలతో అక్కడి స్థానిక కాంగ్రెస్ నేతలు ఇబ్బందులు పడుతున్నారని కేటీఆర్ చెప్పారు. పార్టీ మారిన వారితో రాజీనామా చేయించి ఎన్నిలకు వెళ్లాలని సవాల్ విసిరారు. బీసీ బిల్లుతో కాంగ్రెస్ బీసీలను మోసం చేస్తోందన్నారు.

### సీఎం బంధువుల భూముల రేట్లు పెంచేందుకే!

ఆర్ఆర్ఆర్‌లో సౌత్ సైడ్ అలైన్ మెంట్ మార్చారని, సీఎం రేవంత్ బంధువులు 2,500 ఎకరాల భూములు కొన్నారని కేటీఆర్ ఆరోపించారు. అలైన్ మెంట్ మార్చితే RRRకి డబ్బులు ఇవ్వము అని కేంద్రం చెప్పిందని ఆయన గుర్తు చేశారు. సౌత్ సైడ్ RRR మేమే కడతామని కేంద్రానికి రేవంత్ చెప్పారని కేటీఆర్ తెలిపారు. సౌత్ సైడ్ RRR అలైన్ మెంట్ మార్చడం వల్ల మిగతా ప్రాంతాల్లో కూడా అలైన్‌మెంట్ మార్చే పరిస్థితి వచ్చిం దన్నారు. సీఎం రేవంత్ తన బంధువుల భూములు రేట్లు పెంచేం దుకు RRR రోడ్ అలైన్ మెంట్ మార్చారని కేటీఆర్ ఆరోపించారు. ఫ్యూచర్ సిటీ అంటూ సీఎం రేవంత్ రెడ్డి, ఆయన బం ధువుల డ్రామాలు ఆడుతున్నారని కేటీఆర్ ధ్వజమెత్తారు. ఎల్ అండ్ టీ ముడుపులు ఇవ్వలేదని వాళ్ళను ముఖ్యమంత్రి రేవంత్ బెదిరించారని కేటీఆర్ ఆరోపించారు. అందుకే ఎల్అండ్ టీ వెనక్కి తిరిగి వెళ్తోందన్నారు. ఎంఆర్ కి 25 శాతం వాటా అమ్మేయడానికి రేవంత్ సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో4వ వ్యక్తిపై ఎందుకు ఛార్జ్ షీట్ వేయలేదని కేటీఆర్ ప్రశ్నించారు.

### పాదయాత్ర గురించి కేటీఆర్ కీలక వ్యాఖ్యలు

చిట్‌చాట్‌లో పాదయాత్ర గురించి కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు పాదయాత్రకు ఇంకా సమయం ఉందన్నారాయన. మరో మూడేళ్లు ఉందని చెప్పారు. పాదయాత్రకు తొందరేమీ లేదన్నారు. కానీ కచ్చితంగా పాదయాత్ర ఉంటుందని స్పష్టం చేశారు. ప్రస్తుతానికి స్లిమ్ అయ్యేందుకు ట్రై చేస్తున్నానని తెలిపారు. ఈ మధ్య జిమ్ కు కొంచెం గ్యాప్ ఇచ్చాను, మళ్లీ స్టార్ట్ చేస్తాను, స్లిమ్ అయ్యేందుకు కాదు ఫిట్ గా అయ్యేందుకు అని కేటీఆర్ అన్నారు.

## హైదరాబాద్‌ను హాలీవుడ్ స్థాయికి తీసుకెళ్తాం!

మొదటిపేజీ తరువాయి..

సహకరించాలన్నారు. పరిశ్రమలోపని వాతావరణాన్ని చెడగొట్టుకోవొద్దన్నారు. సమ్మెకుపోతే రెండు వైపులా నష్టం జరుగుతుందన్నారు. సమస్యను సమస్యగానే చూస్తాను, వ్యక్తిగత పరిచయాలను చూసుకోను అని ముఖ్యమంత్రి రేవంత్ తేల్చి చెప్పారు. కార్మికుల తరపున నిర్మాతలతో ప్రభుత్వం చర్చలు జరుపుతుందన్నారు.

# ఎస్‌బిఐ బృందంతో సింగరేణి సిఎండీ బలరామ్ భేటీ

**నీలగిరివార్త - ఆదిలాబాద్ ప్రతినిధి :**

సింగరేణి గ్లోబల్ పేరుతో దేశ విదేశాల్లో చేపట్టే ప్రాజెక్టుల నిర్మాణానికి అవసరమైన ఆర్థిక సాయం చేయడానికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తన సంసిద్ధత తెలియజేసిందని సింగరేణి భవన్ నుండి ప్రకటన విడుదల చేశారు. సింగరేణి సీ.ఎండీ ఎన్.బలరామ్ గురువారం ముంబైలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రధాన కార్యాలయంలో ఆ సంస్థ ఛైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి, డిప్యూటీ ఎండీ సత్యేంద్ర కుమార్ సింగ్, సీ.జీ.ఎం శైలేష్ ఉన్నితన్ లతో జరిగిన సమావేశంలో పాల్గొన్నారు. సింగరేణి సంస్థ త్వరలోనే దేశ విదేశాల్లో కీలక ఖనిజ రంగంలోకి ప్రవేశించబోతోందని పేర్కొన్నారు. కర్ణాటక రాష్ట్రంలో బంగారం, రాగి ఖనిజాల అన్వేషణకు ఇప్పటికే సింగరేణి సంస్థకు లైసెన్స్ లభించిందని, దేశ విదేశాల్లో కీలక ఖనిజ అన్వేషణ, ఉత్పత్తి కోసం ఒక ప్రైవేటు ఏజెన్సీ ద్వారా అధ్యయనం జరుపుతున్నట్లు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం కీలక ఖనిజ రంగానికి సంబంధించి అందిస్తున్న రాయితీలను వినియోగించుకుంటూ దేశంలో కూడా పెద్ద ఎత్తున కీలక ఖనిజ ఉత్పత్తికి పూనుకోవాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. అలాగే పంప్డ్ స్టోరేజీ ప్లాంట్లు, 5 వేల మెగావాట్ల సోలార్, థర్మల్ ప్లాంట్లు, గ్రీన్ హైడ్రోజన్, మిథనాల్ ప్లాంట్లను కూడా ఏర్పాటు చేయాలని భావిస్తోందని సీఎండీ ఎన్.బలరామ్ సమావేశంలో పాల్గొన్న బృందానికి వివరించారు. ఈ





నేపథ్యంలో సింగరేణి సంస్థ త్వరలో చేపట్టనున్న భారీ ప్రాజెక్టులకు తక్కువ వడ్డీకి ఆర్థిక సహకారం అందించాలని కోరారు. అందుకు ఎస్.బి.ఐ ఛైర్మన్ శ్రీనివాసులు శెట్టి సానుకూలంగా స్పందించారని సింగరేణి ఆధ్వర్యంలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలకు పూర్తిగా సహకరిస్తామని తెలిపినట్లు పేర్కొన్నారు.

ఇప్పటికే సింగరేణికి ప్రధాన ఆర్థిక లావాదేవీల (లీడ్) బ్యాంకుగాను సేవలు అందిస్తున్న విషయాన్ని ఆయన గుర్తుచేస్తూ సింగరేణి అంతర్జాతీయ స్థాయి మైనింగ్ సంస్థగా తన సత్తా చాటాలని ఆకాంక్షించారు. దశాబ్దాల కాలంగా ఎస్.బి.ఐ సంస్థ సింగరేణితో మంచి అనుబంధం కలిగి ఉందని గుర్తుచేశారు. ఎస్.బి.ఐతో దశాబ్దాల బంధం సింగరేణి సంస్థ దశాబ్దాల కాలంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ద్వారానే పెద్ద ఎత్తున తన ఆర్థిక లావాదేవీలు నిర్వహిస్తోందని. సింగరేణిలో ఉన్న 75% కార్మికులకు ఎస్.బి.ఐ.లోనే ఖాతాలు ఉన్నాయని అలాగే సింగరేణి ఉద్యోగుల కోసం ఎస్.బి.ఐ సంస్థ ద్వారా కోటి రూపాయల ఉచిత ప్రమాద బీమా సదుపాయాన్ని అందించడం కూడా జరుగుతున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలోనే భవిష్యత్ విస్తరణ ప్రాజెక్టులలోనూ భాగస్వాములు కావాల్సిందిగా సహకారం అందించాల్సిందిగా కోరుతూ సీఎండీ ఎన్.బలరామ్ ఎస్.బి.ఐ ఉన్నతాధికారులను కోరగా సానుకూలంగా స్పందించారని తెలిపారు.

# కగార్ మిగిల్చుతున్న దుఃఖం..

**లొంగుబాటు తప్ప చర్చలకు అవకాశం లేదని తేల్చిచెప్పిన కేంద్రం..** | **నెల రోజులు గడువు కోరుతున్నట్లు వెలువడిన ప్రకటన..** | **ప్రకటనలకే పరిమితం అవుతున్న చర్చలు అంశం..**








దేశ చరిత్రలో ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం తీసుకొని కఠినమైన చర్యలు జీరో టాలెరెన్స్ అంటూ కగార్ పేరిట మావోయిస్టుల పై కేంద్ర ప్రభత్వం తీసుకుంటుంది. దేశాన్ని పట్టి పీడిస్తున్న పేదరికం, నిరుద్యోగం, ఆకలి చావులు, ఆత్మహత్యల నిర్మూలన కోసం ప్రభుత్వం చేస్తున్న ఖర్చు కంటే ఎక్కువ మొత్తంలో నక్సల్ ఫ్రి దేశం కోసం ప్రభుత్వాలు చేస్తున్న ఖర్చు అధికంగా ఉంటుంది అంటే అతిశయోక్తి కాదు. ప్రభుత్వాలను శాసిస్తు తమ మూలంగా ప్రభుత్వాల ఏర్పాటు జరిగిందని చెబుతున్న అర్బన్ మావోయిజం ప్రభుత్వాలకు సమాంతరంగా తమ వ్యవస్థను నిర్మించుకొని అన్ని రంగాలను అన్ని శాఖలను గుప్పెట్లో పెట్టుకొని రాష్ట్ర రాజకీయాలను శాసించడం తెలంగాణ రాష్ట్రంలో గత దశాబ్దా కాలంగా సహజంగా కనిపిస్తుంది. బిజెపి ప్రభుత్వం పై ఆరోపణలు విమర్శలు చేయడంలో గ్రామ సంఘాల నుండి మొదలై విద్యార్థి సంఘాలు, మావోయిస్ట్ సానుభూతి పరులు రాష్ట్ర దేశ స్థాయిలో పాలు రాజకీయ పార్టీలను కలుపుకొని చేస్తున్న నిరసనలు వగైరా అన్ని చివరకు శాంతి చర్చల లక్ష్యంగా జరుగుతున్నాయి. పౌరహక్కుల సంఘం అధ్వర్యంలో హర గోపాల్, బేలా భాటియా, మాజీ జస్టిస్ చంద్రకుమార్ లు ఈ ఏడాది మార్చ్ నెలలో హైదరాబాద్ కేంద్రంగా చర్చల కమిటీ ఏర్పాటు జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ హోం మంత్రి జానా రెడ్డిలు సైతం కగార్ ఆపరేషన్ నిలిపివేయాలని అనడం తదనంతరం చర్చల భారాన్ని పౌర హక్కుల బృందం ముఖ్యమంత్రి రేవంత్ తలపై పెట్టిన విషయం తెలిసిందే. శాంతి చర్చలు జరపాలని కోరుతున్న హక్కుల సంఘాలు వారి మిత్ర మండలి ప్రకటనలకే పరిమితం అవుతున్న నేపథ్యంలో గడిచిన ఐదున్నర నెలల కాలంలో కమిటీ ఆధ్వర్యంలో మూడు సమావేశాలు జరగగా ఈ లోపు 300 మందికి పైగా మావోయిస్టులు మృతి చెందినట్లు వందలాది మంది లొంగిపోవడం మరింత మంది లొంగుబాటుకు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇంకా వందలాది మంది అరెస్టు అయినట్లు పోలీస్ గణాంకాల లెక్కలు చెబుతున్నాయి. తెలుగు రాష్ట్రాలకు చెందిన కేంద్ర కమిటీ నాయకుల కీలక రక్షణ బృందాలు, ముఖ్య అనుచరులైనా ఛత్తీస్ ఘడ్ మావోయిస్టులు లొంగిపోతున్న అనంతరం రోజులు వారాల వ్యవధిలో కేంద్ర కమిటీ నాయకులు ఎన్కౌంటర్ లలో హతం కావడం చూస్తే అన్నలలో ప్రాంతీయ బేధంతో పాటుగా ఆధిపత్యం పోరు ఉంది అనే ఆరోపణలకు అద్దం పడుతున్నాయి ఈ ఎన్కౌంటర్ ఘటనలు. ఛత్తీస్ ఘడ్ రాష్ట్రంలో గరియా బంద్ ప్రాంతంలో గత గురువారం జరిగిన ఎన్కౌంటర్ లో మోడెమ్ బాలకృష్ణ, జాడి వెంకట్ సహా మరో ఎనిమిది మంది మావోయిస్టులు మృతి చెందగా అంతకంటే ముందే వారి రక్షణ బృందాలు గరియా బంద్ జిల్లా ఎస్పీ ఎదుట లొంగిపోవడం గమనార్హం. మరోవైపు లొంగిపోయిన మావోయిస్టుల మిది ఉన్న రివార్డులు తక్షణమే వారికి చెక్కుల రూపంలో అందించడం పునరావాసం, స్వయం ఉపాధి అవకాశాలు కోసం శిక్షణ కార్యక్రమాలు నిర్వ హించడం, బ్యాంక్ రుణాలు అందించడం చూస్తే ఆదివాసీల ఆర్థిక అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాధాన్యత ఇవ్వడంతో అంతర్ యుద్ధంలో మావోయిస్టులు తమ మూలాలను తమ బలాన్ని కోల్పోవడం కనిపిస్తుంది. గిరిజన ప్రాంతాల్లో రోడ్లు, వంతెనలు, పాఠశాలల నిర్మాణాలు, సెల్ టవర్స్ ఏర్పాటు జరుగుతుండటం ఛత్తీస్ ఘడ్ రాష్ట్రంలో పట్టణ ప్రజలు సంపూర్ణంగా మావోయిస్ట్ ఉద్యమాన్ని వ్యతిరేకిస్తున్న మాటలు లేకపోలేదు. తెలంగాణ పోలీస్ యాంటి నక్సల్ సిబ్బంది తెలిపిన వివరాలు మేరకు తెలంగాణ రాష్ట్రానికి చెందిన 70 మంది దండకారణ్యంలో ఉన్నట్లు మరో వందమందికి పైగా వెలుగులోకి రాని వ్యక్తులు ఉండి ఉండొచ్చు అని తెలిపారు. ఉద్యమాన్ని నిర్మూలిస్తున్న సమయంలో అదే స్థాయిలో యువతకు ఉపాధి అవకాశాలను ప్రభుత్వం అందించాలని ప్రభుత్వాలు ఘన విజయం సాధించడం జరుగుతుందని అన్నారు. దండకారణ్యంలో దేశ సరిహద్దు సైనిక దళాలు జల్లెడ పడుతున్న సమయంలో మావోయిస్టులు మృతి చెందటం విదేశీ విప్లవ సంస్థలు నివాళులు అర్పించడం భారత్ పై విద్వేష ప్రకటనలు చేయడం, పెహల్గం దాడి ఘటన జరిగిన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం మావోయిస్టుల పై మరింత సీరియస్ యాక్షన్ తీసుకోవడంతో దినదినం పై చెయ్ సాధిస్తుంది. ఈ క్రమంలో నెల రోజుల గడువు కోరుతూ అభయ్ పేరిట ప్రకటన విడుదల కావడంతో మావోయిస్ట్ సానుభూతి పరులు సైతం నిజమైన ప్రకటన అని చెప్పడం వేళ్ళమీద లెక్కపెట్టే వ్యక్తులు తప్ప మరికొందరు చెప్పలేక చెప్పడం విశేషంగా కనిపిస్తుంది. తుపాకీ గొట్టం ద్వారా రాజ్యాధికారం సాధిస్తామని చెప్పిన మావో సిద్ధాంతం అదే సిద్ధాంతాన్ని తుపాకీ గొట్టం ద్వారా అణచివేస్తామని ప్రభుత్వం చెప్పడం సహజమే కదా అంటున్నారు ప్రజలు. ప్రభుత్వాలను వ్యతిరేకించి వృద్ధాప్యం, అనారోగ్య పరిస్థితిలలో లొంగిపోతున్న మావోయిస్టులు తిరిగి ప్రభుత్వం నుండి ప్రాధాన్యత పొందుతున్న క్రమంలో తప్పనిసరి పరిస్థితుల్లో ఉద్యమ బాట పట్టిన వారు కావచ్చు మారిన పరిస్థితులకు ఉద్యమ బాట విడి జనజీవన స్రవంతిలోకి రావాలని అత్యధిక ప్రజలు కోరుకుంటున్నారు అంటే అతిశయోక్తి కాదు. ఏ ప్రాంతంలో అయినా ప్రపంచంలో ఎక్కడ ఏ దేశంలో అయినా తిరుగుబాట పెచ్చరిల్లినప్పుడు ఉద్యమాలను అణచివేసేందుకు సైనిక బలగాలను రంగంలోకి దింపడం తప్ప ప్రభుత్వాలకు మరో మార్గం ఉండదని మావో సిద్ధాంతం పునికి పుచ్చుకున్న పుచ్చుకున్న వారికి సైతం తెలిసిందే. శాంతి కావాలని కోరుకుందాం ఆ శాంతి కోసం తగ్గితే తప్పు లేదని అడవి బాట పట్టిన వారు తిరిగి జనంలోకి రావాలని కోరుకుందాం..

**జర్నలిస్ట్**
**అనిల్ భగత్**

## హైదరాబాద్‌లో కుంభవృష్టి

మొదటిపేజీ తరువాయి..

నరకతుల్యమే! భారీ వర్షాలకు జలమయమైన రోడ్లు ప్రధాన రహదారులపై నీరు నిలిచి పోవడంతో భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ముఖ్యంగా బైకులు మధ్యలో ఆగిపోవడం, కార్లు ఇరుక్కుపోవడం, ఆటోలు రోడ్డు పక్కనే నిలిచిపోవడం వంటి దృశ్యాలు చాలా చోట్ల కనిపించాయి. దీంతో వాహనదారులు, ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఉప్పొంగిన డ్రైనేజీలు పంజాగుట్ట, అమీర్‌పేట్, మియాపూర్ ఎస్.ఆర్.నగర్, బంజారాహిల్స్ వంటి ప్రధాన రహదారులపై వాహనాలు ముందుకు కదలలేని పరిస్థితి నెలకొంది.

## తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ

మొదటిపేజీ తరువాయి..

నుంచి 30వ తేదీ వరకు బతుకమ్మ పండుగ సంబరాలు జరుగుతాయని మంత్రి జూపల్లి కృష్ణారావు వెల్లడించారు. ఈ నెల 21వ తేదీన వరంగల్ జిల్లాలోని వెయ్యి స్తంభాల ఆలయం వద్ద బతుకమ్మ సంబరాలు ప్రారంభిస్తామని చెప్పుకొచ్చారు. గిన్నిస్ బుక్ రికార్డులో చేరే విధంగా సంబరాలు నిర్వహిస్తామని తెలిపారు. గురువారం గాంధీభవన్‌లో మంత్రి జూపల్లి కృష్ణారావు మీడియాతో మాట్లాడారు. బతుకమ్మ పండుగ బాధల నుంచి పుట్టిందని చరిత్రలో ఉందని వివరించారు. కొత్తగా కవులను, రచయితలను పిలిచి వారితో చర్చించి బతుకమ్మ పాటలు పాడేలా ప్లాన్ చేస్తామని పేర్కొన్నారు. బతుకమ్మ జరిగే ప్రాంతంలో ఘనంగా ఏర్పాట్లు- చేస్తామని వెల్లడించారు. హైదరాబాద్‌లోని శంషాబాద్ విమానాశ్రయంలో కూడా మన సంస్కృతి తెలిసేలా ఏర్పాట్లు- చేస్తున్నామని చెప్పుకొచ్చారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

# క్రీడలు సాధారణం ప్రతిభ అసాధారణం

**భీమదేవరపల్లి నీలగిరి వార్త న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్ 18)**

భీమదేవరపల్లి మండలంలో గురువారం రోజున నిర్వహించిన మండల స్థాయి క్రీడలకు ముఖ్య అతిథిగా హాజరైన సీనియర్ కాంగ్రెస్ నాయకులు , రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణ గౌడ్ గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల గురించి మాట్లాడుతూ "క్రీడ అనే విభాగం గెలుపు%-%ఓటములు సహజం. క్రీడలు శారీరకంగా, మానసికంగా దోహదం చేస్తాయి. ఆటలో మాత్రమే కాకుండా జీవితంలో కూడా సత్తా చాటాలి" అని క్రీడాకారులను ప్రోత్సహించారు. అలాగే మండల స్థాయి పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులు జిల్లా స్థాయి పోటీలలో పాల్గొనబోతున్న సందర్భంగా వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

మండల స్థాయి క్రీడల్లో విజయం సాధించిన విద్యార్థులలో కొత్త ఉత్సాహం నింపడానికి స్వయంగా బహుమతులు తీసుకువచ్చి, విజేతలకు వెంకటనారాయణ గౌడ్ బహుమతులు అందజేయడం అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సునీత గారు, ముల్కనూర్ సబ్ ఇన్స్పెక్టర్ ఎం.రాజు గారు, భీమదేవరపల్లి ఇన్‌ఛార్జి హెడ్‌మాస్టర్ ప్రదీప్ కుమార్ గారు, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ పోగుల శ్రీకాంత్, వివిధ గ్రామాల పీడీలు మరియు పీఈటిలు పాల్గొని క్రీడాకారులను ఉత్సాహపరిచారు.




# కోట్ల రూపాయల భవనాన్ని వరంగల్ శ్రీ శృంగేరి శంకర మఠం అప్పగించిన దాతలు

## శ్రీ శృంగేరి పీఠాధిపతి విధుశేఖర భారతికి రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు అప్పగించిన దాతలు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



వరంగల్ నగరంలోని కాకతీయ సినిమా థియేటర్స్ కాంప్లెక్స్ వ్యవస్థాపకులు, ప్రముఖ ధార్మికవేత్తలు స్వర్గీయ సీతారామాంజనేయులు. పుష్ప బేబీ స్వర్ణ కుమారి దంపతుల కోరిక మేరకు వరంగల్ నగరం శ్రీనివాస కాలనీలోని కోట్ల రూపాయల విలువైన సకల వసతులతో కూడిన రెండంతస్తుల అధునాతన భవనం ను వారి కుటుంబ సభ్యులు వరంగల్ శ్రీ శృంగేరి శంకరమఠంకు దానంగా గురువారం అందజేశారు. సీతారామాంజనేయులు, బేబీ స్వర్ణ కుమారి కుటుంబ సభ్యులు శ్రీరామ్మూర్తి, విశ్వేశ్వర్ రావు తదితర కుటుంబ సభ్యులు గురువారం కర్ణాటక రాష్ట్రం శ్రీ శృంగేరి లోని శ్రీ శృంగేరి శంకరమఠం సన్నిధానంలో శ్రీ శృంగేరి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతికి గృహాన్ని శంకరమఠం కు దానం చేసిన రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లను అందజేశారు. విద్యారణ్య స్వామి జన్మించిన వరంగల్ మహానగరంలో శ్రీ శృంగేరి శంకర మఠం నూతన నిర్మాణం జరుగుతున్న ప్రస్తుత తరుణంలో నిత్య పూజలకు, విశేషంగా జరిగే శారద శరన్నవరాత్రులకు ఈ భవనం ఎంతో ఉపయుక్తముగా ఉంటుందని స్వామి అనుగ్రహించి మంత్రాక్షింతలతో దాతల కుటుంబ సభ్యులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ శ్రీ శృంగేరి శంకర మఠం ప్రధాన అర్చకులు, బ్రాంచ్ హెడ్ సంగమేశ్వర జోషి,దాతలు రామ్మూర్తి,విశ్వేశ్వర్ రావు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# అమ్మవారి ఆశీస్సులు అందరికీ ఉండాలి: వద్దిరాజు

## 48వ డివిజన్లో దుర్గా మాత ఆగమన ఉత్సవాలు

**ఖమ్మం, నీలగిరి వార్త, సెప్టెంబర్, 18:**

దుర్గామాత ఆశీస్సులు ఖమ్మం జిల్లా ప్రజలందరిపై ఉండాలని రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఆకాంక్షించారు. అమ్మవారి చల్లని చూపుతో జిల్లాలో కరువు కాటకాలు లేకుండా, పాడిపంటలతో సస్యశ్యామలం కావాలని వేడుకున్నారు. గురువారం రాత్రి ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 48వ డివిజన్లో స్థానిక కార్పొరేటర్లు తోట రామారావు, తోట గోవిందమ్మల ఆధ్వర్యంలో నెలకొల్పిన దసరా అమ్మవారి విగ్రహం వద్ద ఆగమన వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీ రవిచంద్రను ఆయన అభిమానులు భారీ బాణాసంచా, డప్పుల మోత మధ్య స్వాగతించారు. ఈ సందర్భంగా తోట రామారావు అధ్యక్షతన జరిగిన సభలో రవిచంద్ర మాట్లాడారు. హైదరాబాద్ నగరానికే పరిమితం అయ్యే ఆగమన వేడుకలు ఖమ్మం లో కూడా నిర్వహించడం అభినందనీయం అన్నారు. తొమ్మిది రోజులపాటు ఇక్కడ జరిగే పూజా వేడుకల్లో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు. అనంతరం తోట బ్రదర్స్ పుట్టినరోజు వేడుకలను సందర్భంగా కేక్ కట్ చేసి తినిపించారు.

**పొంగులేటి వ్యాఖ్యలను ఖండించిన వద్దిరాజు**

రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను ఉద్దేశించి బచ్చాగాడు అని చేసిన వ్యాఖ్యలను ఎంపీ రవిచంద్ర ఖండించారు. బీఆర్ఎస్ పార్టీలో ఉన్నప్పుడు పొంగులేటి అదే బచ్చగాడితో స్నేహం చేసిన విషయం మరిచారా..? అని ప్రశ్నించారు. ఆ బచ్చా గాడే 2023 ఎన్నికల్లో హైదరాబాద్ నగరంలో కాంగ్రెస్ పార్టీని మట్టి కరిపించాడనే విషయం గుర్తెరగాలని అని అన్నారు. కేటీఆర్ పై మంత్రి పొంగులేటి చేసిన వ్యాఖ్యలకు భవిష్యత్లో ప్రజలే సమాధానం చెప్తారని ఎంపీ రవిచంద్ర అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, మున్నూరు కాపు సంఘం నాయకులు ఆకుల గాంధీ, తోట రమేష్, తోట లక్ష్మణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం 49వ ఆవిర్భావ దినోత్సవమును విజయవంతం చేద్దాం

## తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్

**భీమదేవరపల్లి నీలగిరి వార్త న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్ 18) హనుమకొండ జిల్లా**

ముల్కనూర్ అంబేద్కర్ కూడలి వద్ద గురువారం రోజున కరపత్ర ఆవిష్కరణలో భాగంగా తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ మాట్లాడుతూ భారతదేశ ప్రజలతో పాటుగా ప్రపంచ దేశాలకు పరిచయం చేసే జ్ఞానాన్ని అంబేద్కర్ ఆలోచన విధానం సంఘం పునాదిగా చేసుకుంటూ వారి భవిష్యత్ తరాలకు ఆదర్శంగా ఉండేటట్లుగా ఇంత గొప్పతనం కలిగిన అంబేద్కర్ భావజాలం ప్రజలకు అందించడం జరుగుతుంది. దళిత రత్న, ప్రజారత్న కీ.శే.బొమ్మల కట్టయ్య 1977 సంవత్సరంలో సెప్టెంబర్ మాసంలో 21 తేదీన ఏర్పాటైన ఆంధ్రప్రదేశ్ అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీలు ,మండల కమిటీలను బలోపేతం చేస్తూ రాబోయే రోజుల్లో ఇంకా కమిటీలను బలోపేతం చేయాలని సంఘ సభ్యులకు విజ్ఞప్తి చేస్తు భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, ప్రపంచ మేధావి డాక్టర్ భీమ్రావు అంబేద్కర్ భారత రాజ్యాంగంలో పొందపరిచిన ఆర్టికల్ 3 ప్రకారం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగింది, అంబేద్కర్ ఆలోచన విధానం పై అవగాహన సదస్సులు చైతన్య కార్యక్రమాలు కార్యకర్తలను చైతన్య పరచడంలో ముందు వరుసలో ఉంటూ 1983 కదిరి కుప్పం, చుండూరు, కారంచేడు, వేంపల్లి అనేక కులహంకార దాడులు, దళితులపైన దౌర్జన్యాలు, అక్రమాలు ,మర్డర్లు మానభంగాలు ,కుల బహిష్కరణ ,కుల హత్యలు అనేకం ఆనాటి నుండి నేటి వరకు జరుగుతూనే ఉన్నాయి అంతేకాకుండా మహిళల పైన అత్యాచారాలు, హత్యలు అంబేద్కర్ విగ్రహాల పైన దాడులు, అంబేద్కర్ విగ్రహాన్ని భారత దేశ రాష్ట్రవ్యాప్తంగా ప్రతిరోజు ఏదో ఒక ప్రాంతంలో అంబేద్కర్ను అవమానపరుస్తూ, అంబేద్కర్ విగ్రహాలను కూలదోయడం, అంబేద్కర్ పైన అవహేళనగా మాట్లాడడం జరుగుతుంది కాబట్టి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు మహనీయుల ఆశయాలను కొనసాగించే విధంగా ఆలోచన విధానంతో ప్రయాణం చేయాలని కోరుతూ ఈ నెల ఆదివారం 21 తారీకు హనుమకొండ అంబేద్కర్ భవన్లో జరిగే ర్యాలీలో పాల్గొని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం 49వ ఆవిర్భావ దినోత్సవాన్ని



విజయవంతం చేసే విధంగా ప్రతి ఒక్కరు ఈ సభకు కవులు ,కళాకారులు, మేధావులు, విద్యార్థులు, నిరుద్యోగులు, మహిళా సంఘాల నాయకులు, అన్ని వర్గాల ప్రజలు, నాయకులు ,పార్టీలకు అతీతంగా ప్రజల సమస్యలను పోరాటం చేసే బహుజన సంఘాల నాయకులు, కుల సంఘాల నాయకులు అంబేద్కర్ విగ్రహం నుండి ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ వరకు నిర్వహించబడే ర్యాలీలో పాల్గొని సభను విజయవంతం చేసే విధంగా ప్రతి ఒక్కరు కంకణ బద్ధులై మహనీయుల ఆశయాలను కొనసాగించే విధంగా కలిసికట్టుగా పోరాటం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్, ముల్కనూర్ మాజీ సర్పంచ్ మాడుగుల కొమురయ్య, సమ్మక్క సారలమ్మ మాజీ చైర్మన్ మాడుగుల అశోక్, అంబేద్కర్ సంఘం మండల కన్వీనర్ ఎల్తూరి ప్రేమ్ రాజ్, కామెర లక్ష్మణ్ బుద్ధిష్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా హన్మకొండ జిల్లా ఉపాధ్యక్షులు, సాతూరి చంద్రమౌళి, టి ఎమ్ ఆర్ పి ఎస్ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు అంబాల చక్రపాణి, కొమ్ముల రవి, మ్యాక స్వామి,వేముల జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# కాళోజీ కళాక్షేత్రం లో కాకతీయ నృత్య నాటకోత్సవాలు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**




తెలంగాణ ప్రభుత్వ సంగీత నాటక అకాడమీ ఆధ్వర్యంలో ఈనెల 21 నుంచి రెండు రోజులపాటు కాళోజీ కళాక్షేత్రంలో కాకతీయ నృత్య నాటకోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ప్రముఖ నాట్య గురు, అకాడమీ అధ్యక్షురాలు ఆచార్య డాక్టర్ అలేఖ్య పుంజాల తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాట యోధ్యురాలు చాకలి ఐలమ్మ కూచిపూడి నృత్య రూపకం, ఓరుగల్లు చరిత్ర కాకతీయ వైభవం గుర్తు చేస్తూ రాణి రుద్రమ చారిత్రక నాటకం, ప్రజా సాహిత్య కళారూపాలు ప్రదర్శనలు ఏర్పాటు చేసినట్లు గురువారం ఆమె ఒక ప్రకటనలో ఆయా విశేషాలు వివరించారు. 21వ తేదీ మధ్యాహ్నం మూడు గంటలకు డాక్టర్ అలేఖ్య పుంజాల నృత్య దర్శకత్వంలో 30 మంది కళాకారులు చాకలి ఐలమ్మ కూచిపూడి నృత్య రూపకం ప్రదర్శిస్తారు. చాకలి ఐలమ్మ జీవిత చరిత్ర ను కళ్ళ ముందుంచే ఈ నృత్య రూపకాన్ని డాక్టర్ వడ్డేపల్లి కృష్ణ రచించగా సంగీత దర్శకుడు వి.బి. ఎస్.మురళి సంగీతం సమకూర్చారు. 22వ తేదీ సాయంత్రం ఆరు గంటలకు తెలంగాణ డ్రమటిక్ అసోసియేషన్ సదానందం నిర్వహణలో రాణి రుద్రమ నాటకం, అనంతరం గద్దర్ ఫౌండేషన్ సూర్య ఆధ్వర్యంలో ప్రజా సాహిత్య కళా రూపాలు జీవన సంఘర్షణ ప్రదర్శనలు వుంటాయని డాక్టర్ అలేఖ్య పుంజాల వివరించారు. కాకతీయ నృత్య నాటకోత్సవాలను ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభిస్తారు. తెలంగాణ మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ధనసరి సీతక్క, కొండా సురేఖ పాల్గొంటారు. ఎంపి కడియం కావ్య, ఎమ్మెల్సీలు బండ ప్రకాష్, బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ ఇ. వెంకట రామిరెడ్డి తదితరులు హాజరవుతున్నారు. తెలంగాణ సంగీత నాటక అకాడమి తొలిసారి నిర్వహిస్తున్న కాకతీయ సాంస్కృతికోత్సవాలు ఉచిత ప్రవేశం అని కళాభిమానులు పెద్ద ఎత్తున విచ్చేసి దిగ్విజయం చేయాలని డాక్టర్ అలేఖ్య పుంజాల ఆహ్వానిస్తున్నారు.

# ప్రతి విద్యార్థి లక్ష్యం కోసం పట్టుదలతో చదవాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

హనుమకొండ ప్రతి విద్యార్థి తాము ఎంచుకున్న లక్ష్యం కోసం పట్టుదలతో చదివి సాధించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు.గురువారం హనుమకొండ జిల్లా పరకాల లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్ లో తరగతి గదులు, కిచెన్, డార్మేట్రి, పరిసరాల ను పరిశీలించారు. పలు రికార్డులను తనిఖీ చేశారు. కలెక్టర్ విద్యార్థినులను పాఠ్యాంశాలకు సంబంధించి తరగతి గదిలోని బోర్డు పై రాయించారు. విద్యార్థినులకు వండిన భోజన పదార్థాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ తరగతి గదులను సందర్శించి విద్యార్థినులచేత పాఠ్యాంశాలను చదివించారు. ఆయా తరగతుల విద్యార్థినులతో మీ జీవిత లక్ష్యం ఏంటి, ఏం సాధించాలనుకుంటున్నారని అడగగా డాక్టర్, ఇంజినీర్స్ అవుతామని సమాధానమిచ్చారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ ఎంచుకున్న లక్ష్య సాధనకు మరింత కష్టపడాలని కలెక్టర్ సూచించారు. పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను అందజేస్తామన్నారు. విద్యార్థినుల అభ్యసన, పఠన సామర్థ్యం తక్కువగా ఉందని, అభ్యసన సామర్థ్యం పెంపొందించే విధంగా ఉపాధ్యాయులు, అధ్యాపకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అదేవిధంగా పరకాలలో ఉన్న గిరిజన సంక్షేమ వసతి గృహాన్ని సందర్శించారు. అక్కడ ఉన్న వసతులు, విద్యార్థుల సంఖ్య ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పరకాల ఆర్డీవో డాక్టర్ నారాయణ, తహసీల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీవో ఆంజనేయులు, ప్రిన్సిపల్, ఉపాధ్యాయినులు, తదితరులు పాల్గొన్నారు.



# వరంగల్ తూర్పు కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళ గురుకుల డిగ్రీ కళాశాల వరంగల్ తూర్పు లో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుక నిర్వహించుకున్నారు. ఈ వేడుకలో భాగంగా కళాశాల ప్రిన్సిపల్ %ణతీ.ఎ% రాధిక మాట్లాడుతూ విద్యార్థులకి %జీూవీ%, కల్పన, డిజిటల్ లిటరసీ, పీజీ కోర్సుల్లో శిక్షణ , సెల్ఫ్ హెల్ప్ ఎంప్లాయ్మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రామ్స్ ఇంకా అనేక రంగాల్లో శిక్షణ కల్పిస్తున్నామనీ, భవిష్యత్తు కార్యాచరణలు తెలియజేస్తూ వారి సర్వతో ముఖాభివృద్ధికై కళాశాల అధ్యాపకులు తాము శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు. డిగ్రి పూర్తిచేసి %ూ+% కొరకు సెంట్రల్ యూనివర్సిటీలో స్థానం సంపాదించిన విద్యార్థులను సత్కరించామన్నారు, కాబట్టి ఇలాంటి అవకాశాలను పునికి పుచ్చుకొని ఉన్నతమైన భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని తెలిపారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ స్రవంతి గారు మాట్లాడుతూ విద్యార్థుల సత్ప్రవర్తన, సమయపాలన పాటించాలని, మిమ్మల్ని ఉన్నతులుగా తీర్చిదిద్దడానికి ప్రిన్సిపల్ అధ్యాపకులంతా ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామని సూచించారు. తరువాత విద్యార్థినులు "సాంస్కృతిక కార్యక్రమంలో "భాగంగా, "%వీఅంం టతీవంష్త్రవతీం ఔతీఖఅస్త్రుశ్రీ ఋుర జశీశ్రీశ్రీవస్త్రవ%" అందాల పోటీలు నిర్వహించుకున్నారు. ఈ వేడుకలో భాగంగా ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ద్వితీయ ,తృతీయ సంవత్సరం విద్యార్థులు స్వాగతం పలుకుతూ , స్నేహపూరితమైన వాతావరణం కల్పిస్తూ, అన్ని రంగాల్లో మనమందరం ముందు ఉండాలని , తల్లిదండ్రులకు గురుకులకు డిగ్రీ కళాశాలలకు మంచి పేరు తీసుకు వస్తామని తెలిపారు . ఈ విధంగా విద్యార్థులంతా స్వాగత సంబరాలను జరుపుకున్నారు.



నీలగిరి వార్త
సంపాదకీయం

# అసెంబ్లీకి రానినేతలు అవసరమా ?

తెలుగు రాష్ట్రాల్లో చాలా విచిత్రమైన పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా అధికారం కోల్పోవడంతో విమర్శలే లక్ష్యంగా విపక్షంలో ఉన్న పార్టీలు వ్యవహ రిస్తున్నాయి. ప్రతిపక్షహోదా ఇస్తే తప్ప అసెంబ్లీకి రానని ఎపిలో విపక్ష వైకాపా అధినేత జగన్ మొండిపట్టుతో ఉన్నారు. విపక్ష హోదా ఇవ్వండి అసెంబ్లీకి వస్తానని అంటున్నారు. ఇక తెలంగాణలో విపక్ష హోదా ఉన్నా కెసిఆర్ అసెంబ్లీకి రావడం లేదు. అధికారం ఉంటే తప్ప అసెంబ్లీలో అడుగు పెట్టేది లేదన్న ధోరణిలో ఉన్నారు. ప్రజలు ఎమ్మెల్యేగా ఎన్నుకున్న తరవాత అసెంబ్లీకి రావాల్సిందే. సమస్యలపై చర్చించాల్సిందే. అలా కాకండా జీతభత్యాలు మాత్రం ఠంచనుగా ఎత్తుకుంటున్నారు. ప్రజల సొమ్ము తింటున్న ఈ ఇద్దరు నేతలు ఇంత బాధ్యతారహితంగా ఉంటున్నారు. ఇలాంటి సమయాల్లో చట్టప్రకారం ఏం చేయాలన్నది ఆలోచన చేయాలి. ఇలాంటి వారిపై కొరడా ఝులిపిం చాలి. వారిని ఎమ్మెల్యేలుగా అనర్హులను చేయాలి. మళ్లీ ఎన్నుకోకుండా చూడాలి. ఇకపోతే అధికారంలో ఉండగా అప్పులు చేసి, విభజిత ఆంధ్రప్రదేశ్‌ను ఈ ఇద్దరూ కలిసి అప్పుల ఊబిలోకి నెట్టారు. ఇప్పుడేమో ఉన్న ప్రభు త్వాలు అప్పులు చేస్తున్నాయని గగ్గోలు పెడుతున్నారు. నిజానికి వీరు ఎందుకు అప్పులు చేశారు.. ఎందుకు దివాళా తీయించారన్న దానికి సమాధానం లేదు. దేశంలో బహుశా ఇంతగా అప్పుల బారినపడ్డ రాష్ట్రాలు లేవేమో. అధికారంలో ఉన్న ప్రాంతీయ పార్టీలు ఆర్థిక క్రమశిక్షణను పాటించలేదు. దీంతో ఇబ్బడిముబ్బడిగా అప్పులు చేస్తూ అనుత్పాదక రంగాలకు విపరీతంగా దుబారా చేసారు. వీటినే అభి వృద్ధి, సంక్షేమం అంటూ ఓటు బ్యాంకును పటిష్టం చేసుకునే పనిలో ఉన్నాయి. ఆర్థిక క్రమశిక్షణతో పాటు, రాజకీయ క్రమశిక్షణ కూడా పాటించకుంటే మట్టి కరచిపోతాయని గతంలో అనేక సందర్భాల్లో చూశాం. ప్రధానంగా అభివృద్ధి పేరుతో చేస్తున్న డబ్బు పందేరాలు రాష్ట్రాలను అప్పుల ఊబిలోకి నెడుతున్నాయి. ఈ అప్పుల నుంచి బయటపడే మార్గాలు కూడా కనిపించడం లేదు. అలాగే అభవృద్ధి పూర్తిగా కుంటుపడింది. ఇరు తెలుగు రాష్ట్రాల్లో విపక్షా లను దెబ్బతీయడం, విమర్శలను సహించక పోవడం వంటి చర్యలతో ఇద్దరు సిఎంలు నిరంకుశంగా పనిచేయడం ద్వారా తెలుగు రాష్ట్రాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. అలాంటి రాష్ట్రాలను గాడిలో పెట్టాల్సిన ప్రస్తుత సిఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డిలు మరిన్ని అప్పులు చేస్తున్నారే తప్ప ఆలోచన చేయడం లేదు. ఎపీలో జగన్ ప్రభుత్వం విపక్షాలను అణచివేయడం, కేసులు పెట్టడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో ప్రజల్లో పలచన అయి, అధికారం కోల్పోయి, అసెంబ్లీకి రానని మంకు పట్టుతో ఉన్నారు. పార్టీలను అణగదొక్కడంలో కెసిఆర్ చేసిన కృషి ఇప్పుడు ఆయనకే ఎదురు తిరిగింది. కాంగ్రెస్‌ను నామరూపాలు లేకుండా చేయాలన్న కుట్రతో చేసిన ప్రయత్నాలు బెడిసి, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేలా చేశారు. దీంతో ఆయనా అసెంబ్లీకి రాకుండా ముఖం చాటేశారు. కాంగ్రెస్, బిజెపిలు తెలంగాణలో ఉనికి లేకుండా పోవాలని కెసిఆర్ వేసిన ఎత్తుగడలు ఫలించలేదు. వారి దెబ్బకు బిఆర్‌ఎస్ ఉనికిలేకుండా పోయింది. ఇలాంటి రాజకీయ నేతలు అవసరమా అన్నది ప్రజలు ఆలోచన చేయాలి. నిజాయితీ లేని రాజకీయ నేతలను పక్కన పెట్టడం నేర్చుకోవాలి. అసెంబ్లీకి రాని నేతలు ప్రజలకు ఏం సేవ చేస్తారో చూస్తున్నాం. అధికారంలో ఉన్నా మేలు చేయలేదు. విపక్షంలో ఉన్నా మేలు లేదని కెసిఆర్, జగన్‌లు నిరూపించారు. బెంగాల్లో కమ్యూనిస్టులు ఇదే ధోరణిలో 30 ఏళ్లపాటు రాజ్యమేలారు. తమకు తిరుగు లేదన్న ధోరణిలో వారు ప్రజల ఆశలను,ఆకాంక్షలను పట్టించుకోలేదు. తమ నిరంకుశ పాలనకు ప్రజాస్వామ్యం, అభివృద్ధి ముసుగేసారు. కానీ అక్కడా మమతా బెనర్జీ లాంటి వారు పుట్టుకుని వచ్చారు. కమ్యూనిస్టులను కూకటి వేళ్లతో పెకిలించారు. అయితే ఆమె కూడా ఇప్పుడు అదే ధోరణిలో నిరంకుశ పాలన సాగించడంతో ఇప్పుడు మమతా బెనర్జీ పునాదులు కూడా కదులుతున్నాయి. బిజెపి అక్కడ చేస్తున్న పోరాటానికి ప్రజలు మద్దతు పలుకుతున్నారు. నిరాశా నిస్పృహలతో ఉన్న మమతా బెనర్జీ బిజెపి నేతలపై దాడులకు దిగుతోంది. ప్రజాస్వామ్యంలో నిరంకుశ విధానాలను ఎవరు అవలంబించినా పతనం తప్పదు. అది గుర్తించకపోతే మనుగడ సాగించడం కూడా అంతే కష్టం. ప్రజల మనసెరిగి ముందుకు సాగితే ఎంతకాలమైనా ప్రజలు ఆదరిస్తారు. తెలంగాణల కూడా తొలుత తెలుగుదేశం పార్టీని, ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీని కోలుకోకుండా దెబ్బతీసిన కేసీఆర్, ఇప్పుడు ప్రతిపక్ష పాత్రకే పరిమితం అయ్యారు. ఇలాంటి దుస్తితి ఎదుర్కోవాల్సి వస్తుందిన ఊహించి ఉండక పోవచ్చు. పశ్చిమబెంగాల్‌లో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఏ తప్పు చేశారో తెలంగాణలో కూడా కేసీఆర్ అదే తప్పు చేసారు. పశ్చిమ బెంగాల్‌లో బలంగా ఉన్న వామపక్షాలను మమతా బెనర్జీ బలహీనపరిచారు. ఎపిలో కూడా జగన్ టిడిపిని తిట్టడం,కేసులు పెట్టడం, లేపేయడం వంటి చర్యలకు ప్రోత్సాహం ఇవ్వండం తో ప్రజలు తిరిగి టిడిపిని ఎన్నుకున్నారు. ప్రజలు మెచ్చేలా పాలన అందించినంతవరకు పాలక పార్టీకి దిగులు లేదు. అయితే ఇది విస్మరించి వ్యహరించడంవల్ల ఉభయ తెలుగు రాష్ట్రాల్లో జగన్, కెసిఆర్‌లు గడ్డు పరిస్థితులను ఎదుర్కొం టున్నారు. వారు అసెంబ్లీకి వచ్చి తమ హయాంలో మంచిచేస్తే మంచిని చెప్పాలి. విపక్షంగా ప్రజల పక్షాన పోరాడాలి. సమస్యలపై నిలదీయాలి. కానీ అధికార పక్షం ఎదురుదాడిని తట్టుకోలేక భయంతో అసెంబ్లీకి ముఖం చటేస్తున్నారు. ఇప్పుడు భారతీయ జనతాపార్టీ ప్రత్యామ్నాయ శక్తిగా ఎదుగుతోంది. బీజేపీ ఇంతలా బలం పుంజుకోవడానికి అనేక కారణాలు ఉన్నాయి. ప్రజల్లో నిరసనలు నివురుగప్పితే నాయకుడు ఏ పార్టీలో అయినా పుట్టుకుని వస్తారని గమనించడంలేదు. బిఆర్‌ఎస్ పార్టీలో ప్రజాస్వా మ్యాన్ని మచ్చుకు కూడా కనిపించకుండా అంతా తామే అన్నట్టుగా కెసిఆర్, కెటిఆర్ వ్యవహారాలు నడిపారు. క్షేత్రస్థాయిలో ప్రజల మనోభావాలను తెలుసుకునే ప్రయత్నం చేయడం లేదు. అసెంబ్లీకి వెళ్లకుంటే నష్టపోయేది జగన్, కెసిఆర్‌లు మాత్రమేనని గుర్తించాలి.

## శారదా నదిలో వృద్ధురాలు మృతదేహం

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

చోడవరం మండలంలోని గౌరీపట్నం సమీప శారద నదిలో గురువారం వృద్ధురాలు మృతదేహం లభ్యమైందని స్థానికులు తెలిపారు. మృతురాలు చీడికాడ మండలం దండిసురవరం గ్రామంకు చెందిన భైన నారాయణమ్మ (70)గా పోలీసులు గుర్తించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## సబ్ స్టేషన్ మరమ్మత్తులు నిమిత్తం విద్యుత్ సరఫరా నిలుపుదల

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**



ఈనెల 20 శనివారం రోజున 33/11 కె.వి ప్రక్కిలంక సబ్ స్టేషన్ మరమత్తులు నిమిత్తము ఉదయం 8.00 గంటల నుండి మధ్యాహ్నం 01.00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడును.కావున ఈ సబ్ స్టేషను పరిదిలో ఉన్న అన్ని 11 కె.వి ఫీడర్ కి విద్యుత్ సరఫరా ఉండదు. దీనివలన తాళ్ళపూడి ,కుక్కునూరు,ప్రక్కిలంక ,వేగేశ్వరపురం ,పైడిమెట్ట , పోచవరం ,రాగోళపల్లి ,తుపాకుగూడెం ,గజ్జరం , పెద్దేవం గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడును. అని ఎగ్జిక్యూట్ ఇంజనీర్ ఎన్ నారాయణ అప్పారావు తెలియజేశారని తాళ్లపూడి మండలం ఎలక్ట్రికల్ ఏఈ గరగ శ్రీనివాస్ తెలిపారు ఇందుమూలంగా వ్యవసాయ విద్యుత్ సరఫరా ఉదయం 04.00 గంటల నుండి 8.00 గంటల వరకు మరియు 13.00 నుండి 18.00 గంటల వరకు ఇవ్వబడును. వినియోగదారులు సహకరించవలసిందిగా ఆయన కోరారు .

## స్వస్థనారి - స్వస్థ పరివార్

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

మండలంలోని గవరవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో స్వస్థనారి - స్వస్థ పరివార్ కార్యక్రమం క్రింద గవరవరం పిఎస్సి పరిధిలోని 22 ఆరోగ్య ఆయుష్మాన్ బందర్ లో ఉండడం జరిగింది. ఈ కార్యక్రమంలోని పిఎసి లోని చాకపల్లి సెంటర్లో కూడా ఈ కార్యక్రమం జరిగింది ప్రత్యేకంగా మహిళలపై ప్రత్యేకమైన వైద్య సేవలు అందించుట కొరకు ఈ కార్యక్రమం ప్రారంభించబడినది ప్రతి మహిళ ఆరోగ్యవంతంగా ఉంటే ఆ కుటుంబం కూడా ఆరోగ్యంగా ఉంటుందని ముఖ్య ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమంలోని మహిళలకు బిపి షుగర్ క్యాన్సరు టీబీ టెస్ట్ గర్భిణీ స్త్రీలకు చెక్ చేయడం అప్పుడే పిల్ల పుట్టిన బిడ్డలకు కూడా వ్యాక్సిన్ వేయడం కూడా జరుగుతుంది ఈ కార్యక్రమంలోని గురువారం పి ఎస్ సి లో ఎంపీపీ స్థానిక సర్పంచ్ డాక్టర్ ప్రదీప్ డాక్టర్ దీపిక అదే విధంగా చాకుపల్లి సెంటర్లోని డాక్టర్ భారతి డాక్టర్ మేఘన ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఓ పీ రవి కుమార్ హెల్త్ విజిటర్స్ రత్నం పద్మ అదే విధంగా ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్ మార్పు కలెక్టర్‌తో మాట్లాడిన కెటిఆర్

### రైతులకు అన్యయం చేస్తే మరో లగచర్ల అంటూ హెచ్చరిక

**వికారాబాద్,సెప్టెంబర్18నీలగిరి వార్త ప్రతినిధి**

రీజనల్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ మార్పుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తీవ్రంగా స్పందించారు. రీజనల్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్‌ను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఎందుకు మారుస్తోందని ప్రశ్నల వర్షం కురిపించారు. అలైన్‌మెంట్‌ను మార్చి రోడ్డు నిర్మాణం చేపడితే మరో లగచర్ల ఘటన రిపీట్ అవుతుందని వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్‌ను కేటీఆర్ హెచ్చరించారు . గతంలో ఆమోదించిన రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణం అలైన్‌మెంట్‌ని మార్చి సర్వే నెంబర్లను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రకటించింది.అయితే, గతంలో నిర్మించ తలపెట్టిన మార్గంలో పెద్ద ఎత్తున ప్రభుత్వ భూములు ఉండటంతో అలైన్‌మెంట్‌ను మార్చింది కాంగ్రెస్ ప్రభుత్వం. అలైన్‌మెంట్ మార్పుతో రైతులు భారీగా భూములు కోల్పోతున్నారు. ఈ విషయంపై వారం రోజులుగా వివిధ పద్ధతుల్లో నిరసన వ్యక్తం చేశారు అన్నదాతలు. అధికారులు తమను పట్టించుకోవడం లేదని కేటీఆర్‌ను కలిశారు. మోమిన్‌పేట మండల గ్రామాల రైతులు. అనంతరం కలెక్టర్ ప్రతీక్ జైన్‌తో ఫోన్‌లో మాట్లాడారు కేటీఆర్. పేద రైతుల భూములను గుంజుకొని వారికి అన్యాయం చేస్తే మరో లగచర్ల ఘటన చోటు చేసుకుంటుందని కలెక్టర్‌ను హెచ్చరించారు. అయితే, కలెక్టర్‌ను హెచ్చరించిన వీడియో వికారాబాద్ జిల్లా వాట్సాప్ గ్రూపుల్లో హల్‌చల్ చేస్తోంది.

## ప్రోటోకాల్ విస్మరించిన సిరిసిల్ల కలెక్టర్

### ఆదిశ్రీనివాస్ ఫిర్యాదుతో వివరణ కోరని ప్రభుత్వం

**హైదరాబాద్,సెప్టెంబర్18నీలగిరి వార్త ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పై తెలంగాణ ప్రభుత్వం సీరియస్ అయింది. బుధవారం ప్రజా పరిపాలన దినోత్సవం సందర్భంగా కలెక్టర్ ప్రోటోకాల్ పాటించకపోవడాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. జెండా ఆవిష్కరణ సమయానికి హాజరు కాకపోవడంతోపాటు- కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు స్వాగతం పలకడంలో కలెక్టర్ నిర్లక్ష్యం వహించారు. ఈ విషయంపై బుధవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, సీఎంవోకు ఆది శ్రీనివాస్ ఫిర్యాదు చేశారు. దీంతో ఈ సంఘటనకు సంబంధించి రాతపూర్వకంగా వివరణ ఇవ్వాలని కలెక్టర్ కు నోటీసులు జారీ చేసింది ప్రభుత్వం. అధికారికంగా నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నిబంధనలు పాటించకుండా వ్యవహరించిన తీరును సర్కార్ తప్పుబట్టింది. రోజురోజుకూ వివాదాస్పదంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మారుతున్నారని సర్కార్ సీరియస్ అయింది.ఓ భూ నిర్వాసితుడి విషయంలోనూ నిన్న కోర్టు ఆయనకు వారెంట్ జారీ చేసింది.

## 26న వేపాకుల దుర్గమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట

**చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి**



మండలంలోని చిన్న గోగాడ గ్రామంలో వెలసి ఉన్న వేపాకుల దుర్గమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట ఈ నెల 26న నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త అద్దిపెల్లి చిన్న అప్పారావు తెలిపారు. దీనికి సంబంధించిన కరపత్రాన్ని గురువారం లాంఛనంగా ఆవిష్కరించారు.స్వస్తిశ్రీ చాంద్రమానేన శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఆశ్వీయుజ శుద్ధ పంచమి స్థిరవారం అనురాధ నక్షత్రయుక్త, వృశ్చిక లగ్నమందు " శ్రీశ్రీశ్రీ వేపాకుల దుర్గమ్మ ఆలయ ప్రతిష్ఠ " మరియు అమ్మవారికి దూప, దీప నైవేద్యములతో పూజలు అతి వైభవముగా జరుగుననీ.మొదటి రోజు ఉదయం 08 గంటల నుండి వేద పండితులచే విఘ్నేశ్వర పూజ, పూణ్యాహవచనం, రక్షాబంధనం, అంకురార్పణం, యాగశాల ప్రవేశం, మండపారాధన, అగ్ని ప్రతిష్ఠ ఇతర హెూమ కార్యక్రమములు జరుగునున్నారు. అదే రోజు సాయంత్రం పునః పూజలు, దేవతా ఊరేగింపు, నీరాజన మంత్ర పుష్పాలతో ముగింపు.శుక్రవారం అమ్మవారి ప్రతిష్ఠ, కుంకుమార్చన,27 మధ్యాహ్నం 12 నుండి "భారీ అన్న సమారాధన" కార్యక్రమం జరుగుననీ.రాత్రి 7 గం౹౹ల నుండి భవానీలచే "భజన కార్యక్రమం" నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులందరూ పాల్గొని ఆలయ ప్రతిష్ట మహెూత్సవం విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## మెడికల్ కళాశాలలను ప్రైవేట్ పరం చేయడం దురదృష్టం

### - వైసీపీ మైనారిటీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మోహిద్దీన్, మార్కాపురం

**మార్కాపురం సెప్టెంబర్ 18 నీలగిరి వార్త : ప్రతినిధి**




రాష్ట్రంలో మెడికల్ కళాశాలలు ఏర్పాటును పి.పి.పి పేరుతో ప్రైవేట్ వారికి అప్పగించి,కూటమి ప్రభుత్వం చేతులు దులుపుకోవడం బాధ్యతారాహిత్యమైన చర్య అని వైసీపీ మైనారిటీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ గురువారం నాడు ఒక ప్రకటనలో తెలియ చేశారు..ఈ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసన గా ఈ నెల 19 న వైసీపీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో, నిరంతరం ఒక పేద ప్రజల కోసం శ్రమిస్తున్న మార్కాపురం ఇంచార్జ్ అన్న రాంబాబు ఆధ్వర్యంలో, చలో మెడికల్ కళాశాలల కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు..ఈ కార్యక్రమం లో నాయకులు,కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలనీ పిలుపునిచ్చారు..ఈ సందర్భంగా సయ్యద్ గౌస్ మోహిద్దీన్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ మెడికల్ కళాశాలలపై చేస్తున్న అనాలోచిత,అసమంజస నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు..ఎన్ డీ ఏ కూటమి ప్రభుత్వ నిర్ణయం వల్ల పేదరికం,కరువుతో,తీవ్ర దుర్భిక్షంతో సతమవుతున్న మార్కాపురం పరిసర ప్రాంతాల ప్రజానీకానికి తీవ్ర విఘాతమవుతుందన్నారు.

వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్యం,వైద్య విద్యార్థుల ప్రయోజనాల దృష్ట్యా ప్రభుత్వమే బాధ్యతగా తీసుకొని మెడికల్ కాలేజీల ఏర్పాటు,నిర్మాణం చేపట్టగా ఈ కూటమి ప్రభుత్వం సామాన్య ప్రజల శ్రేయస్సును తుంగలో తొక్కి వ్యాపార ధోరణిలో ఆలోచిస్తుందని విమర్శించారు.ఒక్కో మెడికల్ కళాశాల నిర్మాణం 500కోట్లతో చేపట్టవచ్చని,ప్రభుత్వం సంక్షేమ పథకాల విజయోత్సవ సభల పేరిట చేసే ఖర్చుతో పోలిస్తే ప్రభుత్వానికి భారం ఏమీ కాదన్నారు..ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంతం పట్ల ప్రేమతో డాక్టర్ వైఎస్సార్ ప్రారంభించిన వెలుగొండ ప్రాజెక్ట్ నిర్మాణానికి,మార్కాపురం మెడికల్ కాలేజీ నిర్మాణానికి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలోని వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యతనిచ్చి నిధులు విడుదల చేసిందని ఆయన గుర్తు చేశారు..తమ ప్రభుత్వ హయాంలో పేదలకు ఉచిత వైద్యం అందించాలనే ధ్రుడసంకల్పంతో ఏర్పాటు చేసిన మెడికల్ కాలేజీలను ప్రవేటికరించాలనే కూటమి ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు..ఈ కార్యక్రమం లో ముస్లిం మైనారిటీలు, యువజన విభాగం నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలనీ సయ్యద్ గౌస్ మోహియుద్దిన్ కోరారు.

## నకిలీ పోలీసు అరెస్ట్

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**




లారీ డ్రైవర్ ని మోసగించి అతని నుంచి రు 2000 నగదు తీసుకున్న నకిలీ పోలీసునీ అరెస్ట్ చేసినట్టు కొవ్వూరు రూరల్ ఎస్సై శ్రీహరి తెలిపారు. లారీలు, ఇతర వాహనాల డ్రైవర్లను బెదిరించి డబ్బులు గుంజుతున్న నకిలీ పోలీసును కొవ్వూరు రూరల్ పోలీసులు గురువారం అదుపులోకి తీసుకున్నారు. వివరాల్లోకి వెళితే బుధవారం తెల్లవారుజామున సుమారు 5:30 గంటల సమయంలో తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు మండలం కాపవరం సమీపంలో గోవర్ధనగిరి జాతీయ రహదారి పక్కన వ్యాన్ ను ఆపి ఉంచిన డ్రైవర్ నుంచి ఎస్ఐ యూనిఫాంలో వచ్చిన ఓ వ్యక్తి 2 వేల రూపాయలు తీసుకుని ఉడాయించాడు. మోసం జరిగిందని తెలుసుకున్న వ్యాన్ డ్రైవర్ గండ్ల సంతోష్ కొవ్వూరు రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేసి తూర్పుగోదావరి జిల్లా ధవళేశ్వరం గ్రామానికి చెందిన సరేళ్ళ సంజయ్ రాజు గా గుర్తించారు. అతనిని అదుపులోకి తీసుకుని రిమాండ్ కు తరలించారు.

# విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదే

## - చేవెళ్ల ఎమ్మెల్యే "కాలే యాదయ్య"

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

నవాబ్ పేట్ మండల కేంద్రంలోని లింగంపల్లి లక్ష్మారెడ్డి గార్డెన్స్ లో నవాబ్ పేట్ మండలానికి సంభందించిన ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించిన స్థానిక శాసనసభ్యులు " కాలే యాదయ్య" ..ముందుగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి ఉపాధ్యాయులు, నాయకులతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత గురువులందరిదన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులను విద్యా, నైతిక విలువలు చెప్పి మంచి పౌరులుగా తీర్చిదిద్దుతున్నారన్నారు. ప్రతి గురువు బాధ్యతతో పని చేయాలని సూచించారు.

అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం చేసి, బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# మాజీ ఎంపీ రంజిత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన

## చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య

## తాండూర్ శాసనసభ్యులు బుయ్యని మనోహర్ రెడ్డి

**నీలగిరి వార్తా వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

చేవెళ్ల మాజీ ఎంపీ "గడ్డం రంజిత్ రెడ్డి" జన్మదినం సందర్భంగా... హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన చేవెళ్ల శాసనసభ్యులు "కాలే యాదయ్య" తాండూర్ ఎమ్మెల్యే "బుయ్యని మనోహర్ రెడ్డి" . ఈ కార్యక్రమంలో . పిల్లారం మైపాల్ రెడ్డి , ఎల్లకొండ మాజీ సర్పంచ్ రావు గారి వెంకటరెడ్డి , చిట్టి గిద్ద మాజీ ఎంపీటీసీ మహమ్మద్ ఇక్బాల్ , దాతపు మాజీ సర్పంచ్ బలవంత్ రెడ్డి , మాదిరెడ్డిపల్లి ప్రభాకర్ , చిట్టెపు మల్లారెడ్డి ,వారితో పాటు ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పంట హామీ పై రైతులకు రుణాలు మంజూరు చేయాలి

## ఏపీ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి రెడ్డిపల్లి

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**



పంట హామీపై రైతులకు కౌలుదారులకు రుణాలు మంజూరు చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డిపల్లి అప్పలరాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం మీడియాతో సమావేశమైన కార్మిక, కర్షక నాయకుడు రెడ్డిపల్లి మాట్లాడుతూ ఆర్.బి.ఐ నిబంధనలకు విరుద్ధంగా రాష్ట్రస్థాయి బ్యాంకర్స్ కమిటీ రూపొందించిన "స్టాండర్డ్ ఆపరేషన్ ప్రొసీజర్ "ను రద్దు చేయాలని, 'రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా" నిబంధనల ప్రకారం రైతాంగానికి, కౌలుదారులకు పంట రుణాలు ఇవ్వటానికి ఆటంకంగా ఉన్న" స్టాండర్డ్ ఆపరేషన్ ప్రొసీజర్" ను రద్దు చేయాలని, పంట హామీపై రైతులకు రుణాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రస్థాయి బ్యాంకర్స్ కమిటీ రైతులకు పంట రుణాలు ఇవ్వాలంటే ఎటువంటి బకాయిలు ఉండకూడదనే నిబంధనలతో" "స్టాండర్డ్ ఆపరేషన్ ప్రొసీజర్" ను తయారుచేసి బ్యాంకులకు పంపించడంతో రైతులకు పంట రుణాలు అందడం లేదన్నారు. ఒకవైపు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిబంధనల ప్రకారం రూ.2 లక్షల వరకు ఎటువంటి హామీ లేకుండానే పంట రుణాలు తీసుకోవచ్చని ఆదేశాలు జారీ చేస్తే ఆ ఆదేశాలను రాష్ట్ర స్థాయి బ్యాంకర్స్ కమిటీ తుంగలో తొక్కిందన్నారు. రైతులు పంట రుణాల కోసం బ్యాంకులకు వెళితే మెట్లు కూడా ఎక్కనివ్వకుండా గెంటి వేయడం వంటి దుర్మార్గ చర్యలకు బ్యాంకర్లు తలపడుతున్నారని తెలిపారు. రైతులందరికీ రుణాలు ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం మొసలి కన్నీరు కార్చడం ఎవరిని మభ్యపెట్టడానికి అని ప్రశ్నించారు. భూ యజమానులు తీసుకున్న రుణానికి రైతులను బలి చేయడం సరికాదన్నారు. భూ యజమానులు తీసుకున్న రుణాలతో సంబంధం లేకుండానే " స్కేల్ ఆఫ్ ఫైనాన్స్" ప్రకారం పంట హామీపై రుణాలు అందించాలని కోరారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు లేకపోవడం చేత యూరియా బస్తాలు కూడా ఇవ్వటం లేదని, వారు ఆవేదన చెందుతున్నారని తెలిపారు. ప్రస్తుతంజరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో రైతులు / కౌలుదారులు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించాలని, ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు "సమగ్రమైన నూతన చట్టం" తీసుకు తీసుకొచ్చి రైతులకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# వికారాబాద్ జిల్లా లో ఈవీఎం గోడౌన్ ను పరిశీలించిన

## రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

**నీలగిరి వార్తా వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

గురు వారము రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి జిల్లా కల్లెక్టరేట్ కార్యాలయానికి చేరుకున్నందున పూల మొక్క అందజేసి స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్. ముందుగా పోలీస్ వారి చే గౌరవ వందనం స్వీకరించారు . అనంతరము జిల్లా కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణ లో గల ఈవీఎం గోడౌన్ ను కలెక్టర్ ప్రతీక్ జైన్ , జిల్లా ఎస్పి నారాయణ రెడ్డి , అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ ల తో కలిసి పరిశీలించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోడౌన్ సీల్ ను తెరిచారు. ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్ లు, ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన గదులను క్షుణ్ణంగా పరిశీలించారు. సీసీ కెమెరాల పనితీరును తనిఖీ చేశారు.

ఈవీఎంల భద్రత విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అయన సూచించారు.

సంబంధిత రిజిస్టర్ లను పరిశీలించి సంతకాలు చేశారు. ఈ సందర్భంగా వివిధ రాజకీయ పార్టీల వారితో మాట్లాడారు. బి ఎల్ ఓ ల పేర్లు ఇచ్చారా?, ఓటరు జాబితా పూర్తి అయినదా పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమములో తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, డి ఆర్ ఓ మంగీ లాల్ ,ఆర్ డి ఓ వాసు చంద్ర, తహసిల్దార్ లక్ష్మి నారాయణ ,ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు నెమత్ హాలీ, వివిధ రాజకీయ పార్టీల ప్రజాప్రతి నిధులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.



# జిల్లా సర్వే నివేదిక రిపోర్ట్ సంబంధిత శాఖ ల సమన్వయంతో రిపోర్ట్ తయారు చెయ్యాలి

## - జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి .**

గురువారం మినీ వీడియో కాన్ఫరెన్సు హాలు నందు సంబంధింత శాఖ ల అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా లో చిన్న తరహ ఖనిజాలు మరియు ఇసుక పర్యావరణ అనుమతి ఇవ్వటం కోసము సుప్రీం కోర్ట్ ఆర్డర్స్ మేరకు మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్ మెంట్ కేంద్ర అటవీ శాఖ వాతావరణమంత్రిత్వ శాఖ వారు పర్యావరణ అనుమతులు ఇచ్చే ముందు జిల్లా సర్వే నివేదికనుసమర్పించాలని తెలిపారు. ఈ జిల్లా సర్వే నివేదికను ఆదారంగా చేసుకొని స్టేట్ ఇన్వెస్ట్మెంట్ ఇంపాక్ట్ అసెస్మెంట్ అథారిటీ వారు పర్యావరణ అనుమతులను జారి చేస్తారని తెలిపారు.

సంబంధిత శాఖల జిల్లా అధికారులు తమ శాఖలకు సంబంధించిన సమాచారాన్ని నిర్ణీత గడువులోపు సమర్పించాలని ఆదేశించారు. ఆ సమాచారాన్ని క్రోడీకరించి జిల్లా సర్వే నివేదికను రాష్ట్ర కాలుష్య మండలికి అందజేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్ డి ఓ వాసు చంద్ర, జిల్లా మైనింగ్ శాఖ ఏ. డీ. సత్యనారాయణ, ఇరిగేషన్ ఎస్ ఇ సీతారం,. ఇ ఇ పి ఆర్ ఉమేష్ కుమార్,గ్రౌండ్ వాటర్ రవి, టి జి ఎం డి సి శ్రీకాంత్ ఆర్ అండ్ బి శ్రీధర్ రెడ్డి, సి పి ఓ వెంకటేశ్వర్లు సత్యనారాయణ రెడ్డి,,తదితరులు పాల్గొన్నారు.




# కాలిబాటల ద్వారా సుడి దోమ నివారణ

## వ్యవసాయ అధికారిని కృష్ణవేణి

**చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి**

ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో వరి పంటపై సుడిదోము ఆశించి నష్టం కలుగ చేస్తుందని మండల వ్యవసాయ అధికారిని కృష్ణవేణి తెలిపారు. గురువారం ఆమె మండలంలోని సుడిదోమ సోకిన పంట పొలాలను పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ వరి పంటలో మచ్చలు అడుగున నీటిమట్టంపై ఉండి దుబ్బుల నుండి రసాన్ని పిల్చటం వలన పైరు సుడులు, సుడులుగా ఎండిపోతుందన్నారు. పైరు మొదలు పసుపురంగులోకి మారి ఉదృతి ఎక్కువైన కొద్ది ఎండిపోవటం జరుగుతుందన్నారు.

ఈ పురుగు ఉదృతిని నివారించుటకు ప్రతి రెండు మీటర్లకు 20 సెంటీమీటర్ల కాలిబాటలు వదలాలన్నారు. పొలంలో నీటిని తీసివేసి సాయంత్రం సమయంలో మందు పిచికారి చేయడం వలన పురుగును నివారించవచ్చు అన్నారు. పొలంలో నీరు నిలవలేకుండా ఎప్పటికప్పుడు పొలం నుండి నీరు తీసివేసి, పొలాన్ని అడపా దడప ఆరబెట్టాలన్నారు. సిఫారసు చేసిన మోతాదులో మాత్రమే నత్రజని ఎరువులు వాడాలనీ . దోమ ఉద్నతి ప్రారంభదశలో ఉన్నప్పుడు ఎసిఫేట్ 75 %ంజూ% ఎకరాకు 300 గ్రాములు, ఇమిడాక్లోప్రిడ్ ం ఎథి ప్రోల్ 60 ఎన్ జి మరియు 50 గ్రాములు వాడి నియంత్రించవచ్చున్నారు .దోమ ఉధ్యత ఎక్కువగా ఉన్నాప్పుడు పైమెట్రోజైన్ 50 ఎంజి 120 గ్రామ.. డైనో టెఫ్యురాన్ 20 ఎస్సీ 80 గ్రాములు లేదు ట్రైట్లు మీచీ పైరియు 10. 96 మిల్లీలీటర్లు,ఎకరాకు పిచికారి చేయడం ద్వారా దోమ ఉదృతిని నియంత్రించవచ్చనీ. ప్రకృతి వ్యవసాయం చేసే రైతులు తూటికాడ రసాన్ని పిచ్చిగారి చేయడం ద్వారా సుడిదోమ ఉధృతిని నివారించవచ్చు అన్నారు.



# రైతుల సంక్షేమం కోసం రూ.రెండు కోట్ల విరాళం

## లక్ష మంది రైతులకు ఒక్కొక్కరికి ఒక్కో యూరియా బస్తా పంపిణీ

## తన సేవా గుణాన్ని చాటుకున్న మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల

**(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)**

మిర్యాలగూడ నియోజకవర్గంలోని సుమారు లక్ష మంది రైతులకు ఒక్కొక్కరికి ఒక్కో యూరియా బస్తా చొప్పున అందించాలని కోరుతూ ఈ రోజు హైదరాబాద్ లో సీఎం రేవంత్ రెడ్డి ని తన కుటుంబసభ్యులతో కలిసి రెండు కోట్ల రూపాయల చెక్కును అందజేశారు. ఇటీవల ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి తనయుడు సాయి ప్రసన్నకుమార్ రెడ్డి వివాహం జరిగింది. అయితే మిర్యాలగూడలో భారీగా రిసెప్షన్ ఏర్పాటు చేసి సీఎం రేవంత్ రెడ్డి ని ఆహ్వానించడంతో పాటు నియోజకవర్గ ప్రజలందరినీ పిలిచి విందు భోజనం ఏర్పాటు చేయాలని సంకల్పించారు. కాగా సీఎం రేవంత్ రెడ్డి బిజీగా ఉండి సమయం ఇవ్వకపోవడంతో రిసెప్షన్ నిర్వహించలేదు. అయితే తన తనయుడి రిసెప్షన్ కోసం ఉంచిన రెండు కోట్ల రూపాయలను రైతుల సంక్షేమం కోసం వెచ్చించాలని కోరుతూ సీఎం రేవంత్ రెడ్డికి చెక్కును అందజేశారు. సీఎం రేవంత్ రెడ్డి ని కలిసి చెక్కు అందజేసిన వారిలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాధవి దంపతులు, సాయి ప్రసన్నకుమార్ వెన్నెల దంపతులు, చిన్న కుమారుడు ఈశ్వర్ రెడ్డి ఉన్నారు.



# రక్త ధానం ప్రాణ ధానంతో సమానం

## - బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు రమేష్ కుమార్

**తాండూరు, సెప్టెంబర్ 18 :**

రక్త ధానం ప్రాణ ధానంతో సమానమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు రమేష్ కుమార్ అన్నారు. ప్రధానీ నరేంద్ర మోడీ 75 వ జన్మదినం సందర్భంగా గురువారం తాండూర్ పట్టణంలోని తులసి గార్డెన్లో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా యు రమేష్ కుమార్ మాట్లాడుతూ దేశ ప్రధాని మోడీ జన్మదిన సందర్భంగా 75 మంది యూవత రక్త ధానం చేయడం అభినందనీయం అన్నారు. విశ్వహిందూ పరిషత్ సీనియర్ సుభాన్ రెడ్డి ,జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ ముదిరాజ్ అసెంబ్లీ కన్వీనర్ రజనీకాంత్ మాజీ కౌన్సిలర్ సాహస శ్రీలత, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు గోపి శ్రీహరి తాండూర్ బిజెపి పట్టణ శాఖ అధ్యక్షులు నాగారం మల్లేశం బషీరాబాద్ అధ్యక్షులు జగన్ ముదిరాజ్, పెద్దమొలి మండల అధ్యక్షులు వీరేందర్, తాండూర్ మండల్ ప్రధాన కార్యదర్శి మఠం మల్లు, జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు శ్రీకాంత్ బండారి జగదీష్ యాదవ్, దోమ కృష్ణ, చిదిరి కిరణ్, ముదిరాజ్ ప్రకాష్ ,మిట్టి శ్రీనివాస్ ,చందు ,రఘు ముదిరాజ్, శివాజీ ఠాకూర్ ,ప్రభాకర్ గౌడ్, సాయిలు ,బబ్లు, బసవరాజ్, యువకులు నరేంద్ర మోడీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# బియ్యం డెలివరీలను వేగవంతం చేయాలి

## రెవెన్యూ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

యాసంగి 2024-25 సీజన్‌కు సంబంధించి బకాయిలో ఉన్న కస్టమ్ మిల్లింగ్ బియ్యం (సీఎంఆర్)ను మిల్లర్లు తక్షణమే పూర్తిగా అందజేయాలని, అలాగే ఖరీఫ్ రబీ సీజన్లకు సంబంధించిన బియ్యం డెలివరీలను వేగవంతం చేయాలని రెవిన్యూ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ రైస్ మిల్లర్లను ఆదేశించారు.

గురువారం తన చాంబర్‌లో నిర్వహించిన రైస్ మిల్లర్ల జిల్లా సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, మిల్లర్లు తమ మిల్లు సామర్థ్యం మేరకు సీఎంఆర్ బియ్యాన్ని ఎఫ్‌సీఐకి సమయానికి అందజేయాలని కోరారు. అలాగే మిల్లర్లు తమకు అప్పగించిన ధాన్యం పరిమాణానికి తగినట్టుగా బియ్యం సరఫరా చేసుకోవాలని, తమ బాధ్యతగా భావించాలని ఆయన మిల్లర్లకు సూచించారు. బ్యాంకు గ్యారంటీ లేకుండా ప్యాడి ఇవ్వడానికి వీలు లేదని, తప్పనిసరిగా బ్యాంక్ గ్యారంటీ ఉండాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా, గ్యాప్ ఎక్కడ కూడా లేకుండా చూడాలన్నారు. ఎఫ్‌సీఐ అధికారులు డెలివరీలకు అనుగుణంగా తగిన సంఖ్యలో గోదాములను ఏర్పాటు చేసి, జిల్లా యంత్రాంగానికి పూర్తి సహకారం అందించాలని పేర్కొన్నారు. గోదాముల్లో సరైన తరలింపు కోసం తగినంత మంది హమాలీలు ఏర్పాటు చేసుకోవాలని అధికారులను ఆయన కోరారు. జిల్లాలో స్థల కొరత ఉండకుండా గోదామును ప్రత్యామ్నాయంగా వినియోగించేందుకు ఎఫ్‌సీఐ చర్యలు తీసుకోవాలని, అలాగే బియ్యం నిల్వ మరియు రవాణా సులభతరం చేసేందుకు రైల్వే వ్యాగన్ ల కేటాయింపు పెంచాలని సూచించారు.

ఈ సమావేశంలో ,జిల్లా పౌర సరఫరాల మేనేజర్ మోహన్ కృష్ణ, జిల్లా పౌర సరఫరాల అధికారి సుదర్శన్ ,శ్రీనివాస్ గుప్తా, శ్రీధర్ రెడ్డి, రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయులకు ఘన సన్మానం

## అజ్ఞానాంధకారాన్ని తొలగించి, జ్ఞాన జ్యోతిని వెలిగించేది గురువు

## ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని వాసవి కళ్యాణ మండపంలో దేవరకొండ నియోజక వర్గంలోని లిమండల ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ప్రధానోత్సవ సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు పిల్లల భవిష్యత్తుకు పునాదులు వేసి, ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతారని తెలిపారు. ఉపాధ్యాయ వృత్తి కేవలం ఉద్యోగం మాత్రమే కాదని, అది సమాజానికి చేసే ఒక గొప్ప సేవ అని ఆయన కొనియాడారు. ఉపాధ్యాయులు మరింత అంకితభావంతో పనిచేసి విద్యార్థులను గొప్ప పౌరులుగా తీర్చిదిద్దాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించడం తనకు ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి, ఉపాధ్యాయుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా మండలంలోని ఉపాధ్యాయులలో నూతన ఉత్సాహాన్ని నింపింది అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి విద్యార్థి ప్రపంచంతో పోటీ పడేలా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్



రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మిస్తోంది అని అన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా ఈ ఒక్క సంవత్సరంలో లక్ష మంది విద్యార్థులు కొత్తగా అడ్మిషన్లు తీసుకున్నాం. ఉత్తమ ఉపాధ్యాయులకు జ్ఞాపికలు, శాలువాలు అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యునూస్, మాజీ ఎంపీపీ బిక్కు నాయక్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్, తహశీల్దార్ మధుసూదన్ రెడ్డి, ఎంపీడీవో లు డానియల్, వెంకటయ్య, చంద్రమౌళి, ఎంఈవో లు మాత్రు నాయక్, నాగేశ్వర్ రావు, గోప్య నాయక్, నర్సింహ, శ్రీనివాస్, అంజయ్య, వెంకటయ్య, బ్రహ్మచారి, అవార్డు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# క్యాంపు కార్యాలయం ప్రభుత్వ భవనం - ప్రోటోకాల్ తప్పనిసరిగా పాటించాలి

### మీడియా సమావేశంలో మాట్లాడిన కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలి, మాజి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**




సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చిత్రపటాలను తప్పనిసరిగా ఉంచాలని సూర్యాపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలి, మాజి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ అన్నారు. గురువారం వారు జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో డిసిసి ప్రధాన కార్యదర్శి పోలగాని బాలు గౌడ్, ఐ ఎన్ టియుసి పట్టణ అధ్యక్షులు రెబల్ శ్రీను తో కలిసి వారు మాట్లాడుతూ క్యాంపు కార్యాలయం అనేది ప్రభుత్వం ఎమ్మెల్యేల కోసం కట్టించిన కార్యాలయం అని అది మాజీ మంత్రి శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి ప్రైవేట్ ఆస్తి కాదని వారు అన్నారు. కాబట్టి క్యాంపు కార్యాలయంలో తప్పనిసరిగా ప్రోటోకాల్ పాటించాలని సీఎం రేవంత్ రెడ్డి మరియు జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చిత్రపటాలను తప్పనిసరిగా ఉంచాలని వారు తెలిపారు. సీఎం, మంత్రి చిత్రపటాలు క్యాంప్ కార్యాలయం లో లేవని తమకు ప్రజల నుండి ఫిర్యాదు వచ్చిన సందర్భంగా తాము బుధవారం నాడు ప్రింట్ ఎలక్ట్రాన్ మీడియా విలేకరుల సమక్షంలో క్యాంప్ కార్యాలయానికి వెళ్లి సీఎం మరియు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చిత్రపటాలు ఉంచడం జరిగిందని, వాటిని తొలగించినట్లయితే తిరిగి పెట్టడం జరుగుతుందని వారు తెలిపారు. సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగే రేషన్ కార్డుల పంపిణి ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ కార్యక్రమాలలో అక్కడ ఏర్పాటు చేసే ఫ్లెక్సీలలో సీఎం, మంత్రి పాటు ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి ఫోటో కూడా ఉంచడం జరుగుతుందని, ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ అయినప్పటికీ తమ ప్రభుత్వం ప్రోటోకాల్ పాటించడం జరుగుతుందని, కాబట్టి ఎమ్మెల్యే కూడా ప్రభుత్వ కార్యాలయం అయినటువంటి క్యాంపు కార్యాలయంలో ప్రోటోకాల్ పాటించాలని వారు తెలిపారు. కొందరు బిఆర్ ఎస్ నాయకులు క్యాంపు కార్యాలయాన్ని జగదీష్ రెడ్డి ప్రైవేట్ ఆస్తిగా పేర్కొనడాన్ని వాళ్లు తప్పు పెట్టారు. క్యాంపు కార్యాలయం ప్రభుత్వ భవనమని, ఎమ్మెల్యేగా ఎవరు గెలిస్తే వారికి ఆ భవనం కేటాయించడం జరుగుతుందని వారు అన్నారు. క్యాంపు కార్యాలయంలోకి తమ నాయకులు ప్రశాంతంగా వెళ్లి ఫోటోలు పెట్టి, బయటికి వెళ్ళారని, అందుకు మీడియానే సాక్ష్యమని వారు తెలిపారు. కావాలని కొందరు బిఆర్ ఎస్ నాయకులు తాము బెదిరించినట్లు కుర్చీలు కింద పడేసినట్లు పుస్తకాలు పడేసినట్లు ప్రచారం చేస్తున్నారని, ఆ సమయంలో మీడియా అక్కడే ఉందని వారు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, గత పదేళ్ల కాలంలో సూర్యాపేటలో ప్లాస్టిక్ ప్లేట్లు, కవర్లు అమ్మి ఎవరు సంపాదించి పట్టణాన్ని కలుషితం చేశారో, వికలాంగులకు వచ్చిన ఆటోలు అమ్ముకొని ఎవరు బాగుపడ్డారు, మూడంతస్తుల భవనాలు ఎవరు కట్టుకున్నారో ప్రజలకు తెలుసని వారు తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు రుద్రంగి రవి, నాగుల వాసు, ఆలేటి మాణిక్యం, గడ్డం వెంకన్న, సిరివెళ్ల శభరి, గండూరి రమేష్, కోల నాగరాజు, బొజ్జ సంజయ్, సిద్దిక్, సృజన్ తదితరులు పాల్గొన్నారు

# లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ఆధ్వర్యంలో మోటివేషన్

### లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ప్రెసిడెంట్ నల్లమాద నారాయణ రెడ్డి

**దేవరకొండ నీలగిరి వార్త**

సమాజంలో పోటీ ప్రపంచాన్ని ఎదుర్కోవడం కోసం మోటివేషన్ స్పీచ్ ఎంతో దోహదం చేస్తుందని లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ప్రెసిడెంట్ నల్ల మాద నారాయణరెడ్డి అన్నారు. గురువారం యువ వికాసంలో భాగంగా లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఎం కె ఆర్ డిగ్రీ కళాశాలలో నల్ల మాద నారాయణరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి లయన్ మదన్మోహన్ రేపాల డిస్టిక్ గవర్నర్ మరియు మోటివేషన్ స్పీకర్ డాక్టర్ లయన్ ఝాన్సీ రాణి పసర్లపూడి ముఖ్యఅతిథిగా విచ్చేసి లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ప్రెసిడెంట్ లయన్ నల్లమాద నారాయణరెడ్డి, ఆధ్వర్యంలో 400 మందికి గాను మోటివేషన్ స్పీచ్ చెప్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డిస్టిక్ గవర్నర్ లయన్ మదన్మోహన్ రేపాల ప్రధాన కార్యదర్శి లకుమారపు మల్లయ్య, కోశాధికారి కొండూరు ఆంజనేయులు , జెడ్ సి వనం శ్రీనివాసులు , ఎం జె ఎఫ్ లయన్ గాజుల రాజేష్ , పీఎంజేఎఫ్ శ్రీనివాస్ ఎర్రమద ,నాతోపాటు గర్ల్స్ కాలేజ్ చాలా ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఎం కె ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రవి, సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్. రాము చౌహన్ , నీల బుచ్చయ్య ,జైపాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బలరాం యాదవ్,లు పాల్గొన్నారు.




# కళాకారులను విద్యార్థులను అభినందించి సన్మానించిన చిలుకూరి కేశవాచారి

**దేవరకొండ నీలగిరి వార్త**



దేవరకొండ పట్టణానికి చెందిన చిలుకూరి కేశవాచారి వృత్తిరీత్యా స్వర్ణకారులు ప్రవృత్తి మాత్రం కవిత్వం పద్య గద్య రచనలు చేస్తూ చరిత్ర పుస్తకాలను ఆవిష్కరింపడం జరిగినది పద్యం అనిన చాలా ఇష్టం వీరు పదవ తరగతి నుండే పద్యాలు వ్రాసేవారు దేవరకొండ నియోజకవర్గంలో తన తోటి విశ్వకర్మ లు ప్రతిభ కనబరిచిన కళాకారులకు పదవ తరగతిలో అధిక మార్కులు సంపాదించిన విద్యార్థులకు తన సొంత ఖర్చులతో ఈ సేవా కార్యక్రమ మును నిర్వహిస్తూ ప్రోత్సహిస్తూ వస్తున్నారు. ఈనెల సెప్టెంబర్ 17 న స్థానిక విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో 34వ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవము జరిగిన సందర్భంలో ఆరుగురు కళాకారులకు, ఒక విద్యార్థికి శాలువాలతో సన్మానించి జ్ఞాపికలు అందజేసినారు .చిత్ర లేఖనము, చిత్ర పరిశ్రమ రంగంలో ప్రావీణ్యులవుతున్న భరద్వాజ్ చేపూరి కి, పురోహిత దారు శిల్ప రంగంలో శ్రీరామోజు రామకృష్ణ చారి కి, పౌరాణిక నాటక బుర్రకథ రంగాలలోనూ బాణాల రంగాచారి కి, వీరితోపాటు ఇట్టి రంగాలలో మల్లోజు ఆచారి కి , పోలేపల్లి లక్ష్మయ్య చారి కి మాల్ లో ఉచిత సేవలు అందిస్తున్న డాక్టర్ సోమయ్య కి ,10 వ తరగతిలో ప్రతిభ చూపిన చిరంజీవి కూరెళ్ళ గౌతమి కి, దేవాలయంలో ఘనంగా సన్మానించి తన తల్లి గోపమ్మ ని తన పెద్దన్న అయినా బ్రహ్మచారి ని జీవితాంతము మరిచిపోలేనని తెలిపినారు. ఇట్టి కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు చొల్లేటి భాస్కరాచారి, గౌరవాధ్యక్షులు చేపూరి జగన్ చారి, ప్రధాన కార్యదర్శి శ్రీరామోజు శ్రీనివాస చారి ,మరియు కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని యజ్ఞ మహోత్సవమును సన్మానముల ను దిగ్విజయ పరిచినారు.

# ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు భూమి పూజ

**మద్దిరాల నీలగిరి వార్త సెప్టెంబర్ 19**

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలంలో ఇందిరమ్మ ఇండ్ల కు ముగ్గు భూమి పూజ చేయడం జరిగింది మండల కేంద్రం మద్దిరాల లో పాక రమ భర్త రవి కి ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయినందున గురువారం తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు ఆదేశానుసారం ఆమంచి అనంతరామ శాస్త్రిచే ఇంటికి ముగ్గు పోసి భూమి పూజ చేసినారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మార్త కృష్ణమూర్తి హాజరైన భూమి పూజలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మద్దిరాల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నలమాస ఉపేందర్ గౌడ్ మండల ప్రధాన కార్యదర్శి కొసనబోయిన లింగయ్య యాదవ్ మండల ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు సుల్తాన్ నరేష్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు భాష బోయిన నాగయ్య ముదిరాజ్ రాంపాక వెంకన్న మల్లారపు వెంకన్న రాంపాక ఉప్పలయ్య రాంపాక వెంకన్న రాంపాక బాబు మద్దిరాల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కసనబోయిన లింగమూర్తి ఇంటి నిర్మాణ మేస్త్రి శ్రీను మండల నాయకులు గ్రామ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా హిందీ భాషా దినోత్సవం

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

సూర్యాపేట పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఆవరణలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు హిందీ దినోత్సవాన్ని హిందీ పండితులు గుంటి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు హిందీని ఇంటర్ మీడియట్ లో కూడా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎఎమ్ వొ అకడెమిక్ మానటరింగ్ ఆఫీసర్ దేవరశెట్టి జనార్ధన్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రతి హిందీ ఉపాధ్యాయులు హిందీ దివస్ ను జరుపుకోవాలని కోరారు. ఈ సందర్భంగా హిందీ టి ఎల్ ఎమ్ ను ప్రారంభించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంద్రయ్య మాట్లాడుతూ హిందీ ని నేర్చుకొని భారతదేశం మొత్తం తిరగవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో హిందీ ఉపాధ్యాయులు సత్యనారాయణ ను శాలువాలతో సన్మానించారు. వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు సుంకరి లింగమూర్తి, శ్రీశైలం, పద్మావతి, చామ కూరి పద్మ, కృష్ణా రెడ్డి, నాగమ్మ, హరిత, పద్మ, సువర్ణ పాల్గొన్నారు.




# లయన్స్ క్లబ్ ఆఫ్ పీఏ పల్లి నూతన ప్రమాణస్వీకారం

**దేవరకొండ నీలగిరి వార్త**

గ్రామీణ ప్రాంతాలలో విస్తృతమైనటువంటి విద్యా వైద్య ఆరోగ్య సేవా కార్యక్రమాలను విస్తరించడం కోసం పీఏ పల్లిలో నూతనంగా లయన్స్ క్లబ్ ఆఫ్ పీఏ పల్లి ప్రమాణ స్వీకారోత్సవం జరిగింది. లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ గత సంవత్సర కాలం నుండి నూతన క్లబ్ ను ఏర్పాటు చేయాలని తలంచి 2025 26 సంవత్సరానికి గాను పీఏ పల్లి లైన్స్ లయన్స్ క్లబ్ నూతన పి ఎస్ టి లు మరియు సభ్యుల ప్రమాణస్వీకారం గురువారం పీఏ పల్లి లో జరిగింది. ఈ కార్యక్రమానికి డిస్టిక్ గవర్నర్ లయన్ మదన్మోహన్ రేపాల ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రమాణ స్వీకారం చేయించారు ఈ సందర్భంగా ఫాస్ట్ ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ ,ప్రెసిడెంట్ నల్లమాద నారాయణరెడ్డి ఎం జె ఎఫ్ గాజుల రాజేష్ ఫాస్ట్ గవర్నర్ యానాల ప్రభాకర్ రెడ్డి , సభ్యులకు కృషి ఎంతగానో ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలునాయక్ హాజరై మాట్లాడుతూ లయన్స్ క్లబ్బులు గ్రామీణ ప్రాంతాలలో చేస్తున్నటువంటి సేవలు ఎంతో ప్రాధాన్యత సంచరించుకుందని తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా లయన్స్ క్లబ్ పిఏ పల్లి అధ్యక్షులుగా ముచ్చర్ల ఏడుకొండల యాదవ్ ప్రధాన కార్యదర్శిగా మార్కండేయ, కోశాధికారిగా వెంకట్ రెడ్డి, తోపాటు పూర్తి స్థాయిలో 32 మందితో క్లబ్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్ సి వనం శ్రీనివాసులు, లయన్స్ క్లబ్ దేవరకొండ సెక్రెటరీ లకుమారపు మల్లయ్య చీదర్ల వెంకటేశ్వర్లు, ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్. రాము చౌహన్,ఎల్ఐసి రిటైర్డ్ రాధాకృష్ణ, లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర దేవరకొండ ప్రెసిడెంట్ ఇడం రాములు రఘు రాములు, డాక్టర్ పి .జె .శాంసన్ , చేపూరి భీష్మాచారి, పగిడిమర్రి శ్రీనివాసులు, నల్లగా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ పీఏ పల్లి ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు విద్యార్థులకు ఉద్యోగులకు ఘన సన్మానం అందించి జ్ఞాపకాలు అందించారు.



# తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాల బతుకమ్మ పాటల పుస్తక ఆవిష్కరణ

### శ్రీ వాసవి సేవాసమితి ఆధ్వర్యంలో బతుకమ్మ పాటల ముద్రణ

### మినీ ట్యాంక్ బండ్ పై శ్రీ వాసవి సేవాసమితి సభ్యుల ఆధ్వర్యంలో పుస్తకాల ఆవిష్కరణ

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**



తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే అతి పెద్దపండుగ బతుకమ్మ పండుగ అని శ్రీ వాసవి సేవాసమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బచ్చు పురుషోత్తం తెలిపారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మినీ ట్యాంక్ బండ్ పై శ్రీ వాసవి సేవాసమితిజిల్లా గౌరవ అధ్యక్షులు ఈగ దయాకర్ గుప్తా,సభ్యులతో కలిసి నూతనంగా తయారు చేయించిన బతుకమ్మ పాటల పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ గత 9 సంవత్సరముల క్రితం వనపర్తికి చెందిన పూరి సురేష్ శెట్టి స్థాపించిన శ్రీ వాసవి సేవాసమితి అనే స్వచ్ఛంద సంస్థ సూర్యాపేట జిల్లా కేంద్రంలో మొట్ట మొదటగా నూతనముగా ఏర్పాటు చేసి మొట్ట మొదటి కార్యక్రమం గా ఆధ్యాత్మిక సేవా కార్య క్రమం తీసుకొని భక్తుల సహకారంతో 1000 పుస్తకాలు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. శ్రీ వాసవి సేవాసమితి ద్వారా ముమ్ముందు ఎన్నో సామాజిక,ఆధ్యాత్మిక కార్యక్రమాలు నేటి పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంతో నిరంతరం నిర్వహించనున్నట్లు తెలిపారు. సమాజ సేవ లో పాల్గొనే ఆసక్తి గల ఉత్సాహవంతులు సభ్యులుగా చేరవచ్చు అని తెలిపారు. బతుకమ్మ పుస్తకాలు కావలసిన వారు శ్రీ వాసవి సేవాసమితి సభ్యులను సంప్రదించాలన్నారు. ఈ పుస్తక రూప కల్పనకు సహరించిన మిత్రులకు శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు తెలిపారు. గౌరవ అధ్యక్షులు ఈగ దయాకర్ గుప్తా మాట్లాడుతూ శ్రీ వాసవి సేవాసమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షులుగా నియమింపబడిన బచ్చు పురుషోత్తం అభినందనలు తెలిపారు . బతుకమ్మ పండుగ సందర్భంగా ఆడపడుచులకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అధ్యక్షులుగా అందరి సభ్యుల సహకారంతో మంచి ఆధ్యాత్మిక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించి అందరి మన్ననలు పొందాలన్నారు. ప్రతి ఒక్కరి ఇంటిలో బతుకమ్మ పాటలు ఉండాలి అని మొదటగా ఈ కార్యక్రమం ఎంచుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి సేవాసమితి సభ్యులు మిరియాల సుధాకర్, గజ్జల రవీందర్, రాచకొండ శ్రీనివాస్, కొండ అనిల్ కుమార్, మహంకాళి ప్రణీత్, సోమ ప్రవీణ్ కుమార్, వీరవెల్లి విజయ్, సోమ సుమన్, ఈగ విజయలక్ష్మి, దేవరశెట్టి ఉమారాణి, చల్లా భారతి, నీలా ఉమారాణి, వీరవెల్లి ఉమ, బజ్జూరు శ్రీనివాస్, గుండా పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మద్దిరాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

మద్దిరాల నీలగిరి వార్త సెప్టెంబర్ 19

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది మద్దిరాల మండల పరిధిలోని ముకుందాపురం గ్రామంలో గురువారం గ్రామ పంచాయతీ ఆఫీసులో ఈ కార్యక్రమం నిర్వహించారు మద్దిరాల లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లైన్స్ క్లబ్ సూర్యాపేట కంటి ఆసుపత్రి సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో అత్యధిక ప్రజలు పాల్గొని కంటి పరీక్షలు చేయించుకోవడం జరిగినది అవసరం ఉన్నవారికి కంటి అద్దాలు ఇచ్చారు కంటి ఆపరేషన్ అవసరం ఉన్నవారికి ఆపరేషన్లు సిద్ధం చేయడం జరిగింది ఇట్టి ప్రారంభ కార్యక్రమంలో మద్దిరాల మండలం లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ రవీందర్ రావు ప్రధాన కార్యదర్శి రేసు వెంకన్న నెంబర్స్ మొరుగుండ్ల సోమయ్య గంగారబోయిన రాజేంద్రప్రసాద్ విజన్ టెక్నీషియన్ బంగారు స్వాతి క్యాంపు ఇన్చార్జి బాణాల వీరేంద్ర చారి ముఖ్య అతిథులుగా కుందాపురం స్పెషల్ ఆఫీసర్ వంగూరి ప్రమిత పంచాయతీ కార్యదర్శి ఎంకన్న గ్రామ సిబ్బంది ఆకుల సుధీర్ రామగిరి యాదగిరి కొత్తపల్లి హుస్సేన్ శ్రీరాములు వీరన్న వీధిలో ఉప్పలయ్య గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.




# ఉత్తమ ఉపాధ్యాయుడికి ఘన సన్మానం

## - రాజేందర్ రెడ్డి ని సన్మానించిన ఎమ్మెల్యే

డిండి దేవరకొండ నీలగిరి వార్త

ఉపాధ్యాయులను గౌరవించుకోవడం మన బాధ్యత అని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. దేవరకొండ డివిజన్ వ్యాప్తంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉత్తమ ఉపాధ్యాయులకు గురువారం దేవరకొండ పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపంలో ఘనంగా సన్మానాలను నిర్వహించారు. ఈ సందర్భంగా డిండి మండలంలోని తవకలాపూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజేందర్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించి జ్ఞాపికతో పాటు ప్రశంస పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉపాధ్యాయుడు రాజేందర్ రెడ్డి పాఠశాల విద్యార్థులను గణనీయంగా పెంచడంతోపాటు ప్రభుత్వ పాఠశాలను ప్రైవేటు పాఠశాలకు దీటుగా దాతల సహాయంతో మౌలిక సదుపాయాలను కల్పించడంలో ఆయన చేసిన కృషి వెలకట్టలేనిదని తెలిపారు. ఇలాంటి ఉపాధ్యాయులు సమాజానికి ఆదర్శంగా నిలుస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిండి ఎంఈఓ గోప్య నాయక్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# తనపై వస్తున్న తప్పుడు వార్తలను ఖండించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

## నా వ్యక్తిగత ప్రతిష్టను దెబ్బ తినే విధంగా తప్పుడు వార్తలు వస్తున్నాయి: సహించేది లేదు

## మా కుటుంబమే కాంగ్రెస్ పార్టీ నేపథ్యం.

గట్టుపల్, నీలగిరి వార్త ప్రతినిధి, సెప్టెంబర్ 18:

: ఈ మధ్యకాలంలో ఆంధ్రజ్యోతి పేపర్ ని తలపించేలా అందజ్యోతి అనే పేరుతో ప్రింట్ చేసి కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి లేదన్న రాజగోపాల్ రెడ్డి అనే శీర్షికన నేను అనని మాటలు అన్నట్లు ప్రచురించిన తప్పుడు వార్తలను తీవ్రంగా ఖండిస్తున్నానని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మండిపడ్డారు. గురువారం గుంటూరు కు పార్టీ నాయకులతో కలిసి వెళ్తుండగా మార్గమధ్యంలో చిట్యాల దగ్గర తన కాన్వాయ్ ని ఆపి మీడియాతో మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి గురించి మొట్టమొదట అసెంబ్లీలో ప్రస్తావించింది నేనే అని చెప్పారు. నాకు మంత్రి పదవి రానందుకు రేవంత్ రెడ్డి పైన, ప్రభుత్వం పైన నేను అనని మాటలను అన్నట్టు తప్పుడు కథనాలను సృష్టించి అబద్ధాలను ప్రచారం చేస్తున్నారు.నా పైన వచ్చే తప్పుడు వార్తలను అబద్దాలను తీవ్రంగా ఖండిస్తున్నా అన్నారు.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా ఒకసారి ఎంపీగా, ఒకసారి ఎమ్మెల్సీగా రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన నాకు కాంగ్రెస్ పార్టీ అమ్మ సోనియా గాంధీ, అన్న రాహుల్ గాంధీ అన్నా ఎంతో అభిమానమని చెప్పారు.దయచేసి తెలంగాణ సమాజం పుకార్లను నమ్మకండి,కాంగ్రెస్ పార్టీ శ్రేయస్సు దృష్ట్యా, కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి కొన్ని సందర్భాలలో అంతర్గతంగా బహిర్గతంగా ఈ విధంగా చేస్తే బాగుంటుంది అని కొన్ని వేదికల్లో చెప్పడం జరిగిందన్నారు.త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ విషయంలో కొంతమంది అనుకూలంగా మార్చుకున్నారని అనుమానాలు ఉన్నాయి. భూ నిర్వాసితుల విషయంలో కూడా తగిన పరిహారం ఇచ్చి న్యాయం చేస్తే బాగుంటుంది అని నా అభిప్రాయం చెప్పానని ఈ సందర్భంగా తెలిపారు.ఈరోజు నేను గుంటూరు ఓ ప్రైవేట్ కార్యక్రమానికి హాజరవ్వడానికి వెళ్తుంటే మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ని కలవడానికి వెళ్తున్నాడని పుకార్లు సృష్టిస్తున్నారనీ ఆరోపించారు.ప్రవేట్ కార్యక్రమంలో పాల్గొన్న తర్వాత %ఖ%అటు నుండి విజయవాడ వెళ్లి అమ్మవారి దర్శనం చేసుకొని వద్దామని వెళ్తున్నానని, తప్పుడు పుకార్లను ఎవరు నమ్మవద్దని తెలంగాణ ప్రజలకు తెలిపారు.



# ఘనంగా దేవరకొండలో ప్రపంచ వెదురు దినోత్సవం

## మేదర మహేంద్ర సంఘం ఆధ్వర్యంలో వెదురు దినోత్సవ వేడుకలు

## మేదరులను ఎస్టీ జాబితాలో చేర్చాలని ఎమ్మెల్యే బాలు నాయక్ వినతి

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలో మేదర మహేంద్ర సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ వెదురు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేకంగా వెదురుతో అలంకరించిన వస్తువులను వారు తయారు చేసిన వివిధ రకాల అల్లికలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూ వెదురుతో అల్లికలు చాలా ఉపయోగకరంగా ఉండేవని ప్రస్తుతం ప్లాస్టిక్ వాడకం ఎక్కువగా ఉండడంతో వీటి ఆదరణ తగ్గిందని వారన్నారు. పర్యావరణానికి ఎటువంటి ఆటకు కలిగించకుండా వెదురు అల్లికలు ఎంత దోహదపడతాయని ఆయన అన్నారు. అనంతరం దేవరకొండ మేదర మహేంద్ర సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కు కొన్ని డిమాండ్లను వినతి పత్రం ద్వారా ఆయనకు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పలువురు మాట్లాడుతూ వెదురుకు ప్రపంచంలో ఎంతో గుర్తింపు ఉందన్నారు. ప్రతీవ్యక్తి నిత్యవసరాలవలే వెదురు వస్తువులు కూడా ఎంతో అవసరం అన్నారు. ఇలాంటివి తయారు చేసే కార్మికులను ప్రతి ఒక్కరూ అభినందించాలన్నారు. అంతేకాకుండా పట్టణంలో మేదరి సంఘ భవనమును వెనుక గల ఖాళీస్థలముతో కలిపి పునఃనిర్మాణం కొరకు రూ.10 లక్షల రూపాయలు కేటాయించాలని అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి అని పారిశ్రామిక రంగాల్లో లోన్లు వృత్తి రీత్య వాహనాలు మంజూరు చేయాలి అని 5 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించి వెదురు మొక్కలను నాటుకునేందుకు భూమిని మంజూరు చేయాలి అని మేదరి జాతిని ఎస్టీ జాబితాలో చేర్చవలెనని అసెంబ్లీలో చర్చించగలనీ విద్యార్థులకు ఉన్నత విద్యా కొరకు తగిన సదుపాయాలు ఏర్పాటు చేయగలనీ వారి ప్రధాన డిమాండ్లను కోరారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు జిల్లా ప్రచార కార్యదర్శి జోర్రీగల రామకృష్ణ జిల్లా మహిళా అధ్యక్షురాలు జోర్రీగల విజయలక్ష్మి దేవరకొండ పట్టణ మేదర మహేంద్ర సంఘం సభ్యులు బొమ్మిడి వెంకటయ్య యలమల శ్రీనివాసులు యలమల శ్రీధర్ యలమల కృష్ణ శేఖర్ రెడ్డి కోటీశ్వరరావు బొమ్మరి శ్రీనివాసులు శంకర్ చంద్రశేఖర్ వినయ్ యనమల గోపీచంద్ సాయి కృష్ణ దేవేందర్ యాదయ్య వేమందర్ తదితరులు పాల్గొన్నారు.




# గురుకులం లోగోట్టు ఎవరికి ఎరుక!!!

## గురుకులం లో అసలు ఏం జరుగుతోంది!??

## 9వ తరగతి విద్యార్థినికి విద్యుత్ షాక్.

## తృటిలో తప్పిన ప్రాణాపాయం!!?

## విలేకరులకు నో ఎంట్రీ!?

## గుట్టు చప్పుడు కాకుండా మంతనాలు!??

చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో అసలు ఏం జరుగుతుందో బయటకు తెలియడం లేదు. చుట్టూ ప్రహరీ భారీ గేటు గేటుకు తాళాలు, బయట వ్యక్తులు లోపలకు నో ఎంట్రీ, మీడియాకు సైతం లోపలికి అనుమతించని పాఠశాల యాజమాన్యం. లోపల జరుగుతున్న తంతు బయటకు పొక్కకుండా గుర్తుచేప్పుడు కాకుండా మంత్రాలు చేస్తున్నట్లు విశ్వసిన్యంగా తెలిసింది.. అనకాపల్లి జిల్లా చీడికాడ మండలంలోని కోనాం అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ఓ విద్యార్థిని బుధవారం మధ్యాహ్నం భోజన సమయంలో విద్యుత్ షాక్కు గురి కావడం ఎడమ చేయి పై కాలిపోవడం జరిగింది. విద్యార్థిని షాక్ కు గురి కావడంతో మరో ఉపాధ్యాయుని పరుగున వెళ్లి మెయిన్ ఆర్పి కర్రతో కొట్టి విద్యార్థినిని ప్రాణాపాయం నుండి తప్పించినట్లు తెలుస్తోంది. విద్యార్థినిని ఆసుపత్రికి తరలించి చికిత్స జరిపిన అనంతరం వారి కుటుంబీకులతో పంపించినట్లు తెలుస్తోంది. ఈ విషయం తెలుసుకున్న కుటుంబీకులు బంధువులు గురువారం పాఠశాలకు వచ్చి పాఠశాల ప్రిన్సిపాల్ ను నిడదీయగా అనుకోకుండా జరిగింది ఇకపై అలా జరగకుండా చర్యలు తీసుకుంటామని వారికి నచ్చజెప్పి పంపించినట్లు తెలుస్తోంది. అయితే ఈ విషయం తెలుసుకున్న విలేకరులు పాఠశాల వద్దకు వెళ్లి ప్రిన్సిపాల్ ను కలిసేందుకు ప్రయత్నించగా గేటు తలుపు తాళం తీయకపోగా విలేకరులను అనుమతించలేదంటే పరిస్థితి ఏ విధంగా ఉందో ఇట్టే అర్థమవుతుంది. ఈ పాఠశాలలో ఐదు నుండి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థినిలు విద్యాభ్యాసం చేస్తున్నారు. చుట్టూ ప్రహరీ ఉండగా, గేటుకు తాళాలు వేయడంతో అధికారులు ఎవరూ వచ్చినా గేటు వద్ద వేచి ఉండక తప్పడం లేదు. ఈ లోపల అంతా సర్దుబాటు చేసి అనంతరం తలుపులు తీరుస్తున్నారని ఆరోపణలు లేకపోలేదు. ఇదే కాకుండా పాఠశాలలో సక్రమంగా మెనూ అమలు జరగడంలేదని విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడం లేదని, వంట చేసే పరిసరాలు అన్ని అపరిశుభ్రంగా ఉంటున్నాయనే ఆరోపణలు లేకపోలేదు. ఆరోపణలు రావడం వాటిని పరిశీలించేందుకు విలేకరులు వెళ్లిన వారిని అనుమతించకపోవడంతో గురుకులంలో లోగుట్టు ఎవరికి తెలుస్తుందో అంత చిక్కడం లేదు. గురుకులాన్ని పరిశీలించేందుకు వచ్చిన అధికారులకు సైతం గేటు బయట వేచి ఉండక తప్పడం లేదంటే ఈ పాఠశాల పరిస్థితి ఏ విధంగా ఉందో ఇట్టే అర్థమవుతుంది. విద్యుత్ వైర్లు వేలాడి ఉండి విద్యార్థులకు తగులుతున్న, సంబంధిత ఉపాధ్యాయులు పట్టించుకోకపోవడం తో పాటు పాఠశాల ఆవరణలో ఉన్న సమస్యలను సైతం బయటకు పక్కనేయడం లేదని ఇది ఉపాధ్యాయుల నిర్లక్ష్యానికి నిదర్శనమని పలువురు తెలుపుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తే పాఠశాలలో లోగోట్టు బయటకు పొక్కుతుందని విద్యార్థులకు మేలు జరుగుతుందని పలువురు అభిప్రాయాలు వ్యక్తపరుస్తున్నారు.




# శాశ్వత రహదారుల కల్పనయే కూటమి లక్ష్యం

## - ఆర్టీసీ రీజియన్ చైర్మన్ దొన్నుదొర

దుంబ్రిగుడ : నీలగిరి వార్త ప్రతినిధి

డోలి మోత రహిత గ్రామాలే లక్ష్యంగా శాశ్వత రహదారుల కల్పనకు కూటమి ప్రభుత్వం లక్ష్యమని అరకు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి విజయనగరం జిల్లా ఆర్టీసీ రీజియన్ చైర్మన్ దొన్నుదొర అన్నారు. మండలంలోని గుంటసీమ రోడ్డు నుంచి తడ్డా వరకు మంజూరైన బీటీరోడ్డు నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. కూటమి శ్రేణులతో కలిసి కొబ్బరికాయను కొట్టి శంకుస్థాపన చేశారు. రూ. 2.90కోట్లతో బీటీరోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని, నాణ్యత ప్రమాణాలతో రోడ్డును నిర్మించి గిరిజనుల కాలినడక కష్టాలు తీర్చాలని అధికారులకు సూచించారు. అనంతరం ఆ గ్రామస్థులతో ఆయన మాట్లాడారు. డోలీ మోతల నివారణే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం శాశ్వత రహదారుల కల్పనకు రూ. 1000కోట్లు కేటాయించిన ఘనత కూటమికే దక్కుతోందన్నారు. గత ప్రభుత్వం గిరిజన ప్రాంత అభివృద్ధిని విస్మరించిందన్నారు. 15 నెలల కూటమి ప్రభుత్వం గిరిజన గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా కృషి చేస్తోందన్నారు. సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తున్న ఘనత కూటమికే దక్కుతుందన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల్లో భాగస్వాములై రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి దన్నుగా నివాలని ఆయన కోరారు. అరకులోయ నియోజకవర్గ మార్కె కమిటీ చైర్మన్ లక్ష్మీ, మండల అధ్యక్షుడు ఆనందరావు, పీఏసీఎస్ చైర్మన్ సుబ్బారావు, నాయకులు దన్నెరావు, సుబ్బారావు, స్వామి, భాస్కరరావు, గెన్ను, జక్కయ్య పాల్గొన్నారు.



# మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

మున్సిపల్ కార్మికులందరికీ పి.ఆర్.సి జీతాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఎ.పి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్(సిఐటియు) కొవ్వూరు కమిటీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయం నుండి పారిశుద్ధ ఇంజనీరింగ్ కార్మికులు విజయ్ విహార్ సెంటర్ మీదుగా అల్లూరి విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా యూనియన్ గౌరవ అధ్యక్షులు ఎం. సుందర్ బాబు అధ్యక్షులు భూపతి రవీంద్ర రావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉద్యోగులు ఉపాధ్యాయులతో పాటు లక్షలాదిమంది ఒప్పంద కార్మికులు 12వ పి ఆర్ సి కోసం ఎదురుచూస్తున్నారని 11వ పి ఆర్ సి గడువు పూర్తయి రెండు సంవత్సరాలు అయినప్పటికీ ఇంతవరకు 12వ పి.ఆర్.సి కమిటీని వేయలేదని ఇప్పటికైనా తెలుగుదేశం కూటమి ప్రభుత్వం 12వ పిఆర్సిని వెంటనే ఏర్పాటు చేయాలని, మున్సిపల్ కార్మికులందరికీ జీతాలు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు గత జులైలో జరిగిన సమ్మె కాలానికి జీతం చెల్లిస్తావని ప్రభుత్వం హామీ ఇచ్చి నేటికీ జీతం చెల్లించలేదన్నారు, గతంలో 17 రోజుల సమ్మె జరిగిన సందర్భంగా నాటి ప్రభుత్వం 10 సంవత్సరాలు సర్వీస్ ఉన్న వారికి రిటైర్మెంట్ చేస్తే 75 వేల రూపాయలు ఆర్థిక సహాయం క్రింద చెల్లిస్తామని, 10 కంటే ఎక్కువ సంవత్సరాలు ఉంటే ఒక్కో ఏడాదికి అదనంగా 2000 ఇస్తామని, దహన సంస్కారాలకు 15000 నుండి 20వేలకు పెంచుతావని, ఎక్స్ గ్రేషియో 5 లక్షల నుండి ఏడు లక్షలకు పెంచుతామని మున్సిపల్ పారిశుద్ధ్య మరియు ఇంజనీరింగ్ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేస్తామని, పర్మినెంట్ వారికి డిఏ బకాయిలు సరెండర్ లీవ్స్ ఎన్కాష్మెంట్ చేస్తానని వ్రాతపూర్వకంగా ఇచ్చిన హామీలకు నేటికీ జీవోలు జారీ చేయలేదన్నారు. ఇతరులు ఎవరూ చేయలేని విధులు నిర్వహిస్తున్న మున్సిపల్ పారిశుద్ధ్య ఇంజనీరింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని,మునిసిపాలిటీలలో దశాబ్దాల తరబడి పనిచేస్తున్న ఎన్.ఎం.ఆర్, బదిలీ, కోవిడ్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించకుండా వెట్టిచాకిరి చేయిస్తున్నారు. కేవలం 12000 లేదా 13వేల రూపాయలు చెల్లించి చేతులు దులిపేసుకుంటున్నారని వీరితో పాటు పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు 21 వేల రూపాయలు జీతం చెల్లిస్తూ వీరికి మాత్రం తీరని అన్యాయం చేస్తున్నారు. పట్టణాల విస్తరణ మేరకు సిబ్బంది సంఖ్యను పెంచకుండా పనిచేస్తున్న కార్మికులపై అదనపు భారం మోపుతున్నారు.మున్సిపల్ కార్మికుల ఎదుర్కొంటున్న న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని గత 14 నెలలుగా ప్రభుత్వానికి మొరపెట్టుకుంటున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని. ప్రస్తుతం దసరా, దీపావళి వంటి పండుగలు వస్తున్నాయి. ఈ సందర్భంలోనైనా మునిసిపల్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో పూజారి వాసు కారంకి దుర్గాప్రసాద్ చిట్టే బత్తుల రాజశేఖర్ చిట్టే బత్తుల రాజేంద్ర,ఎస్ రాజు, అల్లం వెంకటలక్ష్మి మీసాల వరలక్ష్మి అల్లం వాడే పూర్ణ కారంకి తిరుమల టి సాయమ్మ కళ్యాణి వీర్రాజు కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# భట్టి విక్రమార్క చొరవతో రోడ్డుకు నిధులు మంజూరు

## మధిర నియోజకవర్గంలో రోడ్డు అభివృద్ధి పనులకు శ్రీకారం

**ముదిగొండ నీలగిరి వార్త సెప్టెంబర్ 18.**

తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రత్యేక చొరవతో మధిర నియోజకవర్గంలోని ముదిగొండ మండల పరిధిలోని సీతారాంపురం నుంచి ఆరెగూడెం వెళ్లే రోడ్డుకు నిధులు మంజూరు అయ్యాయి. ఈ రోడ్డు మంజూరు సందర్భంగా సీతారాంపురంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు. ఫస్ట్ జోన్ ఇంచార్జి దేవేంద్రం, భూక్య ధర్మ, మండల పార్టీ అధ్యక్షుడు కొమినేని రమేష్, మధిర బ్లాక్ అధ్యక్షుడు కందిమల్ల వీరబాబు, గ్రామ శాఖ అధ్యక్షుడు కొత్తపల్లి ప్రసాద్, సీతారాం బూత్ అధ్యక్షుడు ఎస్.కె. గౌసిద్దీన్, మాజీ సర్పంచ్ తోట వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకుడు వట్టే వెంకటేశ్వర్లు, కొత్తపల్లి నరసింహారావు, జిల్లా శ్రీను, సోషల్ మీడియా ఇంచార్జి ఎస్.కె. మౌలానా తో పాటు సీతారాంపురం అఖిల పక్ష నాయకులు హాజరయ్యారు.
ఈ కొత్త రోడ్డు నిర్మాణం వల్ల స్థానిక ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయని, ప్రయాణ సమయం తగ్గుతుందని నాయకులు తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా ఇలాంటి అభివృద్ధి పనులు కొనసాగుతాయని వారు హామీ ఇచ్చారు.



# గోకినేపల్లిలో డి.పి.ఓ. పర్యటన

**ముదిగొండ, నీలగిరి వార్త సెప్టెంబర్ 18:**

ముదిగొండ మండలం గోకినేపల్లి గ్రామ పంచాయతీలో జిల్లా పంచాయతీ అధికారి (డి.పి.ఓ.) పర్యటించారు. గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్లు, స్వచ్ఛ భారత్ మిషన్ (ఎస్.బి.ఎం.) పనులను ఆమె పరిశీలించారు.
మండల పంచాయతీ అధికారి వాల్మీకి కిషోర్ మాట్లాడుతూ, డి.పి.ఓ. గ్రామంలోని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను, వాటి నాణ్యతను పరిశీలించారని తెలిపారు. లబ్ధిదారులతో మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్వచ్ఛ భారత్ మిషన్ కింద నిర్మించిన మరుగుదొడ్లనుఆమె పరిశీలించారు. గ్రామంలో చెత్త సేకరణ, పరిశుభ్రతపై అధికారులకు, ప్రజలకు కొన్ని సూచనలు ఇచ్చారు. ఈ పర్యటనలో మాజీ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, ఇతర అధికారులు పాల్గొన్నారు. డి.పి.ఓ. ఆదేశాల ప్రకారం, అన్ని పనులను త్వరగా పూర్తి చేసి, మంచి నాణ్యతతో చేయాలని అధికారులు చెప్పారు.




# ఆచార్య బన్న అయిలయ్యకు 'మనకాలపు జాషువా' సాహిత్య పురస్కారం

## 28న ఖమ్మంలో ప్రదానం

## జాషువా సాహిత్య వేదిక అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మువ్వా శ్రీనివాస్ రావు, పగిడిపల్లి వెంకటేశ్వర్లు



**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, సెప్టెంబర్ 18:**

ఆచార్య బన్న అయిలయ్యకు ' మనకాలపు జాషువా' సాహిత్య పురస్కారాన్ని ఈ నెల 28న అందజేయనున్నట్లు జాషువా సాహిత్య వేదిక అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మువ్వా శ్రీనివాస రావు, పగిడిపల్లి వెంకటేశ్వర్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు . ఖమ్మంలోని జెడ్పీ సమావేశం మందిరంలో 28న సాయంత్రం 6 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి గిరజా మనోహర్ బాబు, ఆచార్య వై. చిన్న అప్పయ్య, డాక్టర్ బి. రాములు, ముఖ్య అతిథులుగా హాజరు కానున్నట్లు తెలిపారు. ఇంకా ఈ సభకు కొత్తపల్లి గురుప్రసాద్, పంజాల ఐలయ్య, కిన్నెర వెంకటేశ్వర్లు, పురిమళ్ళ సునంద, డాక్టర్ బాలు నిర్మల గౌరవ అతిథులుగా హాజరు కానున్నట్లు తెలిపారు. జిల్లాలోని జాషువా అభిమానులు, కవులు, రచయితలు, కళాకారులు ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.

# ప్రక్రియ: నానీలు

రచన: కట్టెకోల చిన నరసయ్య

చరవాణి: 9951260316

1ఫోజిచ్చి
మొక్క నాటిన మంత్రి
విద్యుత్తుజి
వైర్లకడ్డమని చెట్లు నరికివేత
2అరచేతిలో
చరవాణి వైకుంఠం
పుస్తకం
పుట్టుకనే మరచినారు
3అవినీతి
ఊబిలో పాలకులు
నేపాల్ లో
తరిమి తరిమి కొట్టిన జనం
4కవులు
విప్పి చెప్పేది విమర్శ
పాలకులుజి
చెప్పకుండ చేసేది దోపిడీ
5అధికారంకు
అహంకారమొచ్చింది
మానవత్వాన్నిజి
మంటల్లో కలుపుతుంది

# ముదిగొండలో అంగన్వాడీ వర్కర్స్ జనరల్ బాడీ సమావేశం నిర్వహణ

**ముదిగొండ నీలగిరి వార్త సెప్టెంబర్ 18.**



ముదిగొండలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మండల స్థాయి జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణం వెంకటేశ్వరరావు ప్రధాన అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ వర్కర్లపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పనుల భారాన్ని పెంచుతున్నప్పటికీ జీతాలు మాత్రం తక్కువగా ఇస్తున్నారని విమర్శించారు. నిత్యావసరాల ధరలు పెరిగిపోవడం వల్ల పిల్లల స్కూలు ఫీజులు కూడా కట్టలేని స్థితి ఏర్పడిందన్నారు. కనీస వేతనం ?26,000 రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు విష్ణువర్ధన్, నాయకులు పిన్నింటి రమ్య, తిరుమల్, మండల కన్వీనర్ టీఎస్ కళ్యాణ్, అంగన్వాడీ వర్కర్లు రమణశ్రీ, ఉమ, రమణ, తిరపమ్మ, సునీత, అనురాధ, కమల, శారద, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటిని కలిసిన ముదిగొండ లారీ యజమానులు

**ముదిగొండ నీలగిరి వార్త సెప్టెంబర్ 18.**

తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని ముదిగొండ మండల లారీ యజమానుల సంఘం నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఖమ్మం రూరల్, ఏదులాపురం, ముదిగొండ ప్రాంతాలకు చెందిన లారీ యజమానుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వారు మంత్రికి పూల బొకే ఇచ్చి మర్యాదపూర్వకంగా కలిశారు .
ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు రుద్రగొని మాధవరావు గౌడ్, కార్యదర్శి వల్లభనేని సాయి చరణ్, కోశాధికారి ఎం. శ్రీనివాస్‌తో పాటు ఇతర సభ్యులు తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా మూడు ప్రధాన డిమాండ్లను మంత్రి ముందు ఉంచారు:
తెలుగు రాష్ట్రాల్లో సింగిల్ పర్మిట్: ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య సరకు రవాణా చేసే లారీలకు ఒకే పర్మిట్ (సింగిల్ పర్మిట్) ఉండేలా చూడాలని కోరారు. గ్రీన్ ట్యాక్స్ తగ్గింపు: పాత లారీలకు విధిస్తున్న గ్రీన్ ట్యాక్స్‌ను తగ్గించాలని విజ్ఞప్తి చేశారు. రవాణా రుసుము రద్దు: పంచాయతీలు, మున్సిపాలిటీల పరిధిలో లారీల రవాణాకు వసూలు చేసే రుసుమును రద్దు చేయాలని కోరారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వారి సమస్యలను సానుకూలంగా విన్నారని, తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారని లారీ యజమానుల సంఘం నాయకులు తెలిపారు.



# రైతులు పండించిన పత్తిని అమ్మటానికి పరిమితులు విధించటం అన్యాయం

## ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

రైతులు ఆరుగాలం కష్టించి పత్తిని పండిస్తే అమ్మే సందర్భంలో సాధ్యం కానీ కండిషన్లు పెట్టి పరిమితులు విధించడం అన్యాయమని రైతు పత్తిని భేశరత్తుగా మద్దతు ధరకు కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వల్లేపు ఉపేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) రాష్ట్ర కమిటీ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు వస్కుల మట్టయ్య అధ్యక్షతన స్థానిక ఓంకార్ భవన్ లో జరిగింది.
ఈ సమావేశంలో ప్రస్తుత వ్యవసాయ పరిస్థితులు రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలు ప్రభుత్వ అనుసరిస్తున్న విధానాలపై చర్చించారు. ఈ సందర్భంగా పెద్దారపు రమేష్, వల్లెపు ఉపేందర్ రెడ్డి లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం యూరియా పై సబ్సిడీ ఎత్తివేసి కుట్రలో భాగంగానే యూరియా కొరత సృష్టించి రైతులకు తీరని నష్టాన్ని చేకూరుస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం ముందస్తు వ్యవసాయ ప్రణాళిక వేయకుండా యూరియా నిల్వలు చేపట్టకుండా రైతుల నష్టానికి కారణం అయిందన్నారు. మరోవైపు రైతులు అష్ట కష్టాలు పడి పత్తి పంట పండిస్తే పంట చేతికి వచ్చి అమ్ముకునే దశలో సిసిఐ మరియు ప్రభుత్వం కలిసి ఫార్మర్ రిజిస్ట్రేషన్, స్లాట్ బుకింగ్ అనేక ఆంక్షలు విధించడం విడ్డూరంగా ఉందన్నారు. అసలే ప్రకృతి వైపరీత్యాలు యూరియా కొరతలతో దిగుబడి తగ్గి రైతులు అప్పుల ఆందోళనలో ఉంటే ఇలాంటి ఆంక్షలతో పాటు కేంద్ర ప్రభుత్వం పత్తి దిగుమతి పై 11% సుంకాలను ఎత్తివేసి విదేశీ పెట్టుబడిదారులకు ఊడిగం చేయడం దేశీయ రైతులను దివాలా తీయించి వ్యవసాయాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పగించే కుట్రలకు పాల్పడుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 22 లక్షల మంది కౌలు రైతులను గుర్తిస్తామని ప్రభుత్వ పథకాలు వర్తింప చేస్తామని హామీ ఇచ్చి నేటికీ పట్టించుకోకపోవడం దారుణం అన్నారు. ఇప్పటికైనా తక్షణమే కౌలు రైతులను గుర్తించి ఆదుకునే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని రైతు వ్యతిరేక విధానాలను విడనాడాలని డిమాండ్ చేస్తూ ఈనెల 25న రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో ఆందోళన చేపట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్ రెడ్డి హంసారెడ్డి రాష్ట్ర నాయకులు వి తుకారా నాయక్ ఎండి ఇస్మాయిల్ నాగెల్లి కొమురయ్య సింగతి మల్లికార్జున్ వక్కల కిషన్ మారయ్య అంజన్న తదితరులు పాల్గొన్నారు.




# ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం

## మండలంలో ఐదు ట్రాక్టర్ల పట్టివేత, సీఐ మురళి హెచ్చరిక

**ముదిగొండ నీలగిరి వార్త సెప్టెంబర్ 18.**

ముదిగొండ మండలంలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఐదు ట్రాక్టర్లను పోలీసులు పట్టుకున్నారు. ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా రవాణా చేస్తున్న ఈ ట్రాక్టర్లను సీఐ వడ్డేపల్లి మురళీ ఆధ్వర్యంలోని పోలీసు బృందం గురువారం తెల్లవారుజామున పట్టుకుంది. పట్టుబడిన ఐదు ట్రాక్టర్లలో మూడు పెద్దమండవ గ్రామానికి చెందినవి కాగా, మరో రెండు గంధసిరి గ్రామానికి చెందినవి. వీటికి ఎలాంటి కూపన్లు లేవని పోలీసులు తెలిపారు. ట్రాక్టర్లను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు సీఐ మురళీ వెల్లడించారు. ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని సీఐ హెచ్చరించారు. ప్రభుత్వం అనుమతి ఉన్నవారు మాత్రమే ఇసుకను తరలించాలని సూచించారు. అంతేకాకుండా, ఇసుక లోడులతో వేగంగా, నిర్లక్ష్యంగా ట్రాక్టర్లు నడపవద్దని, గ్రామాల్లోకి వెళ్లేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని డ్రైవర్లను కోరారు.



# మహిళల ఆరోగ్యానికి 'స్వస్థ్ నారి, స్వశక్త్ పరివార్'

**ముదిగొండ నీలగిరి వార్త సెప్టెంబర్ 18.**



ముదిగొండ.. మహిళల ఆరోగ్యాన్ని కాపాడి, కుటుంబాలను బలోపేతం చేసే లక్ష్యంతో ప్రభుత్వం ప్రారంభించిన 'స్వస్థ్ నారి, స్వశక్త్ పరివార్' కార్యక్రమం ముదిగొండ మండలంలో జోరుగా సాగుతోంది. ఇందులో భాగంగా, గురువారం ముదిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు.
జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారుల ఆదేశాల మేరకు, ఈ కార్యక్రమానికి ప్రత్యేకంగా హాజరైన ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి (జిజిహెచ్) జనరల్ మెడిసిన్ నిపుణుడు డాక్టర్ వై. రమేష్ మాట్లాడుతూ, మహిళల ఆరోగ్యంపై అవగాహన పెంచడం, వారికి మెరుగైన వైద్య సేవలు అందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ప్రతి మహిళ ఈ కార్యక్రమం ద్వారా లబ్ధి పొందాలని ఆయన కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల కోసం చేపడుతున్న ఆరోగ్య కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబాలు బలోపేతం అవుతాయని ఆయన అన్నారు. ఈ శిబిరంలో ఆయుష్ హోమియో వైద్యులు డాక్టర్ నస్రీన్ జహాన్, సిహెచ్‌ఓ మధుసూదన్ రావు, ల్యాబ్ టెక్నీషియన్ రామారావు, సూపర్‌వైజర్లు లత, పద్మావతి, ఆర్‌బిఎస్కె వైద్యులు సూర్యప్రకాష్, అమూల్య తదితరులు పాల్గొన్నారు. డాక్టర్ అంకం అరుణాదేవి మాట్లాడుతూ, ఈ కార్యక్రమంలో మహిళలకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# పేద ప్రజల అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి

## రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి

## కూసుమంచి మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి

**కూసుమంచి, నీలగిరి వార్త, సెప్టెంబర్ -18:**

పేద ప్రజల అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంత్రి గురువారం కూసుమంచి మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. కూసుమంచి గ్రామంలో 35 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్ల నిర్మాణాలకు, చేగొమ్మ గ్రామంలో 49 లక్షల 50 వేలతో నిర్మించనున్న అంతర్గత సీసీ నిర్మాణాలకు, కేశవాపురం గ్రామపంచాయతీ చింతల తండా గ్రామంలో 20 లక్షల 50 వేలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు మంత్రివర్యులు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ చేగొమ్మ గ్రామంలో 20 లక్షల రూపాయలతో ఆరోగ్య కేంద్రం, 20 లక్షల రూపాయలతో పంచాయతీ భవనం, మంచి నీటి పథకానికి 4.5 లక్షలు ఖర్చు చేసి పూర్తి చేయడం జరిగిందని అన్నారు. ప్రజలు అందిస్తున్న సహకారంతో ప్రభుత్వం నుంచి కోట్ల రూపాయల తీసుకుని వచ్చి అభివృద్ధి పనులు చేపట్టామని అన్నారు. పేద ప్రజల ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, ఉగాది నుంచి నిరుపేదలకు రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ, 11 లక్షల నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశామని తెలిపారు. రైతు భరోసా కింద పెట్టుబడి సహాయం ఎకరానికి 12 వేల రూపాయలకు పెంచడం జరిగిందని, 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రూపాయల రైతుల రుణమాఫీ పూర్తి చేసామని అన్నారు. గత పాలకులు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో పేదలను మోసం చేస్తే మన ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో మొదటి విడతలో 4.5 లక్షల ఇండ్లు మంజూరు చేశామని, మిగిలిన అర్హులకు కూడా తదుపరి విడుతలలో తప్పనిసరిగా ఇండ్లు మంజూరు చేస్తామని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల కంటే ముందు మరో 3 సార్లు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు.
ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు నిధులు బ్యాంకు ఖాతాలలో జమ చేస్తామని అన్నారు. అర్హులైన నిరు పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుందని అన్నారు. అంతకుముందు మంత్రివర్యులు కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 18 కళ్యాణలక్ష్మి, ఇద్దరు షాదీముబారక్ లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ ఎస్ఇ యాకోబు, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, కూసుమంచి మండల తహసీల్దార్ రవికుమార్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# రాంగోపాల్ పురంలో బొడ్డెమ్మ వేడుకలు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ నగరంలోని రంగసాయిపేట శివారు రాంగోపాలపురంలో గురువారం బొడ్డెమ్మ వేడుకలను ఏడవ రోజు అత్యంత వైభవంగా మహిళలు నిర్వహించారు. ఈ సందర్భంగా సాంప్రదాయ బద్ధమైనటువంటి బొడ్డెమ్మ పాటలు పాడుతూ భజనలు చేస్తూ అలరించారు. గత మూడు సంవత్సరాలుగా ఇక్కడ బొడ్డెమ్మ ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పతంజలి యోగ్ పీట్, ఆర్ఎస్ఎస్ బాధ్యులు నీలం నిర్మల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మహిళలు తుంగభాగ్య నీలం రాజమణి ఉమామహేశ్వరి పద్మమ్మ బుచ్చమ్మ జీవనజ్యోతి సుగుణ అర్చన జ్యోతి ఝాన్సీ రవళి వేద కుమారి మల్లమ్మ కనక లక్ష్మి హంస అరుణ సులోచన లక్ష్మి వసంత, సుజాత అంజలి రజిత, ఎల్లమ్మ వెంకటలక్ష్మి ఉమా లక్ష్మి జి రమాదేవి సులోచన తదితరులు పాల్గొన్నారు.



# గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి - జిల్లా కలెక్టర్ స్నేహశబరిష్

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 8 వ రాష్ట్రీయ పోషణ మాసం కార్యక్రమం 17 సెప్టెంబర్ నుండి 16 అక్టోబర్ వరకు నిర్వహించడం జరుగుతుంది. దీనిలో భాగంగా పోషణ మాసం మొదటి రోజున జిల్లా కలెక్టర్ ఛాంబర్ లోపోషణ మాసం గోడ పత్రిక ను ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు అంగన్వాడీ కేంద్రంలో అందించే పౌష్టికాహారాన్ని సెంటర్ లోనే తినాలి అన్నారు, జిల్లా వ్యాప్తంగా పోషణ మాసం రోజు వారి ప్రణాళిక ప్రకారం కార్యక్రమాలు నిర్వహిచాలని చెప్పారు. ఈ కార్యక్రమం లో జిల్లా సంక్షేమ శాఖ అధికారి %జీ%. జయంతి, %ణ=ణూ వీ%.శ్రీను, హెల్త్ డిపార్ట్మెంట్ నుండి డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం ఆఫీసర్ %ణతీ% ఇక్త తెధర్ అహ్మద్, %ణజుమీూ% అశోక్ రెడ్డి,హనుమకొండ (%ఖ%) ప్రాజెక్ట్ సిడిపిఓ విశ్వజ, పోషణ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ సుమలత, మహిళా సాధికారత మిషన్ శక్తి కోఆర్డినేటర్ కళ్యాణి పాల్గొన్నారు..




# స్వచ్ఛతే సేవా బీజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

భారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా ' సేవా పక్షం' కార్యక్రమాలలో భాగంగా రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు ఈరోజు వరంగల్ జిల్లా 35వ డివిజన్ పరిధిలో శివనగర్ మండల ప్రధాన కార్యదర్శి వైట్ల గణేష్ ఆధ్వర్యంలో పుప్పాలగుట్ట ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిసర ప్రాంతాలలో స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు' పాల్గొని బీజేపీ నాయకులతో కలిసి ఆయన చీపురు పట్టి రోడ్లను శుభ్రం చేశారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చని ఆయన సూచించారు. అనంతరం మాట్లాడుతూ ప్రధాని మోడీ భారతదేశ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారు. సబ్కా సాథ్ %-% సబ్కా వికాస్ అనే నినాదంతో దేశ ప్రజలందరికీ సమాన అవకాశాలు కల్పిస్తూ, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, పేదల సంక్షేమం, మహిళల సాధికారత, యువతకు అవకాశాలు, కృషి చేసి కృషివేత్తలకు మద్దతు %-% ప్రతి రంగంలో అపూర్వమైన మార్పులు తీసుకొచ్చారు. స్వచ్ఛ భారత్, డిజిటల్ ఇండియా, స్టార్టప్ ఇండియా, ఆయుష్మాన్ భారత్, మేక్ ఇన్ ఇండియా వంటి పథకాల ద్వారా భారతదేశాన్ని ప్రపంచంలో ముందంజలో నిలిపారు. మోడీ దృష్టి, దృఢ సంకల్పం వల్లే నేడు భారతదేశం ప్రపంచంలో శక్తివంతమైన దేశంగా అవతరించింది. ఆయన నాయకత్వంలో దేశం సాధించిన విజయాలు ప్రతి భారతీయుడికి గర్వకారణం. మేము కూడా మోడీ ఆశయాలను అనుసరించి ప్రజాసేవలో కొనసాగుతాం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవా పక్షం జిల్లా కన్వీనర్ కనుకుంట్ల రంజిత్ కుమార్, కో కన్వీనర్లు కర్నే రవీందర్, జిల్లా అధికార ప్రతినిధి ఆడెపు వెంకటేష్, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు కందిమల్ల మహేష్, మండల అధ్యక్షులు మహమ్మద్ రఫీ, సేవా పక్షం మండల కన్వీనర్ సాగరిక, బండి సుజాత, జిల్లా నాయకులు సిద్ధం నరేష్, అంకాల జనార్ధన్, బిజెపి నాయకులు సుర శ్రీనివాస్, పిట్టల వెంకన్న, నవీన్, కోమాకుల నాగరాజు, రాజు, కోట సతీష్, చందా రాజు, సురేష్, శ్రీకాంత్, మధు మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# ట్విట్టర్ టిల్లు ...! ముందు నీ ఇంటిని... పార్టీని చక్కబెట్టుకో!!

కేటీఆర్ పై మంత్రి పొంగులేటి ఫైర్

మూడున్నరేళ్ల తర్వాత వచ్చే ఎన్నికల్లో నువ్వు అమెరికాలో ఉంటావో...

ఇండియాలో ఉంటావో తెలీదు" అంటూ సెటైర్లు

జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో దమ్ముంటే సత్తా చూపించు" అని సవాల్

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, సెప్టెంబర్18:**



ఏదులాపురం మున్సిపాలిటీ : "నీకు విజన్ ఉందా? నీ నాన్నకు ఉందా తెలుసుకో కేటీఆర్ ... ముందు నీ ఇంటిని, నీ పార్టీని చక్కబెట్టుకో... మూడున్నరేళ్ల తర్వాత వచ్చే ఎన్నికల్లో నువ్వు అమెరికాలో ఉంటావా... ఇండియాలో ఉంటావా అన్నది కూడా రాష్ట్ర ప్రజలకు సందేహమే. దమ్ముంటే రానున్న జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో మీ పార్టీ సత్తా చూపించండి" అంటూ తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కేటీఆర్ కు సవాల్ విసిరారు. గురువారం వరంగల్ క్రాస్ రోడ్‌లో కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన 80కుటుంబాలకు చెందిన వారు కాంగ్రెస్‌లో చేరగా వారికి మంత్రి స్వయంగా కండువా కప్పి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభను ఉద్దేశించి మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు ఎప్పటికీ మరవలేనివని గుర్తుచేశారు. బీఆర్ఎస్ పదేళ్ల పాటు ప్రజల కలలను ఛిద్రము చేసిందని మండిపడ్డారు. వారి హయంలో "ఒకే ఒక లక్ష ఇళ్లు ప్రతి సంవత్సరం కట్టివుంటే, పది లక్షల పేద కుటుంబాలకు గృహాలు అందేవి. కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం లాంటి ప్రాజెక్టుల కమీషన్లలో మునిగిపోయింది. పాము కొర్రల్లో విషం పెట్టుకున్నట్టే, వీరంతా ఒళ్ళంతా విషం నింపుకుని తిరుగుతున్నారని" ఘాటుగా విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ ప్రజలు బీఆర్ఎస్‌కు గట్టి బుద్ధి చెప్తారని, అసెంబ్లీ , లోక్ సభ ఎన్నికల్లోనే ప్రజలు వారిని పక్కన పెట్టేశారని మంత్రి వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో పేదలకు ఇళ్లు, సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు కాంగ్రెస్ పార్టీ వచ్చాక జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దినేని బేబీ స్వర్ణకుమారి, టీపీసీసీ నాయకులు ధరావత్ రామ్మూర్తి నాయక్, బొర్రా రాజశేఖర్, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, కళ్ళెం వెంకట్ రెడ్డి, మద్ది మల్లారెడ్డి, బండి జగదీష్, ప్రతాపనేని రఘు, భూక్యా సురేష్ నాయక్, వెంపటి రవి, భుజంగ రెడ్డి, వీరా రెడ్డి, భాస్కర్ నాయక్, ప్రద్యుమ్న చారి, సంగయ్య, వెంకటనారాయణ, తోట వీరభద్రం, కర్లపూడి భద్రకాళి, బానోత్ దివ్య, బానోత్ హరి, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిరంతర కృషితో మెరుగైన ఫలితాలు సాధ్యం

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ఒకసారి చేసిన పొరపాట్లను మరోసారి పునరావృతం చేయవద్దు

ప్రణాళిక ప్రకారం పరీక్షలకు సన్నద్ధం కావాలి

ఖమ్మంలో నిట్, ఐఐటీ విద్యార్థినుల కొరకు తొలి మైనారిటీ సొసైటీ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్

ఖమ్మం టి.జి.ఎం.ఆర్.జె.సి. బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, సెప్టెంబర్-18:**



విద్యార్థులు నిరంతరాయంగా కృషి చేస్తే మెరుగైన ఫలితాలు సాధ్యం అవుతాయని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఖమ్మం రాపర్తి నగర్ లోని టి.జి.ఎం.ఆర్.జె.సి బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రారంభించారు. కాలేజ్ లో లైబ్రరీ, పాఠ్యపుస్తకాలు, తరగతి గదులను తిరుగుతూ సౌకర్యాలను పరిశీలించారు. విద్యార్థినీల తల్లిదండ్రులతో కలెక్టర్ ముచ్చటించారు. పిల్లలకు విద్యావసరాలను కల్పించామన్నారు. విద్యార్థులతో ఆత్మీయంగా సంభాషించి, వారికి ప్రేరణనిచ్చేలా తన జీవిత అనుభవాలను కలెక్టర్ పంచుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం జిల్లా కేంద్రంలో విద్యార్థినుల కోసం సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియట్ చాలా క్లిష్టమైన దశ అని, మన భవిష్యత్తు ఇంటర్ పై ఆధారపడి ఉంటుందని, తన జీవితంలో కూడా ఇంటర్ దశలో బాగా రాణించడం వల్ల బిట్స్ పిలానీ లో సీటు వచ్చిందని, తర్వాత సివిల్స్ రాయడం జరిగిందని అన్నారు. ఇంటర్ లో బాగా చదివితే మంచి కెరియర్ లభిస్తుందని అన్నారు. డిగ్రి, ప్రొఫెషనల్ కోర్సులు చదివేందుకు మంచి కళాశాలలో సీటు సంపాదించడం చాలా ముఖ్యమని అన్నారు. పోటీ పరీక్షలో రాణించి మంచి కళాశాలలో సీటు సంపాదిస్తే నాణ్యమైన విద్య, ఉపాధి అవకాశాలు, మంచి వాతావరణం లభిస్తుందని, మన సామార్థ్యాన్ని పూర్తి స్థాయిలో బయటకు తీసుకొనిరావచ్చని అన్నారు. సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ ద్వారా నీట్, జేఈఈ పోటీ పరీక్షలు రాసేందుకు నాణ్యమైన శిక్షణ మంచి నైపుణ్యం కల్గిన అధ్యాపకులు అందించడం జరుగుతుందని, ప్రైవేట్ కోచింగ్ సెంటర్లకు ధీటుగా బోధన ఉంటుందని కలెక్టర్ తెలిపారు. పోటీ పరీక్షలకు అవసరమైన అన్ని రకాల స్టడీ మెటీరియల్స్ అందిస్తామని, సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ మంచి ఫలితాలు సాధించాలని కలెక్టర్ సూచించారు. పోటీ పరీక్షల్లో రాణించాలంటే మనపై మనకు అపార నమ్మకం ఉండాలని, ఏ సందర్భంలో కూడా అపనమ్మకం దరిదాపుల్లోకి రానివ్వద్దని అన్నారు. సక్సెస్ కు షార్ట్ కట్స్ ఉండవని, కష్టపడితేనే మన లక్ష్యాలను మనం చేరుకోవచ్చని అన్నారు. మనం ఒత్తిడి తీసుకుంటే మంచి ఫలితాలు సాధ్యం కాదని, పరీక్షలకు బాగా ప్రిపేర్ అయి ఒత్తిడినీ దూరం చేసుకోవాలని అన్నారు. ప్రతి రోజూ ఏ సబ్జెక్టు ఎంత చదవాలి అనే అంశం ముందుగా ప్రణాళిక తయారు చేసుకొని దానిని కట్టుదిట్టంగా అమలు చేయాలని అన్నారు. జీవితంలో విజయాల కంటే మనం వైఫల్యాల నుంచి ఎక్కువ నేర్చుకుంటామని,ఒకసారి చేసిన పొరపాటు మరోసారి పునరావృతం కాకుండా జాగ్రత్త పడితే మంచి విజయాలు సాధ్యం అవుతాయని అన్నారు. మనం ఇతరులతో ఎప్పుడూ పోటీ పడవద్దని, గతంలో మనకు వచ్చిన ఫలితాల కంటే మెరుగ్గా రాణించేందుకు కృషి చేయాలని, ప్రతి రోజూ ఫ్రెష్ గా స్టార్ట్ చేయాలని,పాత విషయాలను, వైఫల్యాలను ఆలోచిస్తూ సమయం వృధా చేయవద్దని అన్నారు. వైఫల్యాలతో మన ప్రయత్నాలను ఆపవద్దని, తన జీవితంలో కూడా 5వ ప్రయత్నంలో ఐఏఎస్ కు సెలక్ట్ కావడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ముజాహిద్, మైనారిటీ శాఖ ఆర్ఎల్సీ అరుణకుమారి, ప్రిన్సిపాల్ చుండు అఖిల, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# జైపూర్ మునిసిపల్ కార్పొరేషన్ ను సందర్శించిన మేయర్ కార్పొరేటర్లు అధికారుల బృందం

## - నగర మేయర్ కార్పొరేటర్ లు అధికారుల కు సత్కారం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



స్టడీ టూర్ లో భాగం గా గ్రేటర్ మేయర్ కార్పొరేటర్ అధికారుల బృందం బుధవారం రాజస్థాన్ లోని జైపూర్ నగరానికి చేరుకుంది. ఈ సందర్భంగా జైపూర్ మున్సిపల్ కార్పొరేషన్ ను క్షేత్ర స్థాయిలో సందర్శించిన నేపథ్యం లో జైపూర్ మేయర్ డా.సౌమ్య గుజార్ అధికారులతో ఏర్పాటుచేసిన సమావేశంలో నగర మేయర్ గుండు సుధారాణి కార్పొరేటర్ లు అధికారులకు జైపూర్ మునిసిపల్ కార్పొరేషన్ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా స్వచ్ఛతా పై వారు అమలు చేస్తున్న విధానాలను వివరించారు. జైపూర్ మునిసిపల్ కార్పొరేషన్ స్వచ్ఛతా లో 16 వ ర్యాంక్ సాధించడం తో పాటు స్వచ్ఛతాహి సేవ లో మొదటి ర్యాంకు సాధించడం వారు నిర్వహిస్తున్న ఎఫ్ ఎస్ టి పి తో పాటు సుమారు వెయ్యి టన్నుల సామర్థ్యం తో వేస్ట్ ఎనర్జీ ప్లాంట్ నిర్వహిస్తు దాని నుండి 12 మెగా వాట్ ల విద్యుత్ ను ఉత్పత్తి చేయడం,ఆర్ ఎఫ్ డి కి సంబంధించిన ప్లాంట్, సివరేజి ట్రీట్మెంట్ ప్లాంట్, ప్లాస్టిక్ రీసైక్లింగ్ ప్లాంట్ లు నిర్వహించడం 100% గృహాల నుండి తడి పొడి చెత్త ను వేరు గా సేకరణ జరపడం ట్రాన్స్ ఫర్ స్టేషన్ లను నిర్వహించడం జరుగుతుందని ఇది పింక్ సిటీ మాత్రమే కాకుండా ప్లాంట్ సిటీ గా రూపుదిద్దుకుంటుందని ప్రజల భాగస్వామ్యం తో పాటు ప్రజా ప్రతినిధుల సహకారం అడ్మినిస్ట్రేషన్ బాగుందని,నగరం లో గోడల మీద నగరం యొక్క ప్రాశస్త్యాన్ని తెలియజేసేలా పెయింటింగ్స్ వేయడం జరిగిందని,వాటి ద్వారా నగరం యొక్క ప్రాముఖ్యతను అర్థం చేసుకోవచ్చునని భవిష్యత్తులో మెరుగైన ర్యాంక్ సాధించేలా కృషి చేస్తామని ప్రధానికి వాగ్దానం చేయడం జరిగిందని ఆ దిశ గా తమ ప్రయత్నాలు కొనసాగుతాయని,ప్రతి స్వచ్ఛ ఆటో కు జైపూర్ అభివృద్ధికి సంబంధించిన పాటను (ఆడియో) ను ప్రదర్శిస్తూ వారి లో ప్రేరణ ను కలిగిస్తూ చెత్త సేకరణ ను కొనసాగుతూ తడి పొడి చెత్త ను వేరుగా అందించేలా ప్రోత్సహిస్తు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను వాడకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలుపగా ఈ సందర్భం గా మన నగరానికి చెందిన కార్పొరేటర్లు అధికారులు లేవనెత్తిన పలు అనుమానాలకు (సమస్యలకు) అక్కడి అధికారులు సమాధానాలిచ్చారు. ఈ సందర్భం గా వరంగల్ గ్రేటర్ నగర మేయర్ మాట్లాడుతూ జైపూర్ నగర మునిసిపాలిటీ కి వరంగల్ మున్సిపాలిటీ కి సారూప్యత ఉందని రెండు నగరాలు హెరిటేజ్ నగరాలుగా, యునెస్కో నుండి గుర్తింపు పొందాయని వరంగల్ నగరం స్వచ్ఛత లో దూసుకుపోతోందని ఇటీవల ప్రకటించిన స్వచ్ఛతా ర్యాంక్ లో 22 వ ర్యాంక్ దక్కించుకుందని ప్రజల్లో స్వచ్ఛతా పట్ల చైతన్యం తీసుకురావడానికి అనేక రకాల అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని నగరం లో త్వరలో వెస్ట్ ఎనర్జీ ప్లాంట్, బయో కంపోస్ట్ ప్లాంట్, సి బి జీ ప్లాంట్ ,బయో మిథనైజేషన్ ప్లాంట్ లు ఏర్పాటు చేయనున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ నగరం పై ప్రత్యేక దృష్టి సారించి నగరం లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటుకు రూ.4100 కోట్లు కేటాయించారని అట్టి పనులు ప్రారంభం కానున్నాయని తెలిపారు. జైపూర్ నగరానికి వరంగల్ నగరానికి సారూప్యత ఉందని జైపూర్ కు చెందిన మేయర్ కార్పొరేటర్లు అధికారులు వరంగల్ నగరాన్ని సందర్శించాలని జైపూర్ మేయర్ డా.సౌమ్య గుజార్ ను కోరగా అందుకు వారు సమ్మతిని తెలిపినట్లు మేయర్ తెలిపారు. అనంతరం జైపూర్ మేయర్ అధికారులు నగర మేయర్ తో పాటు కార్పొరేటర్ లు అధికారులను శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను ప్రధానం చేశారు.

# మైదం శెట్టి కొమురయ్య దశదిన కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ వన్నాల వెంకటరమణ

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్- సంగెం మండలం చింతం రాజు మామయ్య మైదం శెట్టి కొమురయ్య ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని ఈరోజు కొమురయ్య దశదిన కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్: వన్నాలా వెంకటరమణ. వారి వెంట జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్ , జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు మార్టిన్ లూథర్ , జిల్లా కార్యదర్శి గడల కుమార్ , కాశీబుగ్గ మండల అధ్యక్షుడు అపురూప రజినేష్ నేత , మామిడాల సతీష్ , గొల్ల రాజ్ కుమార్ , తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు వేములవాడ కోర్టు ఆవర్ణాలో కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ అధ్యక్షురాలు నాయీమా నాసారి సీనియర్ సివిల్ కోర్ట్ ఏజిపి బొడ్డు ప్రశాంత్ కుమార్ వేములవాడ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు వేముల సుధాకర్ రెడ్డి లీగల్ సెల్ న్యాయవాదుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేములవాడ లీగల్ సెల్ అధ్యక్షురాలు నాయీమా నాసారి మాట్లాడతు ప్రజల కోసం 24 గంటలు పనిచేస్తున్న ఆది శ్రీనివాస్ కు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు అలాగే రాబోయే రోజులలో రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు తీసుకుంటారని ఆశా భావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు జంగం అంజయ్య జెట్టి శేఖర్ భీమా మహేష్ బాబు ఒద్యారపు వేణు మొగిలి సుజాత రాజురి రమేష్ జనార్ధన్ న్యాయవాదులు పాల్గొన్నారు



## ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస జన్మదిన సందర్భంగా అన్నదాన కార్యక్రమం

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జన్మదిన సందర్భంగా వేములవాడ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులి రాంబాబు గౌడ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆశీస్సులతో ఉండాలని కోరారు అలాగే రానున్న ఎన్నికల్లో ఆసీన్ అన్న వెంట ఉంటామని తెలిపారు అలాగే రానున్న రోజులో మంత్రి పదవి రావాలని వారు ఆకర్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిలక రమేష్ పీర్ మహమ్మద్ ఉమేందర్శాయద్ ముప్పిడి శ్రీధర్ అరుణ్ చారి దూలం భూమేష్ ప్రవీణ్ వస్త్రా కృష్ణ రమణ యాదవ్ రమేష్ రాజు శ్రీనివాస్ గిన్నె రవి తదితరులు పాల్గొన్నారు.



## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు డెస్క్ ల పంపిణీ

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:





రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి ఆధ్వర్యంలో నేడు పాల్వంచ జడ్.పి.ఎచ్.ఎస్ పాఠశాలలో 184 డ్యుయల్ డెస్క్ లు పంపిణీ చేసారు.రోటరీ క్లబ్ సికింద్రాబాద్ సన్ రైజర్స్ వారి సహకారంతో సి ఎస్ ఆర్ ఫండ్స్ కింద ఈ డొనేషన్ కార్యక్రమం నిర్వహించారు. కామారెడ్డి డీఈవో రాజు ముఖ్య అతిధిగా, రోటరీ అసిస్టెంట్ గవర్నర్ డా.యం. జైపాల్ రెడ్డి విశిష్ట అతిధిగా హాజరైనారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు సౌకర్యాలు కలిగించడం ద్వారా వారికి చదువుకోవడానికి మరింత అవకాశం కలుగుతుందని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.గోవర్ధన్ రెడ్డి విద్యార్థులకు తగు వసతులు కల్పిస్తున్న రోటరీ క్లబ్ కు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ ప్రెసిడెంట్ శంకర్ సెక్రటరీ కృష్ణహరి, జిల్లా సైన్స్ అధికారి సిద్దరాంరెడ్డి, ఎంఈవో రామమనోహర్ రావు, ఎపిసి చైర్మన్ అనిత,రోటరీ సభ్యులు పున్న రాజేష్, సుధాకర్,సంతోష్, స్కూల్ కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొని హర్షం వ్యక్తం చేశారు.

## రాజన్న ఆలయ ఉద్యోగుల యూనియన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ విఫ్ ఆది శ్రీనివాస్‌కి ఘన సన్మానం

వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కి జన్మదినం సందర్భంగా రాజన్న దర్శనం

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి









తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ జన్మదిన సందర్భంగా శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన ఉద్యోగుల యూనియన్ ఆధ్వర్యంలో ఘన సత్కార కార్యక్రమం దేవస్థానం చైర్మన్ గెస్ట్ హౌజ్ నందు నిర్వహించారు ఆలయ అభివృద్ధికి ఎమ్మెల్యే చేస్తున్న కృషిని కొనియాడుతూ యూనియన్ సభ్యులు శుభాకాంక్షలు తెలిపి ఆయనను ప్రత్యేకంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో భాగంగా ఆది శ్రీనివాస్ ని ఉద్యోగుల బృందం శాలువాతో సత్కరించి ఆలయ అభివృద్ధి కార్యక్రమాల్లో వారి అంకితభావం సేవలను కొనియాడుతూ రాతపూర్వక మెమెంటోను బహుకరించారు ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఆలయ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ ఆలయ ఉద్యోగుల సేవలను ప్రశంసిస్తూ భవిష్యత్తులో మరింత సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

## సంస్కృత విద్యాసంస్థల పూర్వ విద్యార్థి డాక్టర్ సచ్చిదానంద మూర్తి కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ ఇంచార్జ్ గా నియామకం

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి



శ్రీ రాజరాజేశ్వర సంస్కృత విద్యాసంస్థల పూర్వ విద్యార్థి జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం తిరుపతి ఎడ్యుకేషన్ విభాగంలో ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ సచ్చిదానంద మూర్తి కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ ఇంచార్జ్ గా నియామకం చేయబడినారు వారి నియామకానికి హర్షం వ్యక్తం చేస్తూ సంస్కృత విద్యాసంస్థల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆవుల మాల్లారెడ్డి ఇది విద్యా సంస్థలలో చదివిన విద్యార్థికి దక్కిన అరుదైన గౌరవమని ఒక ప్రకటనలో తెలిపారు సచ్చిదానంద మూర్తి ఆరవ తరగతి నుంచి ఇక్కడే డిగ్రీ వరకు విద్య పూర్తి చేసుకుని సంస్కృత విశ్వ విద్యాలయం తిరుపతి నుండి పిజీ పిహెచ్డి ని పూర్తి చేశారు అదే యూనివర్శిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ నియమం చేయబడినారు వారి నియామకానికి పురస్కరించుకుని విద్య సంస్థల అధ్యాపకులు ఉపాద్యాయులు మరియు విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జన్మదిన సందర్భంగా ఎదురుగట్ల శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

58వ పుట్టినరోజు సందర్భంగా 58 మొక్కలను నాటిన కాంగ్రెస్ నాయకులు

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జన్మదిన సందర్భంగా వేములవాడ రూరల్ కాంగ్రెస్ పార్టీ రూరల్ అధ్యక్షులు వకుళాభరణం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు ఈ సందర్భంగా వేములవాడ రూరల్ మండలం ఎదురుగట్ల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం టపాసులు పేల్చి కేక్ చేసి సంబరాలు జరుపుకున్నారు 58వ పుట్టినరోజు సందర్భంగా ఆలయ ప్రాంగణంలో 58 మొక్కలను నాటి శుభాకాంక్షలు తెలియజేశారు అలాగే ఎదురుగట్ల ప్రాథమిక పాఠశాలకు ప్రహరి గోడ టాయిలెట్స్ నిర్మాణానికి 3లక్షల నిధులు మంజూరు కాగా భూమి పూజ నిర్వహించారు నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు గ్రామస్తులతో పాటు కాంగ్రెస్ నేతలు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎదురుగట్ల శ్రీ వేంకటేశ్వర స్వామి వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆశీస్సులు ఆది శ్రీనివాస్ పై ఎల్లప్పుడూ ఉండాలని రానున్న రోజుల్లో వారికి మంత్రి పదవి రావాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు మాజీ ఎంపీపీ రంగు వెంకటేష్ గౌడ్ మాజీ సర్పంచ్ సోయినేని కర్ణాకర్ అన్ని విభాగాల అధ్యక్షులు అన్ని గ్రామాల అధ్యక్షులు మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచులు నాయకులు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లాలో కురిసిన అధిక వర్షాల వలన తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:



జిల్లాలో కురిసిన అధిక వర్షాల వలన జిల్లాలోని అన్ని నీటి వనరులు పూర్తిస్థాయిలో నిండి ఉన్నాయని ఈత కొట్టడానికి మరియు చేపలు పెట్టడానికి నీటి వనరుల వద్దకు వెళ్లవద్దని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ జిల్లా ప్రజలకు సూచించారు. అనుకోని ప్రమాదం జరిగితే ఆయా కుటుంబాలు చాలా ఇబ్బందులకు గురవుతాయని జిల్లాలో అన్ని నీటి వనరులు పూర్తిస్థాయిలో నిండి ఉన్నాయని, వాగులు, ఒర్రెలు ప్రమాదకరంగా ప్రవహిస్తున్నాయని స్నానం చేయడానికి, చాపలు పట్టడానికి చెరువులు మరియు వాగుల వద్దకు వెళ్లరాదని అన్నారు. ఏ మాత్రం చిన్న వర్షం కురిసిన లో లెవెల్ కల్వర్టులు బ్రిడ్జిలపై నుండి వర్షం నీరు ప్రవహిస్తుంది కాబట్టి వర్షం పడిన సమయంలో ప్రజలు ప్రయాణాలు చేయరాదని అధికారుల సూచనలు పాటించాలని అన్నారు.

అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రజలు ప్రమాదకరమైన నీటి వనరులు ఉన్న ప్రాంతాలకు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని, అన్ని రకాల విద్యాసంస్థలలో శుభ్రమైన పౌష్టికాహారం అందేలా చూడాలని, గ్రామాలు, పట్టణాలలో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, రెగ్యులర్గా పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. జిల్లాలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు, పిడుగులు పడే అవకాశం ఉన్నందున ప్రమాదానికి గురికాకుండా ఉరుములు పడే సమయంలో ఇండ్లలోనే ఉండాలని, ఎత్తయిన టవర్లు, విద్యుత్ స్తంభాలు, చెట్ల కిందికి వెళ్లరాదని, పొలాలకు, నీటి వనరుల వద్దకు వెళ్లారాదని, ఎలక్ట్రానిక్ పరికరాలకు దూరంగా ఉండాలని, బహిరంగ ప్రదేశంలో ఉంటే తక్కువ ఎత్తులో నేలపై వంగి కూర్చొని చెవులను మూసుకోవాలని సూచించారు.

## వేములవాడ పట్టణంలో సుమిత్ర శ్రీ ఓకేషనల్ జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే పార్టీ వేడుకలు

వేడుకలకు హాజరైన పట్టణ సీఐ వీరప్రసాద్ ట్రాఫిక్ ఎస్ఐ సముద్రాల రాజు

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి









రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో ఫ్రెషష్ డే పార్టీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి ఆడి పాడారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పట్టణ సీఐ వీరప్రసాద్ ట్రాఫిక్ ఎస్ఐ సముద్రాల రాజు హాజరై విద్యార్థులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు వారు మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని సమాజంలో మంచి వైపు ప్రయాణించాలని తెలిపారు ప్రతి ఒక్కరికి చట్టాలపై అవగాహన ఉండాలని అన్నారు వృత్తి కోర్సుల ద్వారా స్వయం ఉపాధి పొందవచ్చని సుమిత్ర శ్రీ ఒకేషనల్ జూనియర్ కళాశాల కాస్పొండెంట్ మడ్డి స్వప్న అన్నారు అనంతరం కళాశాల కరస్పాండెంట్ మడ్డి స్వప్న ప్రిన్సిపల్ శేఖర్ పట్టణ సీఐ వీరప్రసాద్ ట్రాఫిక్ ఎస్ఐ సముద్రాల రాజును శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## వేములవాడ రాజన్న ఆలయ 29 రోజుల హుండీ ఆదాయం

రూ 1 కోటి,21 లక్షల,70వేల,150రూపాయలు

1,21,70,150 రూపాయలు

బంగారం: 064 గ్రాముల 900 మిల్లీ గ్రాములు

వెండి 7 కిలోల 300 గ్రాములు

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ రాజన్న ఆలయంలో హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణాధికారి ఎల్ రమాదేవి కరీంనగర్ ఏసీ కార్యాలయ పరిశీలకులు సత్యనారాయణ ఏఈఓ లు పర్యవేక్షకులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. ఎస్పీఎఫ్ మరియు హోమ్ గార్డు అవుట్సోర్సింగ్ సిబ్బంది భద్రతా ఏర్పాట్లు చూసారు ఇట్టి హుండీ కౌంటింగ్ నందు శివరామకృష్ణ భజన మండలి ఆలయ సిబ్బంది తదితర అధికారులు పాల్గొన్నారు



## సాయి శోభ బిల్డర్స్ వారి శోభ ప్రైడ్ అపార్ట్మెంట్ బ్రోచర్ ఆవిష్కరణ

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి పట్టణంలో తూర్పు హౌసింగ్ బోర్డ్ కాలనీలో గురువారం రోజున హైదరాబాద్ కు చెందిన ప్రముఖ సాయి శోభ బిల్డర్స్ వారి ఆధ్వర్యంలో శోభా ప్రైడ్ అపార్ట్మెంట్ బ్రోచెరు కంపెనీ ప్రతినిధులు ఆవిష్కరించారు. సకల సౌకర్యాలతో అన్ని వసతులతో కామారెడ్డి పట్టణంలో ఒక అత్యాధునిక అపార్ట్మెంట్ నిర్మాణం చేయడం జరిగిందని కంపెనీ ప్రతినిధి భీమవరపు భాస్కర్ రావు తెలియజేశారు. అంతేకాకుండా చాలా తక్కువ రేట్ లో సగటు మధ్యతరగతి కుటుంబాలకు అందుబాటులో ధరలు ఉన్నాయని ఒక మంచి వాతావరణంలో ప్రశాంతంగా ఫ్యామిలీతోనే జీవితం గడపడానికి ఇష్టపడతారు. భూమి ఎప్పుడూ పెరగదు జనాభా మాత్రమే పెరుగుతుందని కంపెనీ ప్రతినిధి హనుమంత రెడ్డి తెలియజేశారు. బంగారం కన్నా భవిష్యత్తులో ఖరీదైనటువంటిది భూమి ఒక్కటే అని సీతారాం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ఇంజనీర్ రవి బాబు, సుబ్రహ్మణ్యం పాల్ ప్రసాద్ నర్సాగౌడ్, లక్ష్మి నారాయణ, రాజలింగం, సత్యపాల్ రెడ్డి, రామకృష్ణ, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.




## పొలాలలో వేసిన ఇసుక మేటల తొలగింపు త్వరగా పూర్తి చేయాలి - జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

వరద బాధిత రైతులకు లబ్ది కలిగేలా పొలాలలో వేసిన ఇసుక మేటల తొలగింపు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు.

గురువారం జిల్లా కలెక్టర్ లింగంపేట మండలం బురిగిద్ద గ్రామంలో ఇటీవల సంభవించిన అధిక వర్షాల సమయంలో వచ్చిన వరదలతో ఇసుక మేట వేసిన రైతు సభావత్ లక్ష్మి వారి పొలంలో ఈజీఎస్ ద్వారా చేపట్టిన ఇసుకమేటల తొలగింపు కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి బాధిత రైతుతో మాట్లాడి అధైర్య పడవద్దని మీ పొలంలో ఇసుక మేటల తొలగింపునకు ఈజీఎస్ ద్వారా ఉపాధి హామీ కూలీలకు 1 లక్ష 21 వేల రూపాయల కూలీ డబ్బులను చెల్లించి ఈ పొలంలో ఉన్న 1200 క్యూబిక్ మీటర్ల ఇసుకను పూర్తిస్థాయిలో తొలగిస్తామని తెలిపారు. అధిక వర్షాలతో సంభవించిన వరదల వలన పంట పొలాల్లో వేసిన ఇసుక మేటల వలన నష్టపోయిన బాధిత రైతులకు అత్యధికంగా లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా లింగంపేట మండలంలోని 41 గ్రామాలలో సుమారు 287 ఎకరాలలో ఇసుక మేట వేయడం జరిగిందని వెంటనే ఎంత ఇసుక మేట వేసిందో కొలిచి పూర్తిస్థాయిలో ఇసుకను తొలగించి మళ్లీ పంటలు వేసుకునేలా పొలాలను సిద్ధం చేయాలని, తొలగించిన ఇసుకను ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి మరియు ఇతర ప్రభుత్వ నిర్మాణాలకు ఉపయోగించాలని ఎంపీడీవో నరేష్ ను ఆదేశించారు. ఇసుక మేటల తలగింపు కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా పర్యవేక్షించాలని డిఆర్డిఓ సురేందర్ కు సూచించారు. మళ్లీ ఇలాంటి భారీ వర్షాలు కురిస్తే పొలాలలో ఇసుక మేటలు వేయకుండా చేపట్టవలసిన పనులను పరిశీలించవలసిందిగా అధికారులకు సూచించారు. పంట నష్టం వివరాలను పూర్తిస్థాయిలో సేకరించాలని వ్యవసాయ అధికారులకు సూచించారు.

ఈ సందర్భంగా ఇరిగేషన్ సిఇ శ్రీనివాస్ తో ఫోన్లో మాట్లాడి అధిక వర్షాలతో తెగిపోయిన ఊరకుంట చెరువు, సోమ్లా నాయక్ చెరువు, కొండెంగల చెరువు, మల్లారం పెద్ద చెరువులతో పాటు జిల్లా వ్యాప్తంగా దెబ్బ తిన్న అన్ని చెరువుల మరమత్తు పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టి పూర్తి చేయాలని, ప్రతిరోజు ఇరిగేషన్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట ఎల్లారెడ్డి ఆర్టీవో పార్థసింహారెడ్డి, వ్యవసాయ, గ్రామీణ అభివృద్ధి, రెవెన్యూ తదితర శాఖల మండల మరియు గ్రామస్థాయి అధికారులు పాల్గొన్నారు.



# వానాకాలం ధాన్యం కొనుగోళ్ళకు కార్యాచరణ పటిష్ట ప్రణాళికలు సిద్ధం చేయండి

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద.

2025-26 వానాకాలం ధాన్య కొనుగోలు జిల్లా లక్ష్యం 2 లక్షల 50 వేల మెట్రిక్ టన్నులు కలెక్టర్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వానాకాలం ధాన్యం కొనుగోళ్ళకు పటిష్ట కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వానాకాలం ధాన్యం కొనుగోలు కార్యాచరణ ప్రణాళిక రూపకల్పనపై వ్యవసాయ, పౌర సరఫరాలు, సహకార, వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖ, తూనికలు, కొలతల శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2025-26 వానాకాలం ధాన్యం కొనుగోలుకు సన్నదం కావాలని అన్నారు. జిల్లావ్యాప్తంగా ఈ సంవత్సరంలో 2 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందని, సుమారు 260 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ప్యాడి క్లినర్లు, డ్రైయ్యర్ లు, త్రాగునీరు , టార్పాలిన్స్, గన్ని బ్యాగులు, తేమ సాంద్రత కొలిచే యంత్రాలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సంవత్సరం వ్యవసాయ శాఖ అధికారులు ఆయా మండలాల వారీగా ధాన్యం పండించిన రైతులు వివరాల నివేదిక అందించాలని ఆదేశించారు. ఈ సీజన్లో ఏ గ్రేడ్ రకం క్వింటాలు ధాన్యానికి రూ.2389, కామన్ రకానికి రూ.2369 ప్రభుత్వం ధర నిర్ణయించిందని సన్నరకం ధాన్యానికి ప్రోత్సాహకం ఇస్తున్నందున అన్ని కొనుగోలు కేంద్రాల్లో సన్నరకం ధాన్యం గుర్తింపు కోసం గ్రెయిన్ కాలిఫర్స్(డయల్ మైక్రోమీటర్) అందుబాటులో ఉంచాలన్నారు. సన్న, దొడ్డు రకాల ధాన్యం గుర్తింపులో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.వ్యవసాయ అధికారుల నివేదిక ఆదారంగా కొనుగోలు కేంద్రాల సంఖ్యను పెంచాలని కలెక్టర్ సూచించారు. ఎలక్ట్రానిక్ కాంటాలు ఉపయోగించాలని, ధాన్యం తూకం విషయంలో అవకతవకలు జరగకుండా చూడాలని తూనికలు, కొలతల శాఖ అధికారి తనిఖీలు నిర్వహించి సీల్స్ పరిశీలించాలని ఆదేశించారు. జిల్లాలో పండించిన ధాన్యం మిల్లింగ్ చేసేందుకు మిల్లులను ట్యాగింగ్ చేయాలని తెలిపారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా కొనుగోలు చేసిన ధాన్యం మిల్లులకు రవాణా చేసేందుకు సౌకర్యం కల్పించాలని రవాణాశాఖ అధికారులకు సూచించారు.అకాల వర్షాలకు ధాన్యం తడవకుండా ధాన్యం నిలువ చేయడానికి అనుకూల స్థలాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలుగా ఎంచుకోవాలని సూచించారు. ధాన్యం రవాణా, ట్రాక్ షీట్ విషయంలో తగు జాగ్రత్తలు వహించాలని, రైతులు దళారులను నమ్మి మోసపోకుండా నేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయాలు చేసే విధంగా తగు సూచనలతో కూడిన కరపత్రాలను, ఫ్లెక్సీలను , గ్రామాలలో ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అక్రమాలకు, తక్కువ ధరకు కొనుగోలు చేస్తే కఠిన చర్యలుతీసుకుంటామని హెచ్చరించారు.కొనుగోలు కేంద్రాలలో సన్నరకం ధాన్యం, దొడ్డురకం ధాన్యం రాసులను వేరు వేరుగా నిల్వ చేయాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్ చార్జులకు కొనుగోలు ప్రక్రియపై శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, డిఎం సివిల్ సప్లై సంధ్యారాణి, జిల్లా పౌరసరఫరాల అధికారి కిష్టయ్య, డిఎం సురేఖా, డిఆర్డీఓ రామిరెడ్డి , డిసి ఓ నీరజ, డిఏఓ అనురాధ, జిల్లా రవాణా అధికారి శోభన్, జిల్లా తునికల కొలతల అధికారి, రైస్ మిల్లర్ల అసోసియేషన్ ప్రతినిధులు, రవాణా గుత్తేదారులు, సివిల్ సప్లైస్ డిప్యూటీ తహసీల్దార్ లు తదితరులు పాల్గొన్నారు.




# ముల్కనూర్ ఎస్సై రాజు ఆధ్వర్యంలో రోడ్లకు అడ్డంగా పెరిగిన చెట్ల పొదలను జెసిబి సహాయంతో తొలగింపు

**భీమదేవరపల్లి నీలగిరి వార్త న్యూస్ సెప్టెంబర్ 18):**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ బస్టాండ్ నుండి పలు గ్రామాలకు వందలాది వాహనాలలో వాహనదారులు నిత్యం ప్రయాణిస్తున్న ఉంటారు నిత్యం ప్రమాదాలు జరిగే ప్రాంతం ముత్తారం గ్రామ బస్టాండ్ పరిధిలో మూల మలుపుల ఉండడం వలన వాటి ప్రక్కన రహదారుల వెంబడి చెట్ల పొదలు గుంపుగా పెరగడం వలన ఎదురెదురుగా వస్తున్న వాహనాలకు కనబడకపోవడం రోడ్డు ప్రమాదాల బారినపడి చాలామంది వాహనదారులు ప్రాణాలు కోల్పోయే సందర్భాలు ఉన్నాయి కావున వాహనదారులకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా సురక్షితంగా గమ్యాన్ని చేరుకోవాలని కోరుకుంటూ దృఢ సంకల్పంతో గురువారం రోజున ఎస్సై రాజు సిబ్బందితో కలిసి జెసిబి సహాయంతో రోడ్డు ప్రక్కన ఉన్నమూల మలుపులో పెరిగిన చెట్ల పొదలను తొలగించిన సందర్భంగా గ్రామస్తులు వాహనదారులు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ముల్కనూర్ పోలీసులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు



# నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా సేవ పక్షం కార్యక్రమాలు లో పారిశుద్ధ కార్మికులకు చీరల పంపిణీ

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా దేశవ్యాప్తంగా జరుగుతున్న సేవా పక్షం కార్యక్రమాలలో భాగంగా గురువారం వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని కాశిబుగ్గలో బిజెపి నాయకులు మడిపల్లి నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో పారిశుద్ధ కార్మికులకు బిజెపి నేతలతో కలిసి చీరల పంపిణీ చేసిన జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్. వారితోపాటు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, వన్నాల వెంకటరమణ, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, సేవా పక్షం కన్వీనర్ కనుకుంట్ల రంజిత్ కుమార్, కో కన్వీనర్ కర్నే రవీందర్, ఉపాధ్యక్షులు ఎరుకల రఘునా రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి ఆడెపు వెంకటేష్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు పోలేపాక మార్టిన్ లూథర్, ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు కందిమల్ల మహేష్, బిజెపి జిల్లా నాయకులు సిద్ధం నరేష్, రత్నం కృష్ణ కిషోర్, బిజెపి మండల నాయకులు కోమాకుల నాగరాజు కోట సతీష్, మామిడాల సతీష్, అల్లి అజయ్, ప్రభాకర్, మల్లికార్జున్, గబ్బెట ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# వరంగల్ జి డబ్ల్యూ ఎం సి ఇండోర్ స్టేడియంలో తెలంగాణ ట్రాన్స్ కో డిస్కమ్ ల ఇంటర్ సర్కిల్ చెస్ బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభం

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ జి డబ్ల్యు ఎం సి ఇండోర్ స్టేడియంలో తెలంగాణ ట్రాన్స్కో, డిస్కమ్ల ఇంటర్ సర్కిల్ చెస్, బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ను ఎన్పీడీసియల్ సీఎండీ కర్నాటి. వరుణ్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ సీఎండీ విద్యుత్ శాఖలో పనిచేసే సిబ్బందికి పని ఒత్తిడి ఎక్కువగా ఉంటుందని, క్రీడల ద్వారా ఒత్తిడిని తగ్గించుకుని, శారీరకంగా ,మానసికంగా దృఢంగా తయారవ్వాలనీ, వినియోగదారులకు మరింత మెరుగైన సేవలు అందించలన్నారు.ఈ కార్యక్రమంలో సీఈ శ్రీ రాం కుమార్, %బాజు% లు నారాయణ రెడ్డి, గౌతమ్ రెడ్డి, స్పోర్ట్స్ ఆఫీసర్ నీలం జగన్నాథ్ తదితరులు పాల్గొన్నారు. ఈ క్రీడా పోటీలను ట్రాన్స్కో స్పోర్ట్స్ కౌన్సిల్, వరంగల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో స్పోర్ట్స్ కౌన్సిల్ వైస్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు, జనరల్ సెక్రటరీ చంద్ర ప్రకాష్, జాయింట్ సెక్రటరీ రాజిరెడ్డి, కోశాధికారి మోహన్ పాల్గొన్నారు.



# బీసీలకు ఇంకా సోయి రావాలి

- హై కోర్ట్ బార్ అసోసియేషన్

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

బీసీలకు గతంతో పోల్చితే ఇప్పుడు సోయి పెరిగిందని తెలంగాణ హైకోర్టు అడ్వకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏ జగన్ అన్నారు. ప్రముఖ బీసీ రచయిత డా.చింతం ప్రవీణ్ కుమార్ రాసిన సోయి బీసీ ఉద్యమ సాహిత్యం పుస్తకాన్ని ఇవ్వాళ హైకోర్టు బార్ అసోసియేషన్ బాధ్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీసీలు 1990లలో మండల్ ఉద్యమంలో ఉన్న చైతన్యరహితంగా నేడు లేరని ఇప్పుడు బీసీలకు తమ సొంత సోయి వచ్చిందని అయితే రాజ్యాధికార దిశగా సాగే దశలో అది మరింతగా పెరగాలని అన్నారు. దీనికి బీసీ సాహిత్యం దిక్సూచిలాగా పనిచేయాలని వక్తలు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో హైకోర్టు బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు రాజేశ్వర్ రెడ్డి కార్యదర్శి విజరత్ అలీ కోశాధికారి పి పాపయ్య , ఎం అంజలి దేవి గారు, సీనియర్ న్యాయవాదులు %బా%. అరుణ్ కుమార్ , కె.వి రామారావు, సుంకరీ జనార్ధన్ గౌడ్, అక్కల తిరుపతి వర్మ,జే పీ శ్రీకాంత్, గడ్డం సతీష్ సామ్రాట్ వేణుగోపాల్ తదితర న్యాయవాదులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు,



# డుంబ్రిగుడలో చేరుకున్న యుటిఎఫ్ రణభేరి

**డుంబ్రిగూడ: నీలగిరి వార్త ప్రతినిధి**

విద్యారంగ సమస్యల పరిష్కారానికై ఈ నెల 15 ఉత్తరాంధ్ర శ్రీకాకుళం జిల్లా నుంచి యుటిఎఫ్ చేపట్టిన రణభేరి జాత గురువారం మండల కేంద్రంలో చేరింది. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి కిషోర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు బోధన పని తప్ప మిగిలిన బోధనేతర పనులు కల్పించమని ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం హామీనిచ్చిందన్నారు . అయితే ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు పరచకుండా విస్మరిస్తుందని విమర్శించారు గత వైసిపి ప్రభుత్వం కల్పించిన బోధ నేతర యాప్ లను కల్పించకుండా ఒకే యాప్ ను పెడతామని చెప్పి, ఆ ఒకే యాప్ లో అన్ని రకాల పనులకు సంబంధించిన బోధనేతర యాప్ లను జత చేశారని మండిపడ్డారు. ప్రభుత్వ విద్యారంగాన్ని ప్రైవేట్ ఫారం చేయడానికి కూటమి ప్రభుత్వం కుట్ర పడుతుందనిఆయన విమర్శించారు. ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవడానికి యుటిఎఫ్ పోరాటం సాగిస్తుందని స్పష్టం చేశారు. దీనిపై ప్రతి ఒక్కరు స్పందించి పోరాటానికి సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు విబి మహేశ్వరరావు, జిల్లా నాయకులు కే రఘునాథ్, ఎస్ కన్నయ్య, మండల అధ్యక్ష కార్యదర్శులు ఎస్ బాలకృష్ణ, అసంఘం నాయకులు పాల్గొన్నారు.



# శ్రీ భద్రకాళి దసరా శరన్న నవరాత్రులకు ప్రముఖులను ఆహ్వానించిన దేవాలయ చైర్మన్, ధర్మకర్తల మండలి, కార్యనిర్వాక అధికార బృందం

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

శ్రీ భద్రకాళీ దేవస్థానంలో ఈనెల 22వ తారీకు నుండి పది రోజులపాటు అత్యంత వైభవోపేతంగా నిర్వహింపబడు శ్రీ భద్రకాళి దేవి శరన్నవరాత్ర మహోత్సవాలకు విచ్చేయవలసిందిగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కి హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ కి వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి కి, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పాయ్ కి వరంగల్ అడిషనల్ కలెక్టర్ శ్రీమతి సంధ్యారాణి గారికి హనుమకొండ అడిషనల్ కలెక్టర్ శ్రీ వెంకట రెడ్డి కి హనుమకొండ డిఆర్ఓ శ్రీ వైవి గణేష్ కి కూడా అధికారులు అజిత్ రెడ్డి భీమ్రావులను దేవాలయ చైర్మన్ ధర్మకర్తల మండలి కార్య నిర్వహణ అధికారి రామల సునీత, భద్రకాళి శేషు అయ్యగారు, సిబ్బంది ఆహ్వాన పత్రికను అందజేసి నవరాత్రులకు విచ్చేయవలసిందిగా కోరారు.





# బీసీ సంక్షేమ సంఘం దుగ్గొండి నూతన యూత్ కమిటీల నియామకం

రాష్ట్ర కార్యదర్శి పెండ్యాల రాజు,

జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం దుగ్గొండి మండలం గిర్నిబావిలోని జి ఆర్ బి కన్వెన్షన్ హాలులో జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనన్న ఆదేశాల మేరకు మండల ఇంచార్జ్ కడారి సురేష్ యాదవ్ ఏర్పాటు చేసిన సమావేశానికి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి పెండ్యాల రాజు, వరంగల్ జిల్లా అధ్యక్షులు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ లు హాజరై నూతన జిల్లా యువజన మరియు దుగ్గొండి మండల కమిటీ, యూత్ కమిటీలను ఎన్నుకున్నారు. బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా యువజన సంఘం జిల్లా అధ్యక్షునిగా కడారి సురేష్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు ముద్రబోయిన రమేష్ ముదిరాజ్, జిల్లా కార్యదర్శిగా కానుగుల కుమారస్వామి, జిల్లా సహాయ కార్యదర్శి మట్ట రమేష్ యాదవ్, దుగ్గొండి మండల అధ్యక్షునిగా పొన్నాల మహిపాల్, ఉపాధ్యక్షులుగా చొప్పరి భాస్కర్ ముదిరాజ్, కొత్తపల్లి శివ, కార్యదర్శిగా మోకిడే శ్రీకాంత్, దుగ్గొండి మండల యూత్ కమిటీ అధ్యక్షునిగా బోళ్ల శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా బండారి ఉదయ్ కుమార్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు డ్యాగం శివాజీ, మోకిడే దేవరాజు, ల్యాగల ప్రవీణ్ సింగరబోయిన నవీన్, ఇజ్జగిరి నరేష్, యార నర్సింహా, పెంతల రమేష్, పొన్నం రాజు లు పాల్గొన్నారు.



# మహిళల ఆరోగ్యానికి ప్రాధాన్యత

**డుంబ్రిగూడ నీలగిరి వార్త ప్రతినిధి**

మహిళలు బాగుంటునే ఇంటిల్లి పాదితో పాటు సమాజాం బాగుంటుందని సర్పంచి వెంకటరావు, ఎంపీటీసీ సభ్యురాలు గీత అన్నారు. మండల కేంద్రం డుంబ్రిగుడలో స్వస్త్ నారీ సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మహిళల వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. క్యాన్సర్, రక్తహీనత, గర్భిణులు, బాలింతలకు ప్రత్యేక పరీక్షలనే నిర్వహించి, వ్యాధులపై అవగాహన కల్పించారు. వైద్యాధికారి రాంబాబు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేవీ నవరాత్రోత్సవాల్లో భాగంగా అమ్మవారి శోభాయాత్ర

## ఆలయ అధికారులకు 11 టైగర్స్ యూత్ ఆహ్వానం

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో దేవీ నవరాత్రోత్సవాల సందర్భంగా అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ కోసం సుభాష్ నగర్ లోని 11 టైగర్స్ యూత్ ఆధ్వర్యంలో 19న నిర్వహించనున్న 'బిగ్ లైవ్ షో' శోభా యాత్ర కార్యక్రమానికి శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన అధికారులకు ఆహ్వానం అందజేశారు 11 టైగర్స్ యూత్ సభ్యులు ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న దేవీ నవరాత్రోత్సవాలను ఈ ఏడాది మరింత వైభవంగా జరుపుకోనున్నట్లు తెలిపారు అమ్మవారి విగ్రహాన్ని 19 సెప్టెంబర్ న పట్టణ వీధుల గుండా శోభాయాత్రగా ఊరేగింపు చేయనున్నారు ఈ ఘన కార్యక్రమంలో పాల్గొనాలని ఆలయ అధికారులను యూత్ సభ్యులు ఆహ్వానించారు ఈ సందర్భంగా అశోక్ సంతోష్ భాస్కర్ శివసాయి పి వంశీ మోహన్ తదితరులు ఆలయ అధికారులకు ఆహ్వాన పత్రాలను అందజేశారు కార్యక్రమంలో 11 టైగర్స్ యూత్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## ఘనంగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

### మార్కెట్ కమిటీ వైస్ చెర్మన్ రాకేష్ ఆధ్వర్యం లో 58 కిలోల కేక్ కట్ చేసిన విప్

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**






రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జన్మదిన వేడుకలు నియోజకవర్గ కేంద్రంలో ఘనంగా జరిగాయి పట్టణంలో తెలంగాణ చౌక్ వద్ద పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని కేక్ కట్ చేసి అనంతరం అన్నదాన కార్యక్రమన్నీ ప్రారంభించారు..58 కిలోల కేక్ కట్ చేసిన విప్మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జన్మదిన వేడుకల్లో ప్రభుత్వ విప్ పాల్గొని 58వ జన్మదిన పునస్కరించుకొని 58 కిలోల కేక్ ను ప్రభుత్వ కట్ చేశారు అనంతరం గజమాలతో ప్రభుత్వ వైపును ఘనంగా సన్మానించారు..

## సురేందర్ గౌడ్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి

**చండూరు, నీలగిరి వార్త ప్రతినిధి, సెప్టెంబర్ 18:**

చండూరు మండలం తుమ్మలపల్లి గ్రామానికి చెందిన శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ మాజీ చైర్మన్ బోయపల్లి సురేందర్ గౌడ్ తల్లి మాజీ సర్పంచ్ బోయపల్లి సత్తమ్మ ఇటీవల మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి గుంట కండ్ల జగదీశ్వర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డితో కలిసి గురువారం నిర్వహించిన ఆమె దశదినకర్మలో వారు పాల్గొని కుటుంబ సభ్యులను ఓదార్చి,ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.మాజీ ఎంపీపీ తోకల వెంకన్న, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు కోడి వెంకన్న, అన్నెపర్తి శేఖర్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఎంతపు మధుసూదన్ రావు,పట్టణ అధ్యక్షులు కొత్తపాటి సతీష్ ,అధికార ప్రతినిధి బొడ్డు సతీష్ గౌడ్ , సుదర్శన్, అనంత్ కుమార్,లక్ష్మయ్య, జానయ్య తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ విప్ ఆది శీనన్న జన్మదిన సందర్భంగా రాజన్న గుడిలో దర్గా కాజా బాక్సవర్ దర్గాలో ఆయన పేరు పై చాదర్

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శీనన్న జన్మదిన సందర్భంగా మైనార్టీ నాయకుడు అబ్దుల్ రజాక్ ఆధ్వర్యంలో మైనార్టీ నాయకులు ఆయనను గజమాలతో ఘనంగా సన్మానించడం జరిగింది వేములవాడ దేవస్థానం లో గల దర్గా కాజా బాక్సవర్ దర్గాలో ఆయన పేరు పై చాదర్ సమర్పించడం జరిగింది నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఆరోగ్యంగా ఉంటే ఉండాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ షేక్ సాబీర్ కోనరావుపేట మండలం అధ్యక్షుడు ఫెరోస్ బాషా మున్సిపల్ మాజీ కోఆప్షన్ సర్వర్ అలీ షేక్ యూసుఫ్ షాహిద్ భాష షేక్ ఇర్ఫాన్ ఇంకా ముస్లిం సోదరులు పాల్గొన్నారు.



## వి.ఆర్.ఏ.ల సమస్యలు పరిష్కరించాలి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

విఆర్ఏలకు కనీస వేతనం 26,000 వేలు ఇవ్వాలని విఆర్ఏ సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలని విఆర్ఏల సంఘం కొవ్వూరు మండల అధ్యక్షుడు వర్ధనపు గంగయ్య డిమాండ్ చేశారు.

గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కొవ్వూరు మండల పరిధిలో విఆర్ఏలు గురువారం కొవ్వూరు మండల తాసిల్దార్ కార్యాలయం వద్ద నినాదాలతో నిరసన తెలియజేసి ఎమ్మార్వో ఎం దుర్గాప్రసాద్ కి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని వి ఆర్ఏలు అందజేశారు. ఈ సందర్భంగా విఆర్ఏల సంఘ నాయకులు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా విఆర్ఏలుగా పనిచేస్తున్నామని పై స్కేలు అమలు చేయాలని నామినీలను విఆర్ఏలుగా నియమించాలని అర్హులకు ప్రమోషన్ కారణ్య నియమాలు వంటి సమస్యలు పరిష్కరించాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ టి సతీష్ కుమార్ కోశాధికారి కె సూర్యచంద్రరావు పలువురు విఆర్ఏలు పాల్గొన్నారు.



## స్వచ్ఛభారత్ సేవాపక్షంలో భాగంగా పారిశుద్ధ కార్మికులను సన్మానించిన డాక్టర్ వన్నాల వెంకటరమణ

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ జిల్లా భారతీయ జనతా పార్టీ పిలుపు మేరకు భారత ప్రధాని నరేంద్ర మోడీ 75 సంవత్సరాల వసంతంలోకి అడుగుపెడుతున్న శుభ సందర్భంగా, సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ రెండు వరకు నరేంద్ర మోడీ పేరు మీదుగా వివిధ కార్యక్రమాలను భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు, నాయకులు నిర్వహించాలని తలపెట్టగా, అందులో భాగంగా ఈరోజు కాశీబుగ్గ ప్రాంతంలో పారిశుద్ధ కార్మికులను సన్మానించి. వారికి నూతన వస్త్రాలను డాక్టర్ వన్నాల వెంకటరమణ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ , భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు , మార్టిన్ లూథర్ , సిద్ధం నరేష్ పటేల్ , కనుకుంట్ల రంజిత్ , ఎరుకల రఘునా రెడ్డి , ఆడెపు వెంకటేష్ , కోమాకుల నాగరాజు , కందిమల్ల మహేష్ , భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## వేములవాడ రూరల్ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సేవ పక్షం సేవ పక్వాడా

### హన్మజీపేట పాఠశాలలో మోడీ 75 వ జన్మదినాన్ని మొక్కలు నమిలిగుండపల్లి గ్రామంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం

### వేములవాడ రూరల్ మండల బీజేపీ శాఖ

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

భారత ప్రధాని నరేంద్ర మోడీ 75 వ జన్మదిన పురస్కరించుకుని రాష్ట్ర మరియు జిల్లా పార్టీ పిలుపు మేరకు వేములవాడ రూరల్ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సేవ పక్షం సేవ పక్వాడా కార్యక్రమంలో భాగంగా నమిలిగుండపల్లి గ్రామంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించి మొక్కలు నాటారు హన్మజీపేట పాఠశాలలో మోడీ 75 వ జన్మదినాన్ని పురస్కరించుకొని మొక్కలు నాటి విద్యార్థులతో కలిసి భోజనం చేసి మిడే మీల్స్ ను పరిశీలించినారు తదనంతరం విద్యార్థిని విద్యార్థులకు వికసిత్ భారత్ ఆత్మ నిర్బర్ భారత్ ఆపరేషన్ సింధూర్ అంశాలపై వ్యాసరచన చిత్రలేఖన పోటీలు నిర్వహించి బహుమతులు ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోడీ నేతృత్వంలో భారతదేశం చెందుతున్న అభివృద్ధిని గురించి ఆపరేషన్ సింధూర్ లో భరత విజయాన్ని భారతదేశం ప్రపంచంలో అగ్రస్థానంలో ఉండాలంటే యువత ఉద్యోగాలపై కాకుండా పారిశ్రామికరణ వస్తు ఉత్పత్తి పై దృష్టి సారించాలని అప్పుడే దేశం ఆర్థికంగా ముందు కెళ్తుందన్నారు మేకిన్ ఇండియాలో భాగంగా కేంద్ర ప్రభుత్వలకు అనేక రాయితీలను ఇస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో బీజేపీ రూరల్ అధ్యక్షులు పరమేష్ జిల్లా ఉపాధ్యక్షులు బండ మల్లేశం మండల అధికార ప్రతినిధి సుంకరి నరేందర్ ప్రధాన కార్యదర్శి తోట శేఖర్ ఉపాధ్యక్షులు లింగంపల్లి కొండయ్య గుంటి వంశీకృష్ణ పల్లికొండ నారాయణ కార్యదర్శి గుమ్మడి శ్రీనివాస్ సోషల్ మీడియా ఇన్చార్జ్ చింతకుంట గౌతమ్ బూత్ అధ్యక్షులు రెండ్ల మహేష్ ఆడేపు విజయ్ కల్లెడ్ల నరేష్ ఆది జలంధర్ నల్ల వెంకటరెడ్డి లక్కం తిరుపతి మారం రాజేందర్ చొప్పరి కరుణాకర్ లింగంపల్లి కిషోర్ శక్తి కేంద్రం ప్రాముఖ్ ఉప్పుల గౌతమ్ సీనియర్ నాయకులు జంకే మధు సామోజి గౌతమ్ గుజ్జుల గంగారెడ్డి చందనగిరి శ్రీనివాస్ బుర్ర వినోద్ పెద్దపెల్లి మనోజ్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ప్రపంచ వెదురు దినోత్సవం సందర్భంగా

### - ముఖ్యఅతిథిగా పాల్గొన్న బిజెపి రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, డాక్టర్. వన్నాల వెంకటరమణ

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

సెప్టెంబర్ 18 ప్రపంచ వెదురు దినోత్సవం సందర్భంగా, వేదుర్ కుల సంఘ పెద్దలు గురువారం పోచం మైదాన్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డాక్టర్ వన్నాల వెంకటరమణ ముఖ్య అతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ "ప్లాస్టిక్ వద్దు వేదుర్ ము" అనే నినాదంతో ప్లాస్టిక్ వాడడం వలన క్యాన్సర్ రోగాలను కొని తెచ్చుకుంటాం. అదే వెదురు బొంగులతో తయారు చేసిన బుట్టలు వాడి వాటిలో కూరగాయలు నిల్వ చేసుకోవడం వల్ల ఎటువంటి రోగాలు సంభవించవు, ఇప్పుడు మనం పేపర్ ప్లేట్లలో భోజనం చేయడం మూలంగా రోగాలు సంభవిస్తున్నాయి. వెదురు తో చేసిన ప్లేట్స్ వాడడం వలన ఆరోగ్యంగా ఉంటాం. మనం గతంలో వెదురుతో చేసిన బుట్టలలో మంచిగా అలంకరణ చేసి అందులో వంట సామాగ్రి సదురుకొని వనమహోత్సవాలకు వెళ్లే వాళ్ళం, వేదురు తడకలతో ఇంటిముందు గేట్లు లాగా ఏర్పాటు చేసుకునే వాళ్ళం, నివాసం ఉండేందుకు గుడిసెలను ఏర్పాటు చేసుకున్నాం. ఇటువంటి రోజులలో జీవనాన్ని కొనసాగించిన మన తాతలు చాలా ఆరోగ్యంగా ఉన్నారు. మనం ప్లాస్టిక్ వాడడం వలన అనారోగ్య బారిన పడుతున్నాం, కావున ప్లాస్టిక్ కు దూరంగా ఉండి వెదురుతో చేసిన వస్తువులు వాడి పర్యావరణాన్ని రక్షిస్తూ, కాపాడుతూ, ఈ వెదురు కులస్తుల జీవనాధారానికి అందరం కూడా భాగస్వాములు కావాలని విజ్ఞప్తి జేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా అధ్యక్షులు మార్టిన్ లూథర్ , భారతీయ జనతా పార్టీ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు సిద్ధం నరేష్ పటేల్ , కందిమల్ల మహేష్ , వేదురు కుల సంఘ పెద్దలు, నాయకులు, తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## రైతులకు అందుబాటులో యూరియా కలెక్టర్

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు మండలం దొమ్మేరు సొసైటీని తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ చేకూరి కీర్తి గురువారం పరిశీలించారు అనంతరం రైతులతో సమావేశం ఏర్పాటు చేసి యూరియా పై ఉన్నటువంటి అపోహలను తొలగించుటకు రైతులతో నేరుగా మాట్లాడుటకు రైతులను అడిగి వివిధ పంటలలో యూరియా వాడకం దిగుబడులు గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. అధిక మోతాదులో యూరియా వాడడం వల్ల వచ్చే అనర్థాలు గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రైతులు ప్రస్తుతం యూరియా అందుబాటులో ఉందని తెలియజేశారు.రైతులందరూ అవసరం మేరకు మాత్రమే యూరియా వాడాలని తెలియ చేసారు. రైతులకు అవసరమైన యూరియా నిల్వలు ఉన్నాయని యూరియా కొరత ఎక్కడా లేదని దొమ్మేరు సొసైటీలో పూర్తిస్థాయిలో ఎరువులు అందుబాటులో ఉన్నాయని రైతులకు అవగాహన కల్పించారు దొమ్మేరు రైతులు పశువుల వైద్యుణ్ని నియమించాలని వాటర్ సంస్థ పరిష్కరించాలని మరియు పలు సమస్యలు రైతులు కలెక్టర్ కి విన్నవిచ్చుకున్నారు తొందర్లోనే పరిష్కారం చేస్తానని కలెక్టర్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత తాసిల్దార్ ఎం దుర్గాప్రసాద్ , దొమ్మేరు వైస్ ప్రెసిడెంట్ కలగర సుబ్బారావు .వ్యవసాయ అధికారి ముళ్ళపూడి వెంకటరమణ , మండల వ్యవసాయ అధికారి గంగాధర్ దొమ్మేరు సొసైటి చైర్ పర్సన్ గారపాటి రామ కృష్ణ పర్సన్ సిద్ధగని సావిత్రమ్మ,పర్సన్ తోట ముద్దులు బాబు తెలుగుదేశం నాయకులు మురమళ్ళ సత్యనారాయణమూర్తి రంగారావు రైతులు సంఘ కార్యదర్శి కరిబండి ప్రసాద్ మరియు సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## వ్యాధి నిర్ధారణకు ప్రత్యేక నిపుణుల బృందం ద్వారా శాంపిల్స్ సేకరణ

## వ్యాధిపై ఆందోళన అవసరం లేదు రైతులకు కలెక్టర్ కీర్తి చేకూరి భరోసా

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**



తాళ్లపూడి మండలం పెద్దేవం, కొవ్వూరు మండలం ఐ.పంగిడీ గ్రామాల్లో జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి గురువారం పర్యటించి రైతులతో ముఖాముఖి సంభాషించి, వారికి భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ, గేదెల వ్యాధి నివారణ కు అన్ని చర్యలు తీసుకుంటున్నామని, రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. పశువుల పేడ పరీక్షల్లో బి. కోలి, పొట్ట జలగ వ్యాధి నిర్ధారణ అయ్యిందన్నారు.

గేదెలకు చికిత్స చేయడం కొనసాగుతోందనీ, ఇప్పటికే కొంతమేరకు సానుకూల ఫలితాలు కనిపిస్తున్నాయని , వ్యాధి లక్షణాలు తగ్గడం గుర్తించినట్లు వైద్యులు తెలియ చేయడం జరిగిందనీ కలెక్టర్ రైతులకి వివరించారు. ఈ సందర్భంగా గేదెలలో కనిపించిన వ్యాధి లక్షణాలకు సంబంధించిన చికిత్స జరుగుతుందని, మరిన్ని ల్యాబ్ పరీక్షల కోసం నమూనాలు సేకరించబడినట్లు , రెండు మూడు రోజులలో వాటి వివరాలు వస్తాయని కలెక్టర్ పేర్కొన్నారు.
విజయవాడ పశువైద్య జీవవిజ్ఞాన పరిశోధన సంస్థ (వి బి ఆర్ ఐ) ప్రత్యేక నిపుణుల బృందం పర్యవేక్షణలో పశువులపై చికిత్స వ్యాధి తీవ్రత తదితర అంశాలపై కలెక్టర్ క్షేత్ర స్థాయిలో సమీక్షించడం జరిగింది. బుధవారం పెద్దవం గ్రామంలో మృతి చెందిన గేదె కు విజయవాడ నుండి వచ్చిన జాయింట్ డైరెక్టర్ డా.చంద్రమౌళి ఆధ్వర్యంలో శవ పరీక్షలు చేపట్టడం జరిగిందనీ, వాటికి సంబంధించిన నమూనాలు తదుపరి పరీక్షలు నిమిత్తం విజయవాడ పంపుతున్నట్లు తెలిపారు.పర్యటన నేపథ్యంలో తాళ్లపూడి మండలం పెద్దవం గ్రామానికి చెందిన రైతు జె. సత్యనారాయణ, కొవ్వూరు మండలం ఐ.పంగిడీకి చెందిన రైతు జె. కృష్ణార్జున లతో కలెక్టర్ ముఖాముఖి జరిపారు. గత పది రోజులకు ఇప్పటికీ వ్యాధి లక్షణాలు తగ్గుతున్నట్టు రైతులు వివరించారు. వ్యాధి నిర్ధారణ కోసం సేకరించిన శాంపిల్స్‌ను ల్యాబ్‌లో పూర్తిగా పరీక్షించడం జరుగుతుందన్నారు. ఎటువంటి కొత్త కేసులు నమోదు కాలేదని అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రాణి సుస్మిత, తాళ్లపూడి ఎమ్మార్వో లక్ష్మీ లావణ్య విజయవాడ వి.బి.ఆర్.ఐ. కేంద్రం జాయింట్ డైరెక్టర్ డా. చంద్రమౌళి, సహాయ సంచాలకులు డా. శిరీష, జిల్లా పశుసంవర్ధక అధికారి డా. టి. శ్రీనివాస్, డీడీ సత్యనారాయణ, ఏ.డి. వెంకటరెడ్డి పాల్గొన్నారు.